ది క్రైమ్ న్యూస్
Crime News
తెలుగు దినపత్రిక

బుధవారం 8 అక్టోబర్ 2025 | సంపుటి: 22 | సంచిక: 18 | వెల: రూ.7 | పేజీలు: 12+24

Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

# పవన్ కల్యాణ్ చొరవ..



**ఉప్పాడ మత్స్యకారుల సమస్యల పరిష్కారానికి కమిటీ!**

**అమరావతి, అక్టోబర్ 7 ():** ఉప్పాడ తీర ప్రాంతంలో మత్స్యకారుల సమస్యల పరిష్కారం కోసం కమిటీ ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం జీవో జారీ చేసింది. కంపెనీల నుంచి వచ్చే పొల్యూషన్ వల్ల మత్స్య సంపద దొరకడం లేదని, దానిపై ఒక నిర్ణయం తీసుకోవాలని గత నెల 23, 24 తేదీలలో మత్స్యకారులు భారీ ఆందోళన నిర్వహించారు. అక్టోబర్ 10లోపు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వచ్చి సమస్యకు పరిష్కారం చూపాలని డెడ్ లైన్ ..మిగతా 2లో

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో

# టీడీపీ పోటీ?

**ఇంకా నిర్ణయం తీసుకోని సీఎం చంద్రబాబు!**

## ఉండవల్లిలో తెలంగాణ టీడీపీ నేతలతో చంద్రబాబు సమావేశం



**జూబ్లీహిల్స్ ఉపఎన్నిక తేదీ రావడంతో పార్టీలన్నీ తమ కార్యాచరణను ముమ్మరం చేస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే టీడీపీ కూడా ఈ బైపోల్స్‌పై ఫోకస్ పెట్టింది. ఈ క్రమంలోనే తెలంగాణ టీడీపీ నేతలు.. చంద్రబాబుతో సమావేశం కావడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది.**

**అమరావతి, అక్టోబర్ 7 (ం):** జూబ్లీహిల్స్ విషయంలో ఎలాంటి చర్యలు తీసుకోవాలని ఈ భేటీలో కూలంకషంగా చర్చించారు. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో పోటీ చేయాలా లేక వేరే పార్టీకి మద్దతు ఇవ్వాలా అనేదానిపై సమాలోచనలు జరిపారు. ఇక టీడీపీతో పొత్తు పెట్టుకునేందుకు బీజేపీ ఆసక్తిచూపించడం లేదనే వాదనలు వినిపిస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్ విడిపోయిన తర్వాత ఏపీలో రెండుసార్లు అధికారంలోకి వచ్చిన తెలుగు దేశం పార్టీ.. తెలంగాణలో మాత్రం రోజురోజుకూ ప్రాభవాన్ని కోల్పోతోంది. అడపాదడపా ఏదో ఒక ఎన్నికల్లో పోటీకి అభ్యర్థులను దింపినా.. ఘోర పరాభవాలే ఎదురవుతున్నాయి. అయితే 2018లో కాంగ్రెస్ పార్టీతో కలిసి తెలుగుదేశం మహా కూటమి పేరుతో తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసినా.. ఘోర పరాజయమే చవిచూసింది. ఈ క్రమంలోనే పూర్తిగా ఆంధ్రప్రదేశ్ రాజకీయాలపై దృష్టి సారించిన తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు.. అవకాశం వచ్చిన ప్రతీసారి తెలంగాణలో పార్టీని బలోపేతం చేసేందుకు చర్యలు చేపడుతున్నా.. అవి ఫలించడం లేదు. హైకమాండ్ పట్టించుకోకపోవడంతో.. తెలంగాణలోని తెలుగుదేశం పార్టీ నేతలు, కార్యకర్తలు ఇతర పార్టీల్లో చేరిపోయారు. ఇంకా ఉన్న కొందరు నేతలు ఆశగా ఎదురుచూస్తున్నారు. ప్రస్తుతం జూబ్లీహిల్స్ ఉపఎన్నికకు కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకటించడంతో.. తెలుగుదేశం పార్టీ అలర్ట్ అయింది. ఈ ఎన్నికల్లో పోటీ చేయాలా వద్దా అనేది తేల్చుకునేందుకు పార్టీ అధినేత చంద్రబాబుతో భేటీ అయ్యేందుకు ..మిగతా 2లో

## ప్రైవేట్ వ్యక్తులకు అప్పనంగా

# మెడికల్ కాలేజీలు

**ప్రభుత్వ రంగంలో వైద్య విద్య అందకుండా చేసే కుట్ర**

**9న నర్సీపట్నం మెడికల్ కాలేజీని సందర్శిస్తా**

**అక్టోబరు 10 నుంచి నవంబర్ 22 వరకూ రచ్చబండ**

**ప్రతి పంచాయతీ నుంచి 500 మందితో సంతకాలు సేకరణ**

**వైసీపీ అధినేత, మాజీ సీఎం జగన్ వెల్లడి**

**అమరావతి, అక్టోబర్ 7 (ం):** ఈనెల 9ననర్సీపట్నం మెడికల్ కాలేజీని సందర్శిస్తానని వైసీపీఅధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ స్పష్టం చేశారు. అలాగే అక్టోబరు 10 నుంచి నవంబర్ 22వరకూ రచ్చబండ కార్యక్రమం ఉంటుందని, మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణపై కరపత్రాలు పంపిణీ చేస్తామని చెప్పారు. కోటి సంతకాలను రచ్చబండ కార్యక్రమాల ద్వారా సేకరిస్తామని, మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ కనీసం ప్రతి పంచాయతీ నుంచి 500 మందితో సంతకాలు సేకరిస్తామన్నారు. ప్రతి నియో జకవర్గ సమన్వయ కర్త ప్రతిరోజూ రెండు గ్రామాలను సందర్శిస్తాడని, అలాగే నియోజకవర్గాల్లో రౌండ్ టేబుల్స్ ద్వారా చైతన్యపరిచే కార్యక్రమాలు ఉంటాయని వైఎస్ జగన్ చెప్పుకొచ్చారు. తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో పార్టీ నేతలతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా కీలక విషయాలపై మాట్లాడారు. 'అక్టోబరు 28న నియోజకవర్గ కేంద్రాల్లో ర్యాలీలు ఉంటాయి. నియోజకవర్గ స్థాయిలో ఉన్న అధికారికి డిమాండ్ పత్రాలను సమర్పించాలి. జిల్లా కేంద్రాల్లో నవంబర్ ..మిగతా 2లో

# జగన్ పర్యటనకు అనుమతి లేదు

**విశాఖలో ఆ రోజు క్రికెట్ మ్యాచ్ ఉంది: సీపీ శంఖబ్రత బాగ్చి**

**మ్యాచ్ బందోబస్తు కారణంగా సిబ్బంది కొరత అని వెల్లడి**

**జగన్ పర్యటనతో ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతాయని ఆందోళన**

**ప్రజా భద్రతను దృష్టిలో ఉంచుకుని అనుమతి నిరాకరణ**

**ఈ విషయాన్ని వైసీపీకి లేఖ ద్వారా తెలియజేసిన పోలీసులు**

వైసీపీ అధినేత జగన్ విశాఖపట్నం పర్యటనకు పోలీసులు అనుమతి నిరాకరించారు. ఈ నెల 9వ తేదీన జగన్ నగర పర్యటనకు రావాల్సి ఉండగా, భద్రతా కారణాల రీత్యా అనుమతి ఇవ్వలేమని నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి మంగళవారం స్పష్టం చేశారు.



2

# భౌతిక శాస్త్రంలో ముగ్గురికి నోబెల్

**ప్రకటించిన నోబెల్ కమిటీ**

**న్యూఢిల్లీ, అక్టోబర్ 7 ():** ఈ ఏడాది భౌతిక శాస్త్రంలో ముగ్గురికి నోబెల్ వరించింది. ఎలక్ట్రిక్ సర్క్యూట్‌లో మాక్రోస్కోపిక్ క్వాంటం మెకానికల్ టన్నెలింగ్, ఎనర్జీ క్వాంటైజేషన్ ఆవిష్కరణకు శాస్త్రవేత్తలు జాన్ క్లార్క్, మైఖేల్ డెవోరెట్, జాన్ మార్టినిస్‌లకు 2025 భౌతిక శాస్త్రంలో నోబెల్ బహుమతి వచ్చినట్లు మంగళవారం నోబెల్ కమిటి తెలిపింది. జాన్‌క్లార్క్, మిచెల్‌హెచ్.డివోరెట్, జాన్.ఎం మార్టిన్స్‌లు ముగ్గురు ఈ అవార్డును సంయుక్తంగా గెలుచుకున్నారు. నోబెల్ భౌతిక శాస్త్ర బహుమతిని రాయల్ స్వీడిష్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ ప్రదానం చేస్తుంది. బహుమతి గెలుచుకున్న ముగ్గురికి మొత్తం 11 మిలియన్ స్వీడిష్ కిరీటాల బహుమతి రానుంది. ఈ మొత్తాన్ని వాళ్లు ముగ్గురు పంచుకోనున్నారు. ఇప్పటికే ..మిగతా 2లో



## స్థానిక ఎన్నికల్లో పోటీకి

# మల్లన్న సిద్ధం

**పార్టీకి గుర్తు కేటయించాలని హైకోర్టులో పిటిషన్**

**తగు చర్యలు తీసుకోవాలని ఈసీని ఆదేశించిన హైకోర్టు**

**హైదరాబాద్, అక్టోబర్ 7 ():** తెలంగాణ రాజ్యాధికార పార్టీ స్థానిక ఎన్నికలకు సన్నద్ధం అవుతోంది. బిసిలకు రాజ్యాధికారం లక్ష్యంగా ఏర్పడ్డ ఈ పార్టీ రానున్న స్థానిక ఎన్నికల్లో సత్తా చాటాలని చూస్తోంది. ఈ ..మిగతా 2లో



## 16న మోడీ

# శ్రీశైలం పర్యటన ఖరారు

**ఏర్పాట్లను పరిశీలించిన బీజేపీ అధ్యక్షుడు మాధవ్**

**నంద్యాల, అక్టోబర్ 7 ():** ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఈనెల 16న శ్రీశైలం క్షేత్ర పర్యటన ఖరారైందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ తెలిపారు. శ్రీశైలంలో ప్రధానమంత్రి నరేంద్ర మోది పర్యటించే ప్రదేశాలైన ఛత్రపతి శివాజి స్ఫూర్తి కేంద్రంలో ఏర్పాట్లను పరిశీలించినట్లు చెప్పారు. మంగళవారం శివాజి రాజదర్బార్, శివాజి ధ్యానమందిరం ఏర్పాట్లను ఎంపీ బైరెడ్డి శబరి రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ పరిశీలించారు. అనంతరం మాధవ్ మాట్లాడుతూ.. సరళీకృత జీఎస్టీ ..మిగతా 2లో





## పీసీ ఘోష్ కమిషన్‌పై

# విచారణ

**12వ తేదీకి వాయిదా వేసిన హైకోర్టు**

**హైదరాబాద్, అక్టోబర్ 7 (ం):** కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికను ఆధారంగా చేసుకొని చర్యలు తీసుకోవద్దని కోరుతూ మాజీ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు, మాజీ మంత్రి హరీశ్ రావు దాఖలు చేసిన పిటిషన్లపై విచారణను తెలంగాణ హైకోర్టు వచ్చే నెల 12వ తేదీకి వాయిదా వేసింది. ఈ సందర్భంగా హైకోర్టు ఇప్పటికే ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను పొడిగిస్తూ ఆదేశాలు జారీ చేసింది. కమిషన్ నివేదిక ఆధారంగా ..మిగతా 2లో

## బీసీ రిజర్వేషన్లపై

# నేడు హైకోర్టులో విచారణ

**మంత్రులు అధికారులతో సీఎం రేవంత్ సమీక్ష**

**అభిషేక్ సింఘ్వీతో తాజాగా చర్చ**



**బీసీ రిజర్వేషన్ల అంశాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. సామాజిక న్యాయం దిశగా చారిత్రాత్మక నిర్ణయంగా భావిస్తున్న ఈ వ్యవహారంలో ఏ మాత్రం నిర్లక్ష్యం జరగకుండా ఉండేందుకు సీఎం రేవంత్ రెడ్డి వ్యక్తిగతంగా పర్యవేక్షి స్తున్నారు.**

**హైదరాబాద్, అక్టోబర్ 7 ():** బుధవారం హైకోర్టులో కేసు విచారణకు రానున్న సందర్భంగా మంత్రులు, న్యాయనిపుణులతో చర్చించారు. ఈ క్రమంలో మంగళవారం సాయంత్రం హైదరాబాద్‌లోని సీఎం క్యాంప్ కార్యాలయంలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జ్ మీనాక్షి ..మిగతా 2లో

## విజన్ 2047 కాదు...

# హాస్టళ్లు బాగుచేయండి

**కురుపాం ఘటన నేపథ్యంలో వైఎస్ షర్మిల విమర్శలు**

**సుదూర లక్ష్యాల కన్నా, హాస్టళ్ల తక్షణ సమస్యలపై దృష్టి పెట్టాలని హితవు**

**'స్వర్ణాంధ్ర హాస్టల్స్ విజన్ 2027' ప్రకటించాలని ప్రభుత్వానికి డిమాండ్**

**రెండేళ్లలో వసతులు కల్పించకపోతే రాష్ట్రవ్యాప్త ఉద్యమం తప్పదని హెచ్చరిక**



**అమరావతి, అక్టోబర్ 7 (ం):** కురుపాంలోని గిరిజన గురుకులంలో ఇద్దరు విద్యార్థినులు మృతి చెందిన ఘటనప నేపథ్యంలో... కూటమి ప్రభుత్వంపై ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల తీవ్ర విమర్శలు చేశారు. 22 ఏళ్ల తర్వాత రాష్ట్రాన్ని ఎలా అభివృద్ధి చేస్తారో చెప్పడం కన్నా, ప్రస్తుతం సంక్షేమ హాస్టళ్లలో గిరిజన విద్యార్థులు ఎదుర్కొంటున్న దుర్భర పరిస్థితులపై ..మిగతా 2లో



2

## ఘనంగా ప్రారంభమైన

# పైడితల్లి సిరిమానోత్సవం

ఉత్తరాంధ్ర ప్రజల ఇలవేల్పు విజయనగరం పైడితల్లి అమ్మవారి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ప్రధాన ఘట్టమైన సిరిమానోత్సవం కన్నులపండువగా ప్రారంభమైంది. ఉత్తరాంధ్ర ప్రజల ఇలవేల్పు విజయనగరం పైడితల్లి అమ్మవారి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ప్రధాన ఘట్టమైన సిరిమానోత్సవం కన్నులపండువగా ప్రారంభమైంది. పూజారి వెంకటరావు సిరిమానును అధిరోహించారు.

Crime News దిక్రైమ్ న్యూస్ తెలుగు దినపత్రిక



## ప్రైవేట్ వ్యక్తులకు అప్పనంగా
# మెడికల్ కాలేజీలు



మొదటి పేజీ తరువాయి...

12న ర్యాలీలు జరుగుతాయి. ఒక జిల్లాలో నేను కూడా పాల్గొంటాను. నవంబర్ 23న నియోజకవర్గ కేంద్రాల నుంచి సేకరించిన సంతకాలు జిల్లా కేంద్రానికి చేరుకుంటాయి. నవంబర్ 24న సేకరించిన సంతకాలతో కూడిన వాహనాలను జిల్లా కేంద్రంలో జెండా ఊపి విజయవాడకు తరలిస్తారు. సేకరించిన ఈ సంతకాలు గవర్నర్ గారికి అప్పగించే కార్యక్రమం తదుపరి జరుగుతుంది' అని వైఎస్ జగన్ తెలిపారు. 'ప్రభుత్వ స్కూళ్లలో ఐదు లక్షల మంది విద్యార్థులు తగ్గిపోయారు. మన హయాంలో నో వేకెన్సీ బోర్డులు చూశాం. ఎరువుల కోసం రైతులు రోడెక్కడం ఇప్పుడు చూస్తున్నాం. మన హయాంలో ఐదేళ్లలో ఎప్పుడూ అలాంటివి లేవు. ఎరువుల పంపిణీలో కూడా స్కాం చేశారు. దళారీలతో చేతులు కలిపారు. ప్రజారోగ్య వ్యవస్థను పూర్తిగా దెబ్బతీశారు. పేదలను ఇంకా అన్యాయం చేస్తున్నారు. వారిని మరింత పేదరికంలోని నెడుతున్నారు' అని మాజీ సీఎం మండిపడ్డారు.

'భవిష్యత్తులో కూడా ఉచితంగా నాణ్యమైన వైద్యం అందనీయకుండా చేస్తున్నారు. మనం కొత్తగా పెట్టిన కాలేజీలను ఇప్పుడు తన బినామీలకు, మనుషులకు తెగనమ్ముతున్నాడు. మనం వచ్చేంత వరకూ రాష్ట్రంలో ఉన్నవి 12 గవర్నమెంట్ మెడికల్ కాలేజీలు మాత్రమే. మనం ఒక విజన్‌ను ఆవిష్కరించాం. ప్రతి జిల్లాల్లో గవర్నమెంటు కాలేజీ ఉండాలన్న సంకల్పంతో 17 మెడికల్ కాలేజీలు పెట్టాం. ప్రభుత్వం స్కూళ్లు, ఆస్పత్రులు, బస్సులు ఎందుకు నడుపుతుంది. అలా చేయకపోతే ప్రైవేటు వాళ్లు ప్రజలను దోచుకుంటారు. ఇవి నడపకపోతే ప్రజలు తీవ్రంగా నష్టపోతారు. ఈ విషయాన్ని ప్రజలకు బాగా అర్థమయ్యేలా చెప్పాలి.

మనం ఉన్నప్పుడే 2023–24లోనే కాలేజీలు అందుబాటులోకి వచ్చాయి. మరో రెండు కాలేజీలు క్లాసులకు అందుబాటులోకి తెచ్చాం. తద్వారా 800 సీట్లు అందుబాటులోకి వచ్చాయి. పులివెందులోల 50 సీట్లు ఔఓఅ ఇస్తే.. వద్దని చంద్రబాబు లెటర్ రాశాడు. మన హయాంలోనే అవసరమైన నిధులకు టై అప్ చేశాం. అమరావతికి 50వేల ఎకరాలు సరిపోవని, మరో 50వేల ఎకరాలు సేకరిస్తున్నాడు. మొదటి 50 వేల ఎకరాలకే మౌలిక సదుపాయాలకోసం రూ.1లక్ష కోట్లు ఖర్చు అవుతుందని చంద్రబాబు చెప్పాడు. ఇప్పుడు కేవలం మౌలిక సదుపాయాలకే 2 లక్షల కోట్లు అవుతుందని చెప్తున్నారు. అలాంటి లక్షల మందికి, కోట్ల మందికి వైద్యం అందించి, చిరస్థాయిగా నిలబడే ఆస్తులైన మెడికల్ కాలేజీలను అప్పనంగా అమ్మేస్తున్నారు. ఐదేళ్లలో రూ.5వేల కోట్లు పెట్టలేరా?. ఇవన్నీ ప్రజల్లోకి తీసుకెళ్లాలి, ప్రజల్లో చైతన్యం చేయాల్సిన అవసరం ఉంది' అని నేతలను ఉద్దేశించి జగన్ అన్నారు.



## జగన్ పర్యటనకు
# అనుమతి లేదు

**అమరావతి, అక్టోబర్ 7 (నినాదం):** జగన్ రోడ్డు మార్గంలో మాకవరపాలెం వెళ్లాలని తొలుత ప్రణాళిక వేసుకున్నట్లు వైసీపీ నేతలు పోలీసులకు సమాచారం అందించారు. అయితే, సరిగ్గా అదే రోజు (అక్టోబర్ 9న) విశాఖలో మహిళల ప్రపంచ కప్ క్రికెట్ మ్యాచ్ జరగనుందని సీపీ వివరించారు. ఈ అంతర్జాతీయ మ్యాచ్‌కు ప్రేక్షకులు భారీ సంఖ్యలో తరలివచ్చే అవకాశం ఉందని, వారి భద్రత కోసం పెద్ద ఎత్తున పోలీసు బలగాలను బందోబస్తుకు కేటాయించాల్సి ఉంటుందని ఆయన తెలిపారు.

ఈ నేపథ్యంలో, జగన్ పర్యటనకు అదనపు భద్రత కల్పించడం కష్టమవుతుందని అధికారులు పేర్కొన్నారు. అంతేకాకుండా, జగన్ పర్యటన సందర్భంగా వైసీపీ శ్రేణులు ర్యాలీగా తరలివస్తే నగరంలో ట్రాఫిక్ పూర్తిగా స్తంభించిపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజల భద్రత, శాంతిభద్రతల దృష్ట్యా జగన్ పర్యటనకు అనుమతి ఇవ్వలేమని నిర్ణయించుకున్నట్లు సీపీ శంఖబ్రత బాగ్చి వెల్లడించారు. ఈ నిర్ణయాన్ని వైసీపీ నేతలకు అధికారికంగా లేఖ ద్వారా తెలియజేస్తున్నట్లు ఆయన మీడియాకు తెలిపారు.

జగన్ ఈ నెల 9న అనకాపల్లి మాకవరపాలెం వద్ద మెడికల్ కాలేజీని సందర్శించాల్సి ఉంది. అయితే ఈ పర్యటనకు రోడ్డు మార్గంలో అనుమతి ఇవ్వలేమని, జగన్ హెలికాప్టర్ లో వెళ్లాలని జిల్లా ఎస్పీ తుహిన్ కుమార్ ఇప్పటికే స్పష్టం చేశారు. ఈ పర్యటన కోసం జగన్ విశాఖ విమానాశ్రయంలో దిగి అక్కడ్నించి రోడ్డు మార్గంలో మాకవరపాలెం వెళ్లాలని షెడ్యూల్ రూపొందించుకున్నారు. ఈ నేపథ్యంలో, విశాఖ వచ్చేందుకు అనుమతి ఇవ్వలేమని సీపీ శంఖబ్రత బాగ్చి స్పష్టం చేయడం పట్ల రాజకీయ విమర్శలకు దారితీసే అవకాశం కనిపిస్తోంది.

## భౌతిక శాస్త్రంలో
# ముగ్గురికి నోబెల్

మొదటి పేజీ తరువాయి...

తొలి నోబెల్ బహుమతి వైద్య రంగంలో ముగ్గురు వైద్యులకు సంయుక్తంగా లభించింది. మిగిలిన విభాగాల్లో నోబెల్ బహుమతుల విజేతల పేర్లను అక్టోబర్ 13వ తేదీ వరకు ప్రకటించనున్నారు.ప్రముఖ వ్యాపారవేత్త, శాస్త్రవేత్త ఆల్ఫ్రెడ్ నోబెల్ మరణం తరువాత ఈ నోబెల్ బహుమతులు అందజేస్తున్నారు. ఆల్ఫ్రెడ్ నోబెల్ తన సంపదలో ఎక్కువ భాగాన్ని వివిధ రంగాలలో బహుమతులను అందజేయడానికి వీలునామా రాశారు. 1895 నాటి ఆయన వీలునామా ప్రకారం.. గత ఏడాదిలో, మానవాళికి గొప్ప ప్రయోజనం చేకూర్చిన వారికి బహుమతులు ప్రదానం చేయాలని ఆయన నిర్దేశించారు. ప్రతి ఏడాది డిసెంబర్ 10న నోబెల్ దినోత్సవాన్ని జరుపుకుంటారు. ఆ రోజు ఆల్ఫ్రెడ్ నోబెల్ వర్ధంతి. ఈ రోజున నోబెల్ బహుమతులు గ్రహీతలకు ప్రదానం చేస్తారు. మొదటి నోబెల్ బహుమతులు 1901లో ప్రదానం చేశారు. నాటి నుంచి ఏటా అందజేస్తున్నారు. అప్పటి నుంచి కొన్ని సార్లు నోబెల్ బహుమతులు ఇవ్వని సందర్భాలు కూడా ఉన్నాయి. మొదటి ప్రపంచ యుద్ధం 1914 నుంచి 1918 వరకు కొనసాగింది. రెండవ ప్రపంచ యుద్ధం 1939 నుంచి 1945 వరకు కొనసాగిన సమయంలో నోబెల్ బహుమతులు ఇవ్వలేదు.

# పవన్ కల్యాణ్ చొరవ..

మొదటి పేజీ తరువాయి...



పెట్టారు. అప్పటివరకు వేటకు వెళ్ళమని మత్స్యకారులు క్లారిటీ ఇచ్చారు. పవన్ కల్యాణ్ సూచన మేరకు కాకినాడ జిల్లా ఉప్పాడ తీర ప్రాంత మత్స్యకారుల సమస్యల పరిష్కారం కోసం ఓ కమిటీని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. క్షేత్రస్థాయిలో పర్యటనలు చేసి నివేదిక ఇవ్వాలని కమిటీని ఆదేశించింది. కమిటీలో ఇండస్ట్రీస్, మత్స్యశాఖ కమిషనర్లు, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ మెంబర్ సెక్రెటరీ, కాకినాడ జిల్లా కలెక్టర్ ఉన్నారు. వారితో పాటు మత్స్యకార సామాజిక వర్గానికి చెందిన సభ్యులు కూడా ఉంటారని ప్రభుత్వం పేర్కొంది. మత్స్యకారులు మాత్రం పవన్ కళ్యాణ్ వచ్చి తీరాలని అంటున్నారు. మరోవైపు మత్స్యకారుల సమస్యలపై తక్షణం స్పందించి కమిటీ ఏర్పాటు చేసిన సీఎం చంద్రబాబు, మత్స్యశాఖ మంత్రి అచ్చెన్నాయుడుకి పవన్ ధన్యవాదాలు తెలిపారు.

## విజన్ 2047 కాదు...
# హాస్టళ్లు బాగుచేయండి

మొదటి పేజీ తరువాయి...

తక్షణం దృష్టి సారించాలని ఆమె ప్రభుత్వానికి హితవు పలికారు.ఈ సందర్భంగా షర్మిల మాట్లాడుతూ, “ఇప్పుడు చదువుకుంటున్న విద్యార్థులకు 2047 విజన్‌తో ఏం ప్రయోజనం? వారి సమస్యలు పరిష్కరించకుండా సుదూర భవిష్యత్తు గురించి మాట్లాడటం సరికాదు” అని పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే ‘స్వర్ణాంధ్ర హాస్టల్స్ విజన్ 2027’ను ప్రకటించి, రాబోయే రెండేళ్లలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని సంక్షేమ హాస్టళ్లలో మౌలిక వసతులను యుద్ధప్రాతిపదికన మెరుగుపరచాలని ఆమె డిమాండ్ చేశారు.

ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా హాస్టళ్లలో పరిస్థితులను చక్కదిద్దకపోతే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్త ఉద్యమం చేపడతామని షర్మిల హెచ్చరించారు. ఈ ఆందోళనలో భాగంగా తాము అన్ని సంక్షేమ హాస్టళ్లను సందర్శించి, అక్కడి విద్యార్థులతో కలిసి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహిస్తామని స్పష్టం చేశారు.

కురుపాంలో జరిగినటువంటి బాధాకర ఘటనలు భవిష్యత్తులో పునరావృతం కాకుండా చూసేందుకు, హాస్టళ్లపై నిరంతర పర్యవేక్షణ కోసం ఒక ఉన్నతస్థాయి కమిటీని ఏర్పాటు చేయాలని ఆమె ప్రభుత్వాన్ని కోరారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం వెంటనే స్పందించాలని షర్మిల విజ్ఞప్తి చేశారు.

## 16న మోడీ
# శ్రీశైలం పర్యటన ఖరారు

మొదటి పేజీ తరువాయి...



సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ అనే కార్యక్రమానికి ఈనెల 16న కర్నూలులో ప్రధాని మోదీ పాల్గొంటారని తెలిపారు. ప్రధాన మంత్రి మోదీ మొదటిసారిగా శ్రీశైలం రావడం శుభ పరిణామమని అన్నారు. ప్రధాని శ్రీశైలం పర్యటనతో క్షేత్ర వైభవం మరింత పెరుగుతుందన్నారు. శ్రీశైలం ప్రాంతం యొక్క విశిష్టత టూరిజం అభివృద్ధి ఈ ప్రాంతం యొక్క విశేషాలు ప్రపంచానికి తెలిసే అవకాశం ఉందని చెప్పారు. శ్రీశైలం మల్లన్న దర్శనం అనంతరం శివాజీ స్ఫూర్తి కేంద్రానికి ప్రధాన మంత్రి మోదీ చేరుకుంటారని మాధవ్ పేర్కొన్నారు.

## ఘనంగా ప్రారంభమైన
# పైడితల్లి సిరిమానోత్సవం

**విజయనగరం, అక్టోబర్ 7 (౦):** చదరగుడి నుంచి విజయనగరం కోట వరకు సిరిమానును ఊరేగించనున్నారు. ముందుగా పాలధార,తెల్ల ఏనుగు, జాలరివల, అంజలి రథంఊరేగింపుగా వెళ్తుండగా.. భక్తులజయజయ ధ్వానాల నడుమ అమ్మవారిసిరిమాను ముందుకు సాగుతోంది. ఈఉత్సవాన్ని తిలకించేందుకు భారీగా భక్తులు తరలివచ్చారు. గోవా గవర్నర్ అశోక్ గజపతిరాజు సిరిమానును దర్శించుకున్నారు.

**సిరిమానోత్సవంలో స్వల్ప అపశ్రుతి**

పైడితల్లి సిరిమానోత్సవాల్లో స్వల్ప అపశ్రుతి చోటు చేసుకుంది. శాసనమండలి ప్రతిపక్ష నేత, మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ దంపతులు, మాజీ ఎమ్మెల్యే అప్పల నరసయ్య, మాజీ ఎంపీ బెల్లం చంద్రశేఖర్ కూర్చుకున్న వేదిక కూలిపోయింది. ఈ ఘటనలో ఎవరికీ ఎలాంటి ఆపద వాటిల్లలేదు. వేదిక వద్ద బందోబస్తు నిర్వహిస్తున్న విజయనగరం గ్రామీణ సీఐ అశోక్ చేతికి స్వల్ప గాయమైంది.

# రోడ్డు మార్గం ద్వారానే జగన్ పర్యటన

**ఎవరు ఆపుతారో చూస్తాం**


**పోలీసులు భద్రత ఇవ్వకుంటే కార్యకర్తలు వస్తారు**

**మాజీమంత్రి గుడివాడ అమర్నాథ్ హెచ్చరిక**



**అనకాపల్లి, అక్టోబర్ 7 ():** రోడ్డు మార్గం ద్వారా జగన్ పర్యటన జరిగితీరుతుందని మాజీమంత్రి గుడివాడ అమర్నాథ్ అన్నారు. ఎవరు అవుతారో చూస్తాం.రోడ్డు మార్గం ద్వారానే జగన్ పర్యటన సాగి తీరుతుందన్నారు. మీరు సెక్యూరిటీఇవ్వలేకపోతే జగన్మోహన్ రెడ్డిని కాపాడుకునే బాధ్యత వైసీపీ కార్యకర్తలుతీసుకుంటారన్నారు. హెలికాప్టర్ కోసం పర్మిషన్ పెడితే పరిశీలిస్తామని పోలీసులుచెప్పడంపై నాకు వ్యక్తిగతంగా అనుమానాలు ఉన్నాయి. ముందు లేని అనుమతులు ఇప్పుడు ఎందుకు ఇస్తాం అంటున్నారు అనేది మా డౌట్. పోలీసులు ప్రేమలేఖలు రాయడం మానేసి జగన్మోహన్ రెడ్డికి భద్రత కల్పిస్తే సహకరిస్తాం. మెడికల్ కాలేజ్ గురించి వక్ర వ్యాఖ్యలు చేస్తున్న తాగుబోతులు, తిరుగుబోతు పెద్దలకు జగన్ గట్టిగా సమాధానం చెబుతారు' అని గుడివాడ అమర్నాథ్ అన్నారు. ఈనెల 9వ తేదీన వైఎస్ జగన్ విశాఖ ఎయిర్‌పోర్ట్ నుంచి మాకవరపాలెం వెళ్లేందుకు సిద్ధమయ్యారు. విశాఖ నుంచి మాకవరపాలెం మెడికల్ కళాశాల వరకు వైసీపీ నాయకులు అధిక సంఖ్యలో జన సమీకరణ చేస్తున్నారు. తమిళనాడులోని కరూర్‌లో జరిగిన ఘటన నేపథ్యంలో రోడ్డు మార్గాన వెళ్లేందుకు అనుమతి ఎస్పీ తుహీన్ సిన్హా ఇవ్వలేదు. హెలికాప్టర్ ద్వారా వెళ్లేందుకు అనుమతి కోరితే పరిశీలిస్తాం అని, మాకవరపాలెంలో హెలీపాడ్ ఏర్పాటు చేసేందుకు ఎటువంటి ఇబ్బంది లేదు అని ఎస్పీ అంటున్నారు. ఎస్పీ తుహీన్ సిన్హా ప్రకటనపై వైసీపీ స్పందించింది. అనుమతి ఇచ్చినా, ఇవ్వకపోయినా వైఎస్ జగన్ పర్యటన జరిగి తీరుతుందని మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ స్పష్టం చేశారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో టీడీపీ పోటీ?



మొదటి పేజీ తరువాయి...

తెలంగాణ తెలుగుదేశం నేతలు.. ఉండవల్లిలోని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నివాసానికి చేరుకుని.. సమావేశం అయ్యారు. జూబ్లీ హిల్స్ ఉపఎన్నికతోపాటు.. తెలంగాణలో స్థానిక ఎన్నికలపైనా తెలంగాణ టీడీపీ నేతలతో చంద్రబాబు చర్చలు జరిపారు. నవంబర్ 11వ తేదీన జూబ్లీహిల్స్ బైపోల్స్ జరగనుండగా.. అక్కడ టీడీపీకి కొంత క్యాడర్ ఉండటంతో ఏం చేయాలి అనేదానిపై సమాలోచనలు జరుపుతున్నారు. ఈ ఎన్నికల్లో పోటీ చేయాలా.. లేదంటే ఇతరులకు మద్దతు ఇవ్వాలా అనేదానిపై చర్చలు జరిపారు.

# స్థానిక ఎన్నికల్లో పోటీకి మల్లన్న సిద్ధం

మొదటి పేజీ తరువాయి...

మేరకు పార్టీ వ్యవస్థాపకులు, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అలియాస్ చింతపండు నవీన్ తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. రాజకీయ పార్టీ గుర్తింపు, పార్టీ గుర్తుపై హైకోర్టులో మల్లన్న పిటిషన్ దాఖలు చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు వీలు కల్పించాలని పిటిషనర్ నవీన్ కోరారు. ఈ పిటిషన్‌పై మంగళవారం హైకోర్టులో విచారణ జరిగింది. పిటిషనర్ అభ్యర్థనను పరిశీలించి చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎన్నికల సంఘానికి హైకోర్టు ధర్మాసనం ఆదేశాలు జారీ చేసింది.

కాగా.. తెలంగాణ రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్లు, రాజ్యాధికారం లక్ష్యంగా ఇటీవల తెలంగాణ రాజ్యాధికార పార్టీని తీన్మార్ మల్లన్న స్థాపించిన విషయం తెలిసిందే. సెప్టెంబర్ 17న తాజ్ కృష్ణ హోటల్‌లో పార్టీని స్థాపించారు. తెలంగాణ రాజ్యాధికార పార్టీ జెండాను ఎరుపు, ఆకుపచ్చ రంగుల్లో రూపొందించారు. జెండా మధ్యలో పిడికిలి బిగించిన చేయితో పాటు కార్మిక





చక్రం, వరి కంకులు ఉన్నాయి. జెండాపై భాగంలో ఆత్మగౌరవం, అధికారం, వాటా నినాదాలను రాశారు. పిడికిలి కింది భాగంలో పార్టీ పేరును ముద్రించారు.

అయితే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు అవకాశం కల్పించాలని న్యాయస్థానాన్ని మల్లన్న కోరడం.. చట్టపరంగా చర్యలు తీసుకోవాలని హైకోర్టు ఆదేశించిన నేపథ్యంలో... మల్లన్నకుఎన్నికల సంఘం ఎలాంటి గుర్తును కేటాయిస్తుందో అన్న ఆసక్తి పెరిగింది.

## బిసి రిజర్వేషన్లపై
# నేడు హైకోర్టులో విచారణ

మొదటి పేజీ తరువాయి...

నటరాజన్, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి తదితరులు పాల్గొన్నారు. బీసీ రిజర్వేషన్ల అంశం సామాజిక సమతుల్యతకు సంబంధించిన కీలకమైన అంశమని ప్రభుత్వం భావిస్తోంది. కేసు పురోగతిని గంట గంటకు పర్యవేక్షిస్తూ, న్యాయపరంగా ఏ మార్పులు వచ్చినా తక్షణమే వ్యూహాన్ని సవరించుకునేలా ప్రత్యేక టీమ్‌ను సీఎం రేవంత్ ఏర్పాటు చేశారు. న్యాయ పోరాటంతో పాటు రాజకీయ, సామాజిక వర్గాల మద్దతు కూడగట్టే ప్రయత్నాలు కూడా సమాంతరంగా కొనసాగుతున్నాయి. సుప్రీంకోర్టు నుంచి హైకోర్టు దాకా ప్రతి దశలోనూ బీసీల హక్కుల పరిరక్షణ కోసం ప్రభుత్వం తన పూర్తి శక్తిని వినియోగిస్తోంది. సుప్రీంకోర్టులో జరిగిన విచారణ సందర్భంగా తెలంగాణ తరపున ప్రముఖ న్యాయ నిపుణులు అభిషేక్ సింఘ్వి, సిద్ధార్థ దవే లు హాజరై వాదనలు వినిపించారు. ఈ విచారణకు ముందే సీఎం రేవంత్ రెడ్డి స్పష్టమైన దిశానిర్దేశాలు ఇవ్వడంతో, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరిలతో కూడిన బృందం ఢిల్లీ వెళ్లి న్యాయ నిపుణులతో విస్తృతంగా చర్చించింది. కేసు ప్రాధాన్యత దృష్ట్యా భట్టి విక్రమార్క, మంత్రుల బృందం స్వయంగా సుప్రీంకోర్టు విచారణను ప్రత్యక్షంగా పర్యవేక్షించింది. ఈ క్రమంలో



మంగళవారం సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా సీనియర్ అడ్వకేట్ అభిషేక్ సింఘ్వి తో ఫోన్ లో మాట్లాడారు. బుధవారం హైకోర్టులో జరగనున్న బీసీ రిజర్వేషన్ల కేసు విచారణకు స్వయంగా హాజరై వాదనలు వినిపించాలని ఆయన కోరారు. ఈ విషయమై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు ఢిల్లీలో సింఘ్విని కలసి ఇదే విషయమై విజ్ఞప్తి చేశారు. బీసీ రిజర్వేషన్ల అంశం రాష్ట్ర ప్రభుత్వానికి అత్యంత సున్నితమైనదని, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా న్యాయస్థానంలో బలమైన వాదనలు వినిపించాలని వారు కోరారు. హైకోర్టులో జరగనున్న విచారణకు ముందు, కేసు పురోగతిపై సమగ్ర సమీక్ష జరపాలని సీఎం నిర్ణయించారు.

## జగన్ అసమర్థత వల్లే
# వైద్య కళాశాలలకు దుస్థితి

**వైసీపీ పాలనా పాపాలు శాపాలుగా మారాయి**


**జగన్ బాధ్యతాయుత విపక్షనేతగా వ్యవహరించాలి**

**వైద్యారోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ ఘాటు విమర్శలు**




**విశాఖపట్నం, అక్టోబర్ 7 (:** గత ప్రభుత్వం అసమర్థపాలన వలన మెడికల్ కళాశాలలకు ఈ దుస్థితి వచ్చిందని ఏపివైద్యారోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ వ్యాఖ్యలు చేశారు. కేంద్రప్రభుత్వం పార్వతీపురం జిల్లాకు మెడికల్ కళాశాలను మంజూరుచేస్తే గత ఐదేళ్లలో కనీసం భూసేకరణ కూడా చేయలేదని అన్నారు.మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. గత వైసీపీ ప్రభుత్వం పాపాలు తమకు శాపాలుగా మారాయని వ్యాఖ్యలు చేశారు. హాస్పిటల్ నిర్మాణానికి టెండర్లు కూడా పిలవలేదని మండిపడ్డారు. గత ఐదేళ్లలో మెడికల్ కళాశాలల నిర్మాణం కోసం పట్టించుకోలేని వైసీపీ నాయకులు ఇప్పుడు విమర్శలు చేస్తున్నారన్నారు. పాడేరులో మెడికల్ కళాశాలను వైసీపీ ప్రభుత్వం పూర్తిగా చేయక పోతే కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత పూర్తి చేశామని చెప్పారు. జగన్ ఆత్మ పరిశీలన చేసుకొని బాధ్యతాయుతమైన ప్రతిపక్ష నాయకునిలా వ్యవహరించాలి. జగన్‌కు అసెంబ్లీకి రమ్మని సవాల్ విసిరినా రాలేదు' అంటూ మంత్రి సత్యకుమార్ వ్యాఖ్యలు చేశారు. వైసీపీ ప్రభుత్వం పూర్తిగా గిరిజన ప్రాంతాలను విస్మరించిందని.. గిరిజన విశ్వవిద్యాలయం రాకుండా అడ్డుకున్నాని విమర్శించారు. పీపీపీకి ప్రైవేటైజేషన్‌కు తేడా తెలియకుండా వైసీపీ నాయకులు మాట్లాడుతున్నారని మంత్రి దుయ్యబట్టారు. గత వైసీపీ ప్రభుత్వం హయాంలో వైద్య కళాశాలలో నిర్మించి ఉంటే ఇప్పుడు ఈ సమస్య ఉండేది కాదన్నారు. వైద్య విద్యను రాష్ట్రంలో పేద విద్యార్థులకు అందించాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం ముందుకు వెళుతోందని స్పష్టం చేశారు. గతంలో తాము చేయలేని పనిని కూటమి ప్రభుత్వం చేసి చూపిస్తుందని వైసీపీ నాయకులు ఓర్వలేక పోతున్నారుని వ్యాఖ్యలు చేశారు.వైసీపీ ప్రభుత్వం రాష్ట్రాన్ని అనారోగ్య ఆంధ్రప్రదేశ్‌గా మార్చితే.. తాము ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌గా నిర్మాణం చేస్తున్నామని వెల్లడించారు. పాఠశాలలలో కనీసం నిర్వహణ పనులు గత ప్రభుత్వం చేయలేదన్నారు. జగన్మోహన్ రెడ్డి నర్సీపట్నం మెడికల్ కళాశాలల పరిశీలనకు వస్తే అదే సమయంలో నేను వస్తాను. మెడికల్ కళాశాలల పరిస్థితిని జగన్‌మోహన్ రెడ్డికి వివరిస్తాను. జగన్ ప్యాలెస్ పూర్తిస్థాయిలో నిర్మాణం చేసే వరకు లోపలికి వెళ్లారా. నర్సీపట్నం మెడికల్ కళాశాల పరిశీలనకు వస్తున్న జగన్ పార్వతీపురంలో నిర్మించిన మెడికల్ కళాశాల చూసి అక్కడ పరిస్థితిని వివరించాలి. జగన్ ప్రజలను అసత్యాలు చెప్పి నమ్మించే ప్రయత్నం చేస్తున్నారు. రాష్ట్ర ప్రజలు జగన్ కు గుణపాఠం చెప్పిన మార్పు రావడం లేదు.

## పీసీ ఘోష్ కమిషన్‌పై
# విచారణ



మొదటి పేజీ తరువాయి...

ప్రభుత్వం చర్యలు చేపట్టకూడదని కేసీఆర్, హరీశ్ తమ పిటిషన్లలో వాదించారు. ఆ నివేదికను పూర్తిగా రాజకీయ ఉద్దేశ్యాలతో రూపొందించారని, దాని ఆధారంగా చర్యలు తీసుకోవడం చట్టపరంగా సరైంది కాదని వారు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో హైకోర్టు తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు కమిషన్ రిపోర్ట్ ఆధారంగా ఎటువంటి చర్యలు తీసుకోరాదని స్పష్టంగా ఆదేశించింది. కమిషన్ తరఫున లాయర్ నిరంజన్ రెడ్డి ఈ విచారణ సందర్భంగా కౌంటర్ అఫిడవిట్ సమర్పించకపోవడంపై క్షమాపణలు కోరారు. కొన్ని వివరాలు సేకరించడంలో ఆలస్యం జరిగిందని, త్వరలోనే సమగ్రమైన కౌంటర్ సమర్పిస్తామని కోర్టుకు తెలిపారు. హైకోర్టు ఆయన వివరణను అంగీకరించి, తదుపరి విచారణ తేదీని నిర్ణయించింది. ఇక ఇదే కేసులో మాజీ ముఖ్య కార్యదర్శి శైలేంద్ర కుమార్ జోషి, ఐఏఎస్ అధికారి స్మితా సబర్వాల్ దాఖలు చేసిన పిటిషన్లపై కూడా హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులను పొడిగించింది. కమిషన్ నివేదికలో తమ పేర్లు ప్రస్తావించబడిన నేపథ్యంలో ప్రభుత్వం తమపై చర్యలు తీసుకోకుండా ఉండాలని వారు కోర్టును ఆశ్రయించారు. తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే పీసీ ఘోష్ కమిషన్ నివేదికను సీబీఐకి పంపిన విషయం తెలిసిందే. అయితే హైకోర్టు, ఆ నివేదిక ఆధారంగా నేరుగా చర్యలు చేపట్టకూడదని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చింది. సీబీఐ తన స్వతంత్ర విచారణను చట్టపరమైన విధానాల ప్రకారం కొనసాగించవచ్చని పేర్కొంది. ఈ కేసుకు సంబంధించిన తదుపరి విచారణ వచ్చే నెల 12న జరగనుంది. అప్పటి వరకు కమిషన్ నివేదిక ఆధారంగా మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావు, మాజీ సీఎస్ జోషి, ఐఏఎస్ అధికారి స్మితా సబర్వాల్‌లపై ఎటువంటి చర్యలు తీసుకోరాదని హైకోర్టు స్పష్టం చేసింది.



# ఖరీదైన ఫేషియల్స్‌తో పనిలేదు

## ఇంట్లోనే ముఖం మెరిపించే సులభ చిట్కాలు

**ప్రతి మహిళా అందంగా, ప్రత్యేకంగా కనిపించాలని కోరుకుంటుంది. సాధారణంగా పండుగల సమయంలో లేదా ఉపవాసం ఉన్నప్పుడు చర్మం పొడిబారడం, కాంతి కోల్పోవడం జరుగుతుంది. ఈ సమస్యలను నివారించడానికి మహిళలు తరచుగా ఖరీదైన ఫేషియల్స్ వైపు మొగ్గు చూపుతారు. అయితే ఇంట్లోనే కొన్ని సాధారణ పద్ధతులను అనుసరించడం ద్వారా మీరు సహజమైన సౌందర్యాన్ని పొందవచ్చు. పండుగకు కొద్ది రోజులే మిగిలి ఉన్న ఈ తరుణంలో ఇంట్లో దొరికే వాటితోనే ముఖాన్ని చంద్రుడిలా మెరిపించుకునేందుకు ఈ చిట్కాలు ఉన్నాయి. వాటి గురించి కొన్ని విషయాలు ఈ ఆర్టికల్లో తెలుసుకుందాం.**



పసుపు శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్లను కలిగి ఉండి.. చర్మాన్ని కాంతివంతంగా మారుస్తుంది. పాలు చర్మాన్ని మృదువుగా, తేమగా ఉంచుతాయి. ఒక టీస్పూన్ పసుపు, రెండు టీస్పూన్ల పాలు కలిపి పేస్ట్ చేసి 10-15 నిమిషాలు ఉంచి గోరువెచ్చని నీటితో కడగాలి. ఇది ఉపవాసం వల్ల వచ్చే పొడిదనాన్ని తగ్గిస్తుంది. అంతేకాకుండా నిమ్మరసం చర్మాన్ని ప్రకాశవంతం చేయగా.. తేనె తేమను అందిస్తుంది. ఒక్కో టీస్పూన్ నిమ్మరసం, తేనె కలిపి ముఖానికి సున్నితంగా అప్లై చేయాలి. 5-10 నిమిషాల తర్వాత చల్లటి నీటితో కడిగితే చర్మానికి తాజాగా అనిపిస్తుంది. ఓట్మీల్ స్క్రబ్ చనిపోయిన చర్మాన్ని తొలగించి.. చర్మాన్ని మృదువుగా చేస్తుంది. రెండు టేబుల్స్పూన్ల ఓట్స్, ఒక టేబుల్స్పూన్ పెరుగు, చిటికెడు పసుపు కలిపి స్క్రబ్ తయారు చేయాలి. దీనిని 5-7 నిమిషాలు ముఖంపై సున్నితంగా మసాజ్ చేసి కడగాలి.

ఇది మేకప్ వేసుకోవడానికి చర్మాన్ని సిద్ధం చేస్తుంది. ఇంకా ఉపవాసానికి ముందు రోజు లేదా ఆ రోజు సమయం తక్కువగా ఉంటే.. కొబ్బరి నూనెతో ఐదు నుంచి పది నిమిషాలు ముఖాన్ని మసాజ్ చేయాలి. ఇది చర్మం నిర్జలీకరణానికి గురికాకుండా కాపాడుతుంది. మిగిలిన రోజుల్లో ప్రతి రాత్రి నిద్రపోయే ముందు కొబ్బరి నూనెను ముఖానికి, మెడకు అప్లై చేయడం వల్ల చర్మం తేమగా, కాంతివంతంగా ఉంటుంది. అంతేకాకుండా ఉపవాసానికి ముందు.. ఆ తర్వాత నీరు ఎక్కువగా తాగడం వల్ల ఆరోగ్యం, చర్మం రెండింటికీ మేలు జరుగుతుంది. నీరు చర్మాన్ని హైడ్రేట్గా ఉంచి ముఖం పొడిబారకుండా నివారిస్తుంది. ఈ చిట్కాలను పండుగకు ముందు క్రమం తప్పకుండా పాటించడం ద్వారా ఖరీదైన ఫేషియల్స్ అవసరం లేకుండానే మీ ముఖం ప్రకాశవంతంగా మెరుస్తుందని నిపుణులు చెబుతున్నారు.

# మొటిమల్ని తగ్గించే కలబంద ప్యాక్!



***చర్మానికి చల్లదనాన్ని అందించడమే కాదు.. ముఖంపై ఏర్పడిన మొటిమలు, మచ్చల్ని తగ్గించడంలోనూ కలబందను మించిన ఔషధం మరొకటి లేదని చెప్పచ్చు. అందుకే దీన్ని వివిధ రకాల సౌందర్య ఉత్పత్తుల తయారీలో ఉపయోగిస్తుంటారు. ఈ క్రమంలో కలబందతో పాటు ఇంట్లో లభించే కొన్ని పదార్థాలను కలిపి ఫేస్‌ప్యాక్ ఎలా తయారు చేసుకోవాలో చూద్దాం రండి..***

కావాల్సినవి:
కలబంద గుజ్జు - మూడు టేబుల్‌స్పూన్లు
పసుపు - రెండు టేబుల్‌స్పూన్లు
రోజ్ వాటర్ - రెండు టేబుల్‌స్పూన్లు
శెనగపిండి - టేబుల్‌స్పూన్

**ప్యాక్ తయారీ:**

కలబంద గుజ్జు, పసుపు, రోజ్‌వాటర్.. ఈ మూడింటినీ గ్రైండర్‌లో వేసి మిక్సీ పట్టుకోవాలి. ఆపై ఇందులో శెనగపిండి వేసి మరోసారి మిక్సీ పట్టుకోవాలి. అవసరమైతే ఇందులో ఇంకాస్త రోజ్‌వాటర్ లేదంటే శెనగపిండి వేసుకొని పేస్ట్‌లా చేసుకోవాలి. ఇప్పుడు ఈ మిశ్రమాన్ని ముఖానికి రాసుకొని.. 20 నిమిషాల పాటు ఉంచి.. ఆపై గోరువెచ్చటి నీళ్లతో శుభ్రం చేసుకోవాలి. ఇలా తరచూ చేయడం వల్ల మొటిమల సమస్యను ఇట్టే తగ్గించుకోవచ్చంటున్నారు నిపుణులు.


# తక్కువగా ఒమేగా!



'అల్జీమర్స్' బాధితుల్లో ఒమేగా-3 ఫ్యాటీ ఆమ్లాలు తక్కువ స్థాయిలో ఉంటున్నాయట. సాధారణ మహిళలతో పోలిస్తే.. చిత్తవైకల్యం ఉన్న మహిళల్లో 20శాతం తక్కువగా ఉన్నట్లు ఇటీవలి అధ్యయనం వెల్లడించింది. 'కింగ్స్ కాలేజ్ ఆఫ్ లండన్' ఆధ్వర్యంలో ఈ అధ్యయనం నిర్వహించారు. ఇందులో భాగంగా అల్జీమర్స్ ఉన్న 306 మంది, తేలికపాటి సమస్య ఉన్న 165 మంది, ఆరోగ్యకరమైన 370 మందిని ఎంపికచేశారు. వారి రక్తంలో కొవ్వు సమ్మేళనాలైన లిపిడ్ల స్థాయిలను విశ్లేషించారు. అల్జీమర్స్‌తో బాధపడుతున్న స్త్రీలలో ఒమేగా-3 ఫ్యాటీ ఆమ్లాలు తక్కువ స్థాయిలో ఉన్నట్లు గుర్తించారు. నిజానికి అల్జీమర్స్ వ్యాధి పురుషుల కంటే మహిళల్లో రెండు రెట్లు ఎక్కువగా కనిపిస్తుంది. మహిళల సగటు జీవితకాలం ఎక్కువ కావడం, హార్మోన్లలో తేడాలు, రోగనిరోధక ప్రతిస్పందనలు, విద్యా అవకాశాలు వంటి వివిధ అంశాలు ఈ వ్యాధి అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తాయని అధ్యయనకారులు చెబుతున్నారు. అంతకుముందు జంతువులపై జరిపిన పలు అధ్యయనాలు కూడా ఇదే విషయాన్ని వెల్లడించాయని తెలిపారు. ఒమేగా-3 సప్లిమెంటేషన్ మెదడులోని బీటా-అమిలాయిడ్ స్థాయులను తగ్గిస్తుందని అంటున్నారు. అదే సమయంలో అల్జీమర్స్‌తో బాధపడుతున్న వృద్ధులకు ఒమేగా-3 సప్లిమెంట్లు ఇవ్వడం వల్ల.. వారి జ్ఞాపకశక్తి పనితీరు ఏమాత్రం మెరుగుపడలేదని గుర్తించారు. అందుకే, మొదటి నుంచీ ఒమేగా-3 సప్లిమెంట్లను తీసుకుంటే భవిష్యత్తులో అల్జీమర్స్ వచ్చినా.. వ్యాధి తీవ్రత తక్కువగా ఉండే అవకాశం ఉంటుందని చెబుతున్నారు.

Crime News ది క్రైమ్ న్యూస్ తెలుగు దినపత్రిక

# ఫేస్, ఫింగర్ ప్రింట్‌తోనే పేమెంట్స్!




డిజిటల్ చెల్లింపుల స్వరూపాన్నే మార్చేసిన యూపీఐలో కీలక మార్పు రాబోతోంది. పిన్ ఎంటర్ చేయాల్సిన అవసరం లేకుండానే చెల్లింపులు చేయగలిగే కొత్త వ్యవస్థ అందుబాటులోకి రానుంది. ఫేస్ రికగ్నిషన్, ఫింగర్ ప్రింట్ సాయంతో లావాదేవీలు చేసే సదుపాయానికి నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా అక్టోబర్ 8న శ్రీకారం చుట్టనుందని సంబంధిత వర్గాలను ఉటంకిస్తూ 'రాయిటర్స్' కథనం వెలువరించింది. ముంబయిలో జరుగుతున్న ఫిన్‌టెక్ ఫెస్టివల్ వేదికగా దీన్ని ఆవిష్కరించనుందని తెలిపింది. యూపీఐ చెల్లింపులకు పిన్‌తో పాటు ప్రత్యామ్నాయ విధానాలు కూడా ఉండాలని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సూచించింది. ప్రస్తుతం ఎంటర్ చేస్తున్న 4/6 అంకెల పిన్ స్థానంలో ఇతర ఆప్షన్లు కూడా ఉండాలని పేర్కొంది. ఈ నేపథ్యంలో బయోమెట్రిక్ వివరాలతో పేమెంట్స్ చేసే సదుపాయం తీసుకురావంపై ఎన్‌పీసీఐ దృష్టి సారించింది. ఇందులో భాగంగా ఉడాయ్ డేటాబేస్‌లో ఉన్న ఆధార్ బయోమెట్రిక్ వివరాలను చెల్లింపుల కోసం వినియోగించుకోనుంది. దీనిపై ఎన్‌పీసీఐ ఇంకా అధికారికంగా స్పందించలేదు. ఒకవేళ బయోమెట్రిక్ చెల్లింపుల వ్యవస్థ అందుబాటులోకి వస్తే పిన్‌కు ప్రత్యామ్నాయంగా మారడంతో పాటు డిజిటల్ పేమెంట్స్‌లో గణనీయమైన మార్పులు రానున్నాయి.

# 6.5 శాతానికి భారత వృద్ధి అంచనా:

## ప్రపంచ బ్యాంక్

ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి భారత జీడీపీ వృద్ధి అంచనాలను 6.3 శాతం నుంచి 6.5 శాతానికి పెంచుతున్నట్టు ప్రపంచ బ్యాంకు మంగళవారం వెల్లడించింది. భారతీయ వస్తు వులపై అమెరికా అధిక సుంకాలను విధిం చడంతో 2026-27లో వృద్ధి 6.3 శాతానికి పరిమితం అవుతుందని అభిప్రాయపడింది. అయితే, దేశంలో వినియోగం పటిష్టంగా ఉండటంతో భారత్ ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థగా కొనసాగుతుందని ప్రపంచ బ్యాంకు తన దక్షిణాసియా ఔట్‌లుక్‌లో పేర్కొంది. వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) విషయంలో ప్రభుత్వం చేపట్టిన సంస్కరణలు కార్యకలాపాలకు మద్ద తు ఇస్తాయని భావిస్తున్నారు. అయితే, అమెరికాకు భారత్ చేసే వస్తువుల ఎగుమతుల్లో మూడింట ఒక వంతుపై 50 శాతం సుంకం విధించిన ఫలితంగా వచ్చే ఆర్థిక సంవత్సరం అంచనాలను తగ్గించినట్టు నివేదిక తెలిపింది. ఇదే నివేదికలో 2025 ఏడాదికి గానూ దక్షిణాసియా వృద్ధి 6.6 శాతానికి చేరుకుంటుందని, 2026లో 5.8 శాతానికి తగ్గుతుందని అంచనా వేసింది. ప్రధానంగా భారత్‌పై అమెరికా సుంకాల ప్రభావం కీలక కారణమని నివేదిక వెల్లడించింది.


# నాలుగో రోజూ లాభాల్లో...



భారత స్టాక్ మార్కెట్‌లు వరుసగా నాలుగోరోజు కూడా లాభాల బాటలో పయనించాయి. ట్రేడింగ్‌లో సూచీలు సానుకూలంగా ముగిశాయి. ముఖ్యంగా ఐసీఐసీఐ బ్యాంక్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, భారతీ ఎయిర్‌టెల్ లాంటి దిగ్గజ షేర్లలో కొనుగోళ్ల మద్దతు మార్కెట్లకు కలిసొచ్చింది. మంగళవారం ట్రేడింగ్ ముగిసే సమయానికి బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ సూచీ సెన్సెక్స్ 136 పాయింట్ల లాభంతో 81,926 వద్ద స్థిరపడింది. అదేవిధంగా నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ సూచీ నిఫ్టీ 30.65 పాయింట్లు పెరిగి 25,108.3 వద్ద ముగిసింది. కీలకమైన 25 వేల మార్కుపై నిఫ్టీ నిలదొక్కుకోవడం మార్కెట్‌లో సానుకూల సెంటిమెంట్‌ను సూచిస్తోందని నిపుణులు విశ్లేషిస్తున్నారు. మార్కెట్ కొద్దిగా పతనమైన ప్రతిసారి ఇన్వెస్టర్‌లు కొనుగోళ్లకు ఆసక్తి చూపుతున్నారని మార్కెట్ నిపుణులు తెలిపారు. బ్రాడర్ మార్కెట్‌లు కూడా రాణించాయి. నిఫ్టీ మిడ్‌క్యాప్ 100 సూచీ 0.47 శాతం, నిఫ్టీ స్మాల్‌క్యాప్ 100 సూచీ 0.31 శాతం చొప్పున లాభపడ్డాయి. ఇది మార్కెట్లలో మొత్తం మీద కొనుగోళ్ల ధోరణి బలంగా ఉందని చూపిస్తోంది. రంగాల వారీగా చూస్తే.. నిఫ్టీ రియల్టీ సూచీ 1.09 శాతం లాభంతో అందరికంటే ముందుంది. ఆయిల్ అండ్ గ్యాస్, ఫార్మా, హెల్త్‌కేర్, బ్యాంకింగ్, ఆటో, ఎనర్జీ రంగాల షేర్లలోనూ కొనుగోళ్లు కనిపించాయి.

# రోజుకు 12 గంటల నిద్ర!

## ఇదే నా సక్సెస్ సీక్రెట్: టెలిగ్రామ్ సీఈఓ



స్మార్ట్‌ఫోన్ ప్రపంచాన్ని అరచేతిలో చూపిస్తుందని.. అందరూ నమ్ముతుంటే, ఫోన్ వాడకపోవడం వల్లే నేను సక్సెస్ సాధించా అని టెలిగ్రామ్ కో-ఫౌండర్, సీఈఓ పావెల్ దురోవ్ చెబుతున్నారు. లెక్స్ ఫ్రిడ్‌మాన్ పాడ్‌కాస్ట్‌లో మాట్లాడుతూ.. "రోజులో వీలైనంత సమయం.. సుమారు 11 నుంచి 12 గంటలు నిద్ర కోసం కేటాయించడానికి ప్రయత్నిస్తాను. అయితే అన్ని గంటలు నిద్రకోసం కేటాయించినా.. నిద్రపోను. మంచం మీద పడుకుని ఆలోచిస్తూనే ఉంటాను" అని దురోవ్ పేర్కొన్నారు. పడుకున్నప్పుడే.. నాకు అద్భుతమైన ఆలోచనలు వస్తాయి. తాను సోషల్ నెట్‌వర్కింగ్‌లో ఉన్నప్పటికీ.. స్మార్ట్‌ఫోన్ వాడకం చాలా తక్కువని పేర్కొన్నారు. నిద్ర లేచిన వెంటనే తన ఫోన్ చూడకుండా ఉండటానికి ప్రయత్నిస్తాను. నోటిఫికేషన్‌లు, సోషల్ మీడియా వంటివన్నీ ఒక వ్యక్తి రోజును డిసైడ్ చేస్తాయని నమ్ముతాను. జీవితంలో ఏది ముఖ్యమైనదో నిర్ణయించుకోవాలి. ఇతర వ్యక్తులు, కంపెనీ వంటివన్నీ మన జీవితంలో చాలా ముఖ్యమైనవి కాదు. ప్రతి రోజూ ఉదయం ఫోన్ లేకుండానే మీ దినచర్యను ప్రారంభించడం అలవాటు చేసుకోవాలి. వ్యాయామం చేసేటప్పుడు.. ఇతరత్రా పనులు చేసేటప్పుడు కూడా వీలైనంత ఫోనుకు దూరంగా ఉండాలి. ఫోన్ దూరంగా ఉన్నప్పుడే మీకు అద్భుతమైన ఆలోచనలు రావొచ్చని దురోవ్ చెబుతున్నారు. టెక్నాలజీ, కనెక్టివిటీ వంటి వాటికి మద్దతు ఇస్తున్నప్పటికీ.. జీవితంలో ఏది ముఖ్యమో దానికోసం సమయం వెచ్చించాలని ఆయన సూచించారు.






# పెట్రోల్ వాహనాలకు దగ్గరగా ఈవీ ధరలు

## 4-6 నెలల్లో సాకారం కావొచ్చు: గడ్కరీ

ప్రస్తుతం పెట్రోల్ వాహనాల ధరల కంటే విద్యుత్తు వాహనాల (ఈవీ) ధరలు అధికంగా ఉంటున్నాయి. అయితే ఈవీల తయారీ, వినియోగం అధికమవుతున్నందున వచ్చే 4-6 నెలల్లోగా ఈ రెండు రకాల వాహనాల ధరల మధ్య ధరల అంతరం గణనీయంగా తగ్గనుందని కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల మంత్రి నితిన్ గడ్కరీ పేర్కొన్నారు. శిలాజ ఇంధనాలపై ఆధారపడటం మన దేశానికి ఆర్థిక భారమని, ఏటా చమురు దిగుమతులపై రూ.22 లక్షల కోట్లు ఖర్చు చేస్తున్నామని, పర్యావరణానికీ ముప్పు కలుగుతోందన్నారు. దేశ పురోగతి కోసం శుద్ధ ఇంధనాన్ని అందిపుచ్చుకోవడం కీలకమని 20వ ఫిక్కీ హైయర్ ఎడ్యుకేషన్ సదస్సులో మంత్రి తెలిపారు. రాబోయే అయిదేళ్లలో భారత వాహన పరిశ్రమను ప్రపంచంలో అగ్రస్థానానికి చేర్చడమే లక్ష్యమని గడ్కరీ స్పష్టం చేశారు. 'రవాణా మంత్రిగా బాధ్యతలు తీసుకునే నాటికి భారత వాహన పరిశ్రమ పరిమాణం రూ.14 లక్షల కోట్లుగా ఉంది. ప్రస్తుతం అది రూ.22 లక్షల కోట్లకు చేరింది. అమెరికా (రూ.78 లక్షల కోట్లు), చైనా (రూ.47 లక్షల కోట్లు) తర్వాతి స్థానంలో మనమే ఉన్నాం' అని గడ్కరీ వివరించారు. జొన్న నుంచి ఇథనాల్‌ను ఉత్పత్తి చేయడం ద్వారా రైతులు అదనంగా రూ.45,000 కోట్లు సంపాదించారని తెలిపారు. 2027 నాటికి రహదారుల నిర్మాణంలో ఘన వ్యర్థాలను వినియోగించేందుకు ప్రత్యేక కార్యక్రమాన్ని తీసుకొచ్చామని, తద్వారా వ్యర్థాల నుంచి సంపద సృష్టిస్తున్నట్లు పేర్కొన్నారు.

# ప్యాసివ్ ఫండ్స్‌కు ఆదరణ



ప్యాసివ్ మ్యూచువల్ ఫండ్స్ పట్ల ఇన్వెస్టర్లలో అవగాహన విస్తృతం అవుతోంది. ఇందుకు నిదర్శనంగా ప్యాసివ్ ఫండ్స్ నిర్వహణలోని ఇన్వెస్టర్ల పెట్టుబడుల (ఏయూఎం) విలువ 2025 మార్చి నాటికి రూ.12.2 లక్షల కోట్లకు చేరింది. 2019 నాటికి ఉన్న రూ.1.91 లక్షల కోట్ల నుంచి ఆరు రెట్లు పెరిగింది. మోతీలాల్ ఓస్వాల్ మ్యూచువల్ ఫండ్ మూడో ఎడిషన్ 'ప్యాసివ్ సర్వే 2025' ఈ వివరాలు విడుదల చేసింది. 2023 మార్చి నుంచి చూసినా ప్యాసివ్ ఫండ్స్ ఏయూఎం 1.7 రెట్లు పెరిగింది. మూడు వేల మందికి పైగా ఇన్వెస్టర్లు, ఫండ్స్ పంపిణీదారుల నుంచి అభిప్రాయాలను సర్వేలో భాగంగా మోతీలాల్ ఓస్వాల్ మ్యూచువల్ ఫండ్ తెలుసుకుంది. ప్యాసివ్ ఫండ్స్ (ఇండెక్స్ ఫండ్స్/ఈటీఎఫ్‌లు) అన్నవి నిర్దేశిత సూచీల్లోని స్టాక్స్‌లోనే ఇన్వెస్ట్ చేస్తాయి. రాబడి కూడా సూచీల స్థాయిలోనే ఉంటుంది. యాక్టివ్ ఫండ్స్ మెరుగైన రాబడుల అవకాశాలను ఎల్లప్పుడూ అన్వేషిస్తూ, అందుకు అనుగుణంగా పెట్టుబడులు పెడుతుంటాయి. యాక్టివ్ ఫండ్స్‌తో పోల్చి చూస్తే ప్యాసివ్ ఫండ్స్‌లో ఎక్స్‌పెన్స్ రేషియో తక్కువగా ఉంటుంది.

**సర్వే అంశాలు..**

76 శాతం మంది ఇన్వెస్టర్లు తమకు ఇండెక్స్ ఫండ్స్, ఈటీఎఫ్‌ల పట్ల అవగాహన ఉన్నట్టు చెప్పడం గమనార్హం. 68 శాతం ఇన్వెస్టర్లు కనీసం ఒక ప్యాసివ్ ఫండ్‌లో పెట్టుబడులు పెట్టారు. 2023లో ఇలాంటి వారు 61 శాతంగా ఉన్నారు. ప్యాసివ్ ఫండ్స్‌కు ఆదరణ పెరిగినప్పటికీ.. యాక్టివ్ ఫండ్స్‌పైనా కొందరు ఇన్వెస్టర్లలో అమిత విశ్వాసం కొనసాగుతోంది. ఇప్పటికీ ప్రతి ముగ్గురిలో ఒకరు యాక్టివ్ ఫండ్స్‌లోనే ఇన్వెస్ట్ చేస్తున్నారు. వీరికి ప్యాసివ్ ఫండ్స్ గురించి పెద్దగా తెలియకపోవడం కూడా ఒక కారణం. ప్యాసివ్ ఫండ్స్‌లో పెట్టుబడులు పెట్టడానికి తక్కువ వ్యయాలు కారణమని 54 శాతం మంది చెప్పారు. సులభత్వం, పారదర్శక గురించి 46 శాతం మంది ప్రస్తావించారు. 29 శాతం మంది పనితీరును కారణంగా పేర్కొన్నారు. మ్యూచువల్ ఫండ్స్ పంపిణీదారుల్లోనూ 93% మందికి ప్యాసివ్ ఫండ్స్‌పై అవగాహన ఉంది. సర్వేలో పాల్గొన్న ఇన్వెస్టర్లలో 85 శాతం మంది మూడేళ్లకు పైగా పెట్టుబడులు కొనసాగిస్తున్నారు. దీర్ఘకాలం కోసం పెట్టుబడుల ధోరణి వారిలో కనిపించింది. ఏడాది నుంచి మూడేళ్ల మధ్య పెట్టుబడులు కొనసాగిస్తున్న వారు 13 శాతంగా ఉన్నారు. 57 శాతం మంది ఇన్వెస్టర్లు సిస్టమ్యాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్ (సిప్), ఒకే విడతలో పెట్టుబడులకు ఆసక్తి చూపిస్తున్నారు. 26 శాతం మంది కేవలం సిప్‌లో, 17 శాతం ఒకే విడత పెట్టుబడులకు ఆసక్తి చూపిస్తున్నారు. ఆర్థిక స్వేచ్ఛ కోసం ఇన్వెస్ట్ చేస్తున్నట్టు 61 శాతం మంది చెప్పగా, రిటైర్మెంట్ నిధి కోసం 49 శాతం ఇన్వెస్ట్ చేస్తున్నారు.


# ఆధ్యాత్మిక ప్రదాత వాల్మీకి

## - ఆయన జీవితం అందరికీ ఆదర్శం




**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** మానవ సమాజానికి ఆధ్యాత్మిక జ్ఞానాన్ని అందించిన తొలి మహనీయుడు వాల్మీకి మహర్షి అని, ఆయన జీవితం అందరికి ఆదర్శప్రాయం అని వక్తలు కొనియాడారు. మంగళవారం వాల్మీకి యువజన సంఘం ఆధ్వర్యంలో 'వాల్మీకి జయంతి' సందర్భంగా పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సంఘం బాధ్యులు మాట్లాడుతూ ప్రపంచం ఉన్నంత వరకు రామాయణ, వాల్మీకి చరిత్ర ఉంటుందన్నారు. పట్టణంలో వాల్మీకి గుడి లేదని, దాని నిర్మాణం కోసం ఎమ్మెల్యే విజయరామణ రావు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. జై శ్రీరామ్ అనే నినాదం భారతదేశంలో కాకుండా ప్రపంచ దేశాల నోట పలికించిన ఘనత వాల్మీకి మహర్షికి దక్కుతుందన్నారు. హిందూ బంధువులందరూ ఈ వాల్మీకి మహర్షి జయంతిని ఒక పండుగలాగా జరుపుకోవాలన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వాల్మీకి జయంతి వేడుకను సెలవు దినంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి సఫాయి కర్మచారి సంఘం పెద్దపల్లి సభ్యులు టాంక్ జైదేవ్(లడ్డు), భంబక్ ప్రవీణ్, బిడ్లాన్ కిరణ్, టాంక్ సుఖ్ దేవ్, మానుపాటి రవి, చిందలియా రాధే శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# మున్నూరు కాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఇమ్మడిశెట్టి మోహన్ పటేల్ నియామకం



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** తెలంగాణ మున్నూరు కాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఇమ్మడిశెట్టి మోహన్ పటేల్ ఎంపికయ్యారనీ, ఈ మేరకు నియామక ఉత్తర్వులను జారీ చేసినట్లు తెలంగాణ మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వనమాల ప్రవీణ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం హైదరాబాద్ లో తెలంగాణ మున్నూరు కాపు యువత రాష్ట్ర అధ్యక్షులు బండి సంజీవ్ గారి అధ్యక్షతన జరిగిన పెద్దపల్లి జిల్లా స్థాయి మున్నూరు కాపు సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం బుచ్చయ్యపల్లి గ్రామానికి చెందిన మున్నూరు కాపు సంఘం సీనియర్ నాయకులు ఇమ్మడిశెట్టి మోహన్ పటేల్ గారిని మున్నూరుకాపు సంఘం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు వనమాల ప్రవీణ్ కుమార్, మరియు రాష్ట్ర కన్వీనర్ చింతపండు మహేందర్ నియామక పత్రాన్ని అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా మున్నూరు కాపు సంఘం నాయకులు, సంఘం రాష్ట్ర నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ శాఖపై వా"నరుల" ఆగ్రహం..... తెగిన విద్యుత్ తీగలు



**మానకొండూర్, అక్టోబర్ 7(ది క్రైమ్ న్యూస్):** విద్యుత్ శాఖ నిర్లక్ష్యమంటూ పత్రికల్లో కథనాలు వస్తున్నా అధికారులు స్పందించడం లేదన్న "నరుల" ఆర్తనాదాలు ఇన్నయో ఏమోగని..... కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలం చెంజర్లలో ఊరచెరువు కట్ట పైనుండి ఒడ్డెర కాలనీకి వెళ్ళే విద్యుత్ లైన్ తీగలపై మంగళవారం ఒకదానిపై మరొకటి పోట్లాడుకుని వానరులు దునుకులాడగా తీగలు తెగి దారిపై పడ్డాయి. పరిస్థితిని గమనించిన కాలనీ వాసులు దారి గుండా ఎవరూ రాకుండా చూస్తూ విద్యుత్ సిబ్బందికి సమాచారం అందించగా ఒడ్డెర కాలనీకి విద్యుత్ సరాఫరానిలిపివేసి తెగిన తీగలను సిబ్బంది సరిచేశారు.

# ఖని నుండి మేడారంకు సూపర్ లగ్జరీ బస్సు

### - అక్టోబర్ 10 న బస్టాండ్ నుండి ప్రారంభం

### - ఖని డిపో మేనేజర్ ఎం. నాగభూషణం



**గోదావరి ఖని టౌన్ (ది క్రైమ్ న్యూస్):** గోదావరిఖని డిపో నుండి సమ్మక్క సారలమ్మ దేవతలు కొలువైన మేడారం కు సూపర్ లగ్జరీ బస్సు సౌకర్యం భక్తులకు కల్పించడం జరుగుతుందని ఆర్టీసీ డిపో మేనేజర్ ఎం నాగభూషణం ఒక ప్రకటనలో తెలిపారు. గోదావరిఖని నుండి రామప్ప, లక్నవరం, మేడారం, బొగత వాటర్ ఫాల్స్ కు ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సు అక్టోబర్ 10 న ఉదయం 05.00 గంటలకు లకు బయలుదేరుతుందని, ఈ బస్సు తిరిగి అదే రోజు రాత్రి గోదావరిఖని కి చేరుకుంటుందని ఆయన పేర్కొన్నారు. ఈ సర్వీసుకు చార్జి పెద్దలకు రూ.900 రూపాయలు పిల్లలకు రూ.700ల రూపాయల ఛార్జి ఉంటుందని ఆయన తెలిపారు. మరిన్ని వివరాలకు 7013504982, 7382847596 గల నంబర్లకు ఫోన్ చేయాలని ఆయన కోరారు.

# రికార్డు స్థాయిలో పెద్దపల్లి ఎం సి హెచ్‌లో ప్రసవాలు

◆ మంచి వైద్య సేవలు అందిస్తున్న బృందానికి ప్రత్యేక అభినందనలు ◆ ప్రభుత్వ ఆసుపత్రులలో గణనియంగా మెరుగైన వైద్య సేవలు
◆ పెద్దపల్లి ఎం.సి.హెచ్ ను సందర్శించి వైద్య బృందాన్ని అభినందించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష






**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి జిల్లాలో ప్రభుత్వ ఆసుపత్రులలో రోగులకు మంచి వైద్య సేవలు అందిస్తున్న సిబ్బందికి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ప్రత్యేక అభినందనలు తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పెద్దపల్లి ఎం.సి.హెచ్ ను సందర్శించి వైద్య బృందాన్ని అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లాలోని మాతా శిశు ఆరోగ్య కేంద్రంలో రికార్డు స్థాయిలో 250 ప్రసూతులు నిర్వహించినందుకుగాను జిల్లా కలెక్టర్ శ్రీ కోయ శ్రీ హర్ష ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. శ్రీధర్, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. వాణి శ్రీ, ఆసుపత్రి ఆర్ ఎం ఓ డా. విజయ్ కుమార్ లను, ఆసుపత్రి గైనకాలజిస్టులు, అనేస్తేటెస్టులు, పీడియాట్రిక్, రేడియాలజీ వైద్యులను, ఓ టి సిబ్బంది, లేబర్ రూమ్ సిబ్బందిని సన్మానించారు. జిల్లా ఆసుపత్రిలో గతంలో డెలివరీ లు సరాసరి 147 ఉండగా సెప్టెంబర్ నెలలో అత్యధికంగా అల్ టైం రికార్డు స్థాయిలో 250 డెలివరీలు జరిగాయని, ఈ సంవత్సరము లోనే ఏర్పాటు చేసిన నవజాత శిశు కేంద్రం ద్వారా 68 మంది నవ జాత శిశువు లకు చికిత్స అందించడం జరిగిందని, గతం సరాసరి ఒపీ నెలకీ 12571 ఉండగా గత సంవత్సర కాలంలో క్రమంగా పెరిగి ఈ నెల 26730 కి చేరుకుంది. దీనిలో అధికంగా జనరల్ మెడిసిన్, జనరల్ సర్జరీ, పీడీయాట్రిక్స్, గైనాకలజీ, కంటికి సంబందించిన ఒపీ, చెవి ముక్కు గొంతు, డెంటల్ మరియు స్కిన్ ఒపీ లు రెట్టింపు మరియు కొన్ని విభాగలలో మూడు రేట్లు పెరిగాయి. గతంలో ఇన్ పేషెంట్ ఒక నెలకు సరాసరి 1142 ఉండగా ఈ సెప్టెంబర్ 2025 నెలలో 2280 మంది ఇన్ పేషెంట్ సర్వీస్ పొందారు. గతంలో ఆర్థోపెడిక్ సర్జరీలు సరాసరి నెలకు 12 మేజర్ 11 మైనర్ ఉండగా ఈ నెల 34 మేజర్ 27 మైనర్ శస్త్ర చికిత్సలు నిర్వహించడం జరిగింది. జనరల్ సర్జరీ గతంలో మేజర్ మరియు మైనర్ కలిపి 20 కాగా ఈ నెల 45 నిర్వహించారు. గతంలో కంటి శస్త్ర చికిత్సలు పెద్దపల్లి లో ఆపరేషన్ థియేటర్ లేనందున మన కంటి వైద్యులు పెద్దపల్లి జిల్లా పేషెంట్ లను కరీంనగర్ ఆసుపత్రి లో సర్జరీ చేసేవారు. ఈ సంఖ్య నెలకు 31 ఉండగా, నూతనంగా ఏర్పాటు చేసిన కంటి ఆపరేషన్ థియేటర్ వల్ల సెప్టెంబర్ 2025 గాను 229 కంటి శస్త్ర చికిత్సలు నిర్వహించారు. గతంలో ఈ ఎన్ టి, డెంటల్ సర్జరీ లు నిర్వహించేవాళ్ళు కాదు. గత నెల 15 ఈ ఎన్ టి ప్రొసీజర్స్ మరియు 529 డెంటల్ ప్రొసీజర్స్ నిర్వహించారు. గతంలో రక్త పరీక్షలు నెలకు 15595 సరాసరి చేసేవారు కాగా ఈ నెల 31014 రక్త పరీక్షలు నిర్వహించారు. గతంలో స్కానింగ్ సేవలు సరాసరి నెలకు 897 ఉండగా ఈ నెల 1960 స్కానింగ్ సేవలు చేశారు. గతంలో టిఫ్ఫా స్కానింగులు జరిగేవి కావు. గత నెల 123 టిఫ్ఫా స్కానింగ్ లు నిర్వహించారు. గతంలో 2 డి ఎకో సేవలు ఉండేవి కావు, ఇప్పుడు గత నెలలో 164 2డి ఎకో లు చేయడం జరిగింది. గతంలో ఫిజియోథెరపీ సేవలు నెలకు 126 కాగా గత నెల 678 మందికి ఫిజియోథెరపీ సేవలు చేయడం జరిగింది. కావున పెద్దపల్లి జిల్లా ప్రజలు ఇట్టి ఉచిత సేవలను వినియోగించుకోవాలని తెలిపారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట డి సి హెచ్ ఎస్ డాక్టర్ శ్రీధర్, డి ఎం అండ్ హెచ్ ఓ వాణిశ్రీ , సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మహనీయుల జీవితాలను ఆదర్శంగా తీసుకోవాలి

### ◆ అదనపు కలెక్టర్ డి.వేణు



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** మహనీయుల జీవితాలను ఆదర్శంగా తీసుకొని వారి ఆశయాల సాధన దిశగా కృషి చేయాలని అదనపు కలెక్టర్ డి.వేణు అన్నారు. మహాకవి వాల్మీకి జయంతి పురస్కరించుకొని మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ఉత్సవ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి.వేణు పాల్గొన్నారు. మహాకవి వాల్మీకి చిత్రపటానికి పూలమాల వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ, మహాకవి వాల్మీకి హైందవ ధర్మానికి అతి ముఖ్యమైన గ్రంథం రామాయణాన్ని రచించారని, రామాయణ గ్రంథం ద్వారా అనేక విలువలను సమాజానికి అందించారని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు. రామాయణం ద్వారా ఆదర్శ మానవుడికి ఉండవలసిన లక్షణాలు, మానవ సంబంధాలు, విలువలను మహాకవి మనందరికీ బోధించారని అన్నారు. మహాకవి వాల్మీకి రచించిన రామాయణం కారణంగానే మన దేశంలో కుటుంబ వ్యవస్థ పటిష్టంగా ఉందని అదనపు కలెక్టర్ తెలిపారు. నేడు ప్రపంచ వ్యాప్తంగా ప్రాచుర్యం పొందిన వసుధైక కుటుంబం అనే భావన రామాయణంతో ముడీబడి ఉందని అదనపు కలెక్టర్ తెలిపారు. మహాకావ్యం రామాయణాన్ని రచించిన మహాకవి వాల్మీకి జయంతిని పండగగా జరుపు కోవడం సంతోషకరమని అదనపు కలెక్టర్ తెలిపారు. అనంతరం వక్తలు మహర్షీ వాల్మీకి జీవిత విశేషాలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ నరేందర్, జిల్లా అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి, కలెక్టరేట్ సూపరింటెండెంట్‌లు కలెక్టరేట్ సిబ్బంది, బీసీ సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి పొన్నం ప్రభాకర్ అడ్లూరికి బహిరంగ క్షమాపణ చెప్పాలి

### ◆ ధర్మపురి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు



**ధర్మపురి, అక్టోబర్ 7, (ది క్రైమ్ న్యూస్):** బిసి మంత్రి పొన్నం ప్రభాకర్ ఎస్సి మంత్రి అడ్లూరికి వెంటనే బహిరంగ క్షమాపణలు చెప్పాలని ధర్మపురి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం కాంగ్రెస్ పార్టీ నాయకులంత కలిసి మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ హైదారాబాద్ లోని జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో భాగంగా నిర్వహించిన ప్రెస్ మీట్ లో రాష్ట్ర ఎస్సీ ఎస్టీ, మైనారిటీ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పై బీసీ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చేసిన అనుచిత వ్యాఖ్యలు సిగ్గుచేటని వారన్నారు. వెంటనే మంత్రి పొన్నం ప్రభాకర్ అడ్లూరికి బహిరంగ క్షమాపణలు చెప్పాలని ధర్మపురి కాంగ్రెస్ పార్టీని పక్షాన డిమాండ్ చేస్తున్నట్లు వారు స్పష్టంచేశారు. ఒక దళిత సామాజిక వర్గానికి చెందిన మంత్రి లక్ష్మణ్ కుమార్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలను మండల కాంగ్రెస్ పార్టీ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. 2009 నుండి ఇప్పటివరకు పార్టీకి విధేయుడిగా వున్న మంచి వ్యక్తి లక్ష్మణ్ కుమార్ అని అలాంటి వ్యక్తి పై నోరు జారడం సిగ్గుచేటని అన్నారు. గత పదిహేనేళ్లుగా ఎంత ఎత్తు ఎదిగిన ఒదిగి వుండడం అనేది ఆయనను చూసి నియోజకవర్గ పరిధిలోని కాంగ్రెస్ నాయకులందరు ఎంతో నేర్చుకున్నారని ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పేర్కొన్నారు. గతంలో కాంగ్రెస్ నాయకుడిగా పొన్నం ప్రభాకర్ ధర్మపురి లక్ష్మీనరసింహ స్వామివారి దర్శనానికి పలుమార్లు వచ్చిన సమయంలో దగ్గరుండి దర్శనం కల్పించారని గుర్తుకు చేశారు. ఇప్పటికైనా మంత్రి పొన్నం ప్రభాకర్ స్పందించి మీడియా సాక్షిగా లక్ష్మణ్ కుమార్ కి బహిరంగ క్షమాపణలు చెప్పాలని ధర్మపురి కాంగ్రెస్ పార్టీ పక్షాన డిమాండ్ చేశారు. అలాగే దళిత సామాజిక వర్గానికి చెందిన మరో మంత్రి గడ్డం వివేక్ ఈ ఘటన పై స్పందించకపోవడం బాధాకర మన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ తొలి దశ పోరాట యోధుడు కొమరం భీమ్

**రామగిరి, అక్టోబర్ 07(ది క్రైమ్ న్యూస్):-** తెలంగాణ తొలి దశ ఉద్యమ పోరాట యోధుడు కొమరం భీమ్ అని కాంగ్రెస్ నాయకులు కొనియాడారు. మంగళవారం తెలంగాణ ఐటి, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీను బాబు ఆదేశాల మేరకు మంత్రి క్యాంపు కార్యాలయంలో కొమురం భీమ్ వర్ధంతి వేడుకలను కాంగ్రెస్ నాయకులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదివాసి ఉద్యమకారుడు కొమరం భీమ్ చిత్రపటానికి వారు పూలమాలవేసి నివాళులర్పించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అయిలి ప్రసాద్, మాజీ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎరుకల ప్రవీణ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అజీమ్ ఖాన్, మందపు మధు, బీసీ సెల్ మండల అధ్యక్షుడు ఆయిలి శ్రీనివాస్ లు మాట్లాడుతూ... దేశంలో ఉన్నటువంటి ఆదివాసుల హక్కుల కోసం వారి స్వేచ్ఛ స్వతంత్రాల కోసం ఆనాడు నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా, దౌర్జన్యంగా ఎదిరించి ఆదివాసుల హక్కుల కోసం కొమరం భీం పోరాటం చేయడం జరిగిందని అన్నారు. ప్రతి మహనీయుల చరిత్ర మా అందరికి తెలుసు మా కాంగ్రెస్ పార్టీ చరిత్ర తెలుసుకుంటే కాంగ్రెస్ పార్టీకి ఎంతో పెద్ద చరిత్ర ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టి యు సి నాయకులు పేరవేన లింగయ్య, ఎస్సీ సెల్ మంథని డివిజన్ అధ్యక్షుడు మంథని సత్యం, మాజీ సర్పంచ్ దొరగొర్ల శ్రీనివాస్, నాయకులు పుట్ట సుధాకర్, కొఠారి బాపు, పెండ్లి ప్రభాకర్ రెడ్డి, మంథని సమ్మయ్య, సోషల్ మీడియా ఇన్చార్జి ఆరెల్లి కిరణ్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



# గుంజపడుగులో ఉచిత వైద్య శిబిరం




**రామగిరి, అక్టోబర్ 07(ది క్రైమ్ న్యూస్):-** కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో మంగళవారం పెద్దపల్లి జిల్లా మంథని మండలం గుంజపడుగు గ్రామంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 150 మందికి ఆసుపత్రి వైద్యులు వైద్య పరీక్షలు చేశారు. అవసరమైన వారికి షుగర్, బీపీ, ఈసీజీ పరీక్షలు చేపట్టి రోగనిర్ధారణ చేశారు. ఈ సందర్భంగా మెడికవర్ ఆసుపత్రి సెంటర్ హెడ్ గుర్రం కిరణ్ మాట్లాడుతూ... గుంజ పడుగు గ్రామ ప్రజలకు సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతోనే ఈ ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మెడికవర్ ఆసుపత్రిలో పండుగలు, సెలవులతో సంబంధం లేకుండా 24 గంటల పాటు అన్ని రకాల సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందుబాటులో ఉంటాయని వెల్లడించారు. ఈ శిబిరంలో గుంజపడుగు మాజీ సర్పంచ్ కుంట రాజు, మెడికవర్ మార్కెటింగ్ మేనేజర్ కోట కరుణాకర్, బొంగోని హరీష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల విధులు కట్టుదిట్టంగా నిర్వహించాలి

◆ ఎన్నికల విధుల పట్ల సంపూర్ణ అవగాహన కలిగించేలా శిక్షణ కార్యక్రమాలు ◆ నామినేషన్ల స్వీకరణకు మండలాల్లో పటిష్ట ఏర్పాట్లు

◆ స్థానిక సంస్థల ఎన్నికల రిటర్నింగ్ అధికారులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష





**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** నిబంధనల ప్రకారం ఎన్నికల విధులు కట్టుదిట్టంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో స్థానిక సంస్థల ఎన్నికల రిటర్నింగ్ అధికారులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల సంబంధించి నామినేషన్ స్వీకరణ కు మండల కేంద్రాల్లో అవసరమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఎంపిడిఓ కార్యాలయ ఆవరణలో అవసరమైన మేర కౌంటర్ లు ఏర్పాటు చేసి సంబంధిత ఎంపిటిసి స్థానాలకు నామినేషన్లు స్వీకరించాలని అన్నారు.మండల ప్రత్యేక అధికారులు, తహసిల్దార్లు ఎన్నికల నిర్వహణలో సంపూర్ణ మద్దతు ఎంపీడీఓ, ఎంపీఓలకు అందించాలని అన్నారు.ప్రతి మండలం ఎన్నికల నిర్వహణకు ప్రత్యేక కార్యాచరణ సిద్ధం చేసుకోవాలని అన్నారు. ఎన్నికల ప్రశాంతంగా నిర్వహించేందుకు అవసరమైన మేర అధికారులు నియామకం పూర్తి చేయాలని అన్నారు.ఎన్నికల విధుల పట్ల అధికారులు సంపూర్ణ అవగాహన కలిగి ఉండేలా పటిష్ట శిక్షణ అందించాలని అన్నారు. నామినేషన్ల పరిశీలన, ఉప సంహరణ తర్వాత పోటీ అభ్యర్థుల ప్రకటన, వారికి గుర్తుల కేటాయింపు తదితర అంశాల పై పూర్తి శిక్షణ అందించాలని అన్నారు.మండలాలో ఎన్నికల నిర్వహణకు అవసరమైన సంపూర్ణ సామాగ్రి అందించడం జరుగుతుందని అన్నారు. ఎన్నికల విధులు నిర్వహించే అధికారులకు అందరికీ పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. సర్వీస్ ఓటర్లకు, పీడి యాక్ట్ కింద అరెస్టైన వారికి, ఎన్నికల విధులు నిర్వహించే వారికి పోస్టల్ బ్యాలెట్ జారీ చేయడం జరుగుతుందని, మన ఓటర్ జాబితా పరిధిలో పోస్టల్ బ్యాలెట్ జారీ చేయాల్సిన వారి పేర్లు రౌండాఫ్ చేసుకోవాలని అన్నారు.పోస్టల్ బ్యాలెట్ ఓటర్ల వివరాలు, ఓటర్ జాబితా వివరాలు సంబంధిత పోటీ చేసే అభ్యర్థులకు సమాచారం అందించాలని అన్నారు. నామినేషన్ కేంద్రాల 100 మీటర్ల పరిధిలో ఎటువంటి ర్యాలీ , ప్రచారాలు అనుమతి లేవని, అభ్యర్థి తో పాటు 3 మాత్రమే అనుమతించడం జరుగుతుందని అన్నారు.ఎన్నికల ప్రచార నిమిత్తం ర్యాలీ, సమావేశాల నిర్వహణకు ముందస్తు అనుమతి తీసుకోవాలని, ఉదయం 6 నుంచి రాత్రి 10 గంటల వరకు ప్రచారానికి అనుమతి మంజూరు చేయాలని, సౌండ్ సెట్, వాహనానికి ప్రత్యేకంగా అనుమతి తీసుకోవాలని, ఎక్కడ కూడా పోటీదారులకు ఒకే రూట్ లో సమావేశాలు ర్యాలీలో నిర్వహణకు అనుమతి జారీ చేయవద్దని అన్నారు. ఎన్నికల్లో ప్రలోభాలకు గురి చేసేందుకు అక్రమంగా నగదు మద్యం తరలిస్తే పట్టుకుని సీజ్ చేయడం జరుగుతుందని అన్నారు. ఎన్నికల ఓట్ల కోసం కుల,మత విద్వేశాలు రెచ్చగొట్టకుండా జాగ్రత్తలు వహించాలని అన్నారు. అధికారులు ఎన్నికల విధులను తమకు కేటాయించిన బుక్ లెట్ లోని నిబంధనల ప్రకారం పటిష్టంగా నిర్వహించాలని అన్నారు. ఎన్నికల నిబంధనలపై అధికారులు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ సమావేశంలో జడ్పీ సీఈఓ నరేందర్, డిపిఓ వీర బుచ్చయ్య,పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బెస్ట్ అవైలబుల్స్ స్కూల్స్ బిల్లులను చెల్లించకపోతే ఆందోళన తప్పదు

◆ ఫీజులు విడుదల చేయకపోతే చదువులు కొనసాగేదెలా ◆ పేద విద్యార్థులపై వివక్ష చూపిన ప్రభుత్వాలు మునగడ సాధించలేదు ◆ ఏఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి రేణుకుంట్ల ప్రీతం

**గోదావరి ఖని టౌన్ (ది క్రైమ్ న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ విద్యార్థులకు బిల్లులు చెల్లించకుండా విద్యార్థులను విద్యకు దూరం చేస్తూ వారిపట్ల వివక్షత చూపుతుందని ఏఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి రేణుకుంట్ల ప్రీతం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి రేణుకుంట్ల ప్రీతం మాట్లాడుతూ గత 35 సంవత్సరాలుగా రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ పేద విద్యార్థులకు బెస్ట్ అవైలబుల్ స్కూల్ ద్వారా నాణ్యమైన విద్యను అందించేందుకు కృషి చేస్తున్నది. కానీ గత మూడు సంవత్సరాలుగా ప్రభుత్వం విద్యార్థులకు అందించాల్సిన రీయంబర్స్మెంట్ బకాయిలను చెల్లించకపోవడంతో రాష్ట్రవ్యాప్తంగా మూసివేతకు సిద్ధపడుతున్నాయని అన్నారు. సుమారుగా రాష్ట్రవ్యాప్తంగా 200, బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ ఉన్నాయని ఆ స్కూల్స్లో సోషల్ వెల్ఫేర్ విద్యార్థులు ఒకటవ తరగతి నుంచి పదవ తరగతి వరకు 23,000 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారన్నారు. ట్రైబల్ వెల్ఫేర్ విద్యార్థులు మూడవ తరగతి నుండి పదవ తరగతి వరకు 7000 మంది విద్యార్థుల విద్యను అభ్యసిస్తుంటే కనీసం రాష్ట్ర ప్రభుత్వం 2023 - 24 - 25 - 26, విద్యా సంవత్సరం గాను సుమారుగా 180 కోట్లు బకాయిలు పెండింగ్ ఉండడంతో ప్రభుత్వం రియంబర్స్మెంట్ విడుదల చేయకపోవడంతో బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ యాజమాన్యాలు ప్రభుత్వం ఫీజులు చెల్లించే వరకు విద్యార్థులను పాఠశాలలకు రావద్దని హుకుం జారీ చేశాయని దీనితో విద్యార్థులు ఆందోళన చెందుతున్నారన్నారు. ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలకు నిధులు ఉంటాయి గాని ఎస్సీ, ఎస్టీ పేద విద్యార్థులు చదువుకునే బెస్ట్ అవైలబుల్స్ స్కూల్ కి నిధులు ఇవ్వడానికి ప్రభుత్వం దగ్గర ఖజానా లేదని చెప్పడంలో ఆంతర్యం ఏమిటని ఆయన ప్రశ్నించారు. రాష్ట్రవ్యాప్తంగా పేద విద్యార్థులు బెస్ట్ అవైలబుల్ ద్వారా ప్రతి ఏటా 3,500 మంది పేద విద్యార్థులకు విద్యను అందిస్తున్నారన్నారు ప్రభుత్వం పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించే విధంగా కృషి చేస్తున్న ఆశించిన ఫలితాలు రావట్లేదన్నారు తక్షణమే రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న రియంబర్స్మెంట్ని తక్షణమే విడుదల చేయకపోతే



ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలని ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు.

# జల్ జంగిల్ జమీన్‌కు ప్రతీక కొమురంభీం...

◆ ఆదివాసీల హక్కుల కోసం పోరాడిన గొప్ప మహనీయుడు ◆ మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్





**రామగిరి, అక్టోబర్ 07(ది క్రైమ్ న్యూస్):-** ఆదివాసీలపై నిజాం నవాబు సాగించిన దోపిడీ, దౌర్జన్యాలను ప్రశ్నిస్తూ వీరోచితంగా పోరాడి ప్రాణాలర్పించిన కొమురం భీమ్ 'జల్-జంగిల్-జమీన్' నినాదానికి ప్రతీకగా నిలిచిపోయాడని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. మహాముత్తారం మండల కేంద్రంలోని ప్రధాన కూడలిలో కొమురంభీం వర్ధంతి సందర్భంగా కొమురంభీం విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆదిలాబాద్ జిల్లా ఆసిఫాబాద్ తాలూకాలోని సంకేపల్లి గ్రామంలో 1901లో గోండు కుటుంబంలో జన్మించిన కొమురంభీం తెలంగాణ విముక్తి కోసం అసఫ్ జహి రాజవాసానికి వ్యతిరేకంగా పోరాటం చేసిన గిరిజ నోద్యమ నాయకుడిగా పేరు తెచ్చు కున్నారని అన్నారు. కొండ కోనల్లో, ప్రకృతితో సహ జీవనం సాగించే ఆదివాసీ ప్రజలకు అడవిపై హక్కు సామాజిక న్యాయంలో భాగమని నినదిస్తూ, 1928 నుంచి 1940 వరకూ రణభేరి మోగించిన కొమరం భీమ్ నైజాం సర్కార్ గుండెల్లో సింహ స్వప్నమయ్యాడని ఆయన పోరాటస్ఫూర్తి ఆదర్శమని అన్నారు.

## క్రీడల్లో గెలుపోటములు సహజం: ఎస్వోటుజీఎం, రామ్మోహన్



**రామగిరి, అక్టోబర్ 07(ది క్రైమ్ న్యూస్):-** క్రీడల్లో గెలుపోటములు సహజమని, వాటిని సమానంగా స్వీకరించాలని ఎస్వోటుజీఎం ఎం.రామ్మోహన్ అన్నారు.రామగుండం-త్రీ, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలోని వర్క్ పీపుల్ స్పోర్ట్స్ గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణం నందు ఓసీ-వన్, ఓసీ-టు, ఏ.ఎల్.పి క్రీడాకారుల మధ్య ఇంటర్ డిపార్టుమెంటల్ స్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలను నిర్వహించారు.ఈ పోటీలను ఎస్వోటుజీఎం ఎం. రామ్మోహన్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థ ఉద్యోగుల కోసం నిర్వహిస్తున్నటువంటి సంక్షేమ కార్యక్రమాల్లో భాగంగా ప్రతి సంవత్సరం వివిధ క్రీడలలో పోటీలను నిర్వహిస్తుందన్నారు. కావున నిత్యం ఉద్యోగులు సాధన చేస్తూ, నైపుణ్యం సాధిస్తూ ముందుకెళ్లాలన్నారు. అంతేకాకుండా రీజినల్ స్థాయి, కంపెనీ స్థాయి, కోల్ ఇండియా స్థాయిలలో నిర్వహించు పోటీలలో నైపుణ్యాన్ని ప్రదర్శించి మన ఏరియా పేరు నిలబెట్టాలని కోరారు. క్రీడల్లో గెలుపోటములు సహజమని, వాటిని సమానంగా స్వీకరించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు కే.వీ.ఎన్.రెడ్డి, కోట రవీందర్ రెడ్డి, పర్సనల్ విభాగ అధిపతి బి.సుదర్శనం, గౌరవ కార్యదర్శి సాయి స్వరూప్, ఇతర నిర్వాహకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# మహిళలకు అందుబాటులో మహిళా బ్లూ కోడ్ సిబ్బంది

- ఎస్ఐ కదిరె శ్రీకాంత్ గౌడ్



**తిమ్మాపూర్, అక్టోబర్ 7(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలకేంద్రంలోని పోలీస్ స్టేషన్లో జిల్లా పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం సూచనల మేరకు మహిళా బ్లూ కోడ్ సిబ్బందిని ఏర్పాటు చేసినట్లు ఎస్ఐ కదిరె శ్రీకాంత్ గౌడ్ తెలిపారు.ఈ సందర్భంగా మంగళవారం సుభాష్ నగర్ లోని మహిళలకు మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలపై, సైబర్ నేరాలపై మహిళా బ్లూ కోడ్ సిబ్బందితో అవగాహన కల్పించినట్లు ఎస్ఐ తెలిపారు.

# నరకకూపంగా రహదారి..... తీవ్ర ఇబ్బందుల్లో ప్రజలు





**మానకొండూర్, అక్టోబర్ 7(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలకేంద్రంలోని పల్లెమీద వద్ద కరీంనగర్ - వరంగల్ జాతీయ రహదారి గుంతలు ఏర్పడి వాహనదారులకు ఇబ్బందికరంగా మారింది.లారీలు, ఆర్టీసీ బస్సులు గుంతలను తప్పిస్తూ పక్కనుండి అతివేగంగా వెళ్తుండగా ఎదురుగా వచ్చే చిన్న వాహనదారులు, పాదాచారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు."పనిమంతుడు పందిరేత్తే కుక్క తోక తలిగి కూలిందన్నట్టు"... నాణ్యత లేని పనుల పుణ్యమాని కోట్లాది రూపాయల ప్రజాధనంతో రోడ్లు నిర్మించినప్పటికీ, అవి కొద్దిరోజులకే గుంతలు ఏర్పడి నరకకూపాలుగా మారి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని,స్థానిక ఎమ్మెల్యేతో పాటు రాష్ట్ర మంత్రులు,జిల్లా అధికారులు సైతం విధి నిర్వహణలో తమ వాహనాల ద్వారా ఈ దారి గుండా వెళ్తున్నా దారిని గుర్తించి ఎందుకు మరమ్మతులు చేయించడం లేదో అర్థం కావడంలేదంటూ వాహనదారులు వాపోతున్నారు. ఇప్పటికైనా సంభందిత అధికారులు తక్షణమే స్పందించి దారికి మరమ్మత్తులు చేసి తమ ఇబ్బందులు తొలగించాలంటూ వాహనదారులు, స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# శాంతి భద్రతలకు భంగం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవు

- ముత్తారం ఎస్సై ఎన్.రవికుమార్



**ముత్తారం.అక్టోబర్.07.(ది క్రైమ్ న్యూస్):** ముత్తారం మండలంలోని పోతారం గ్రామంలో మంగళవారం ఎస్సై రవికుమార్ ప్రజలకు ఎన్నికల దృష్ట్యా వాటి నిబంధనలను వివరించారు.జరగబోయే స్థానిక ఎన్నికల నేపథ్యంలో గ్రామస్తులు ఎలాంటి గొడవలు పెట్టుకోకూడదని,శాంతి భద్రతలకు భంగం వాటిల్లకుండా గొడవలకు దూరంగా ఉండాలని,అందరూ కలిసి మెలిసి ఉండాలని ఎన్నికల నియమ నిబంధనలు పాటించాలని గ్రామ ప్రజలందరూ సహకరించాలని అన్నారు.శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే వారిపై కఠిన చర్యలు తప్పవని ఎస్సై రవికుమార్ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది శ్రావణ్ రెడ్డి,సుమంత్ రెడ్డి,రాజు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఓడేడులో ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు



**ముత్తారం.అక్టోబర్.08.(ది క్రైమ్ న్యూస్):** ముత్తారం మండలంలోని ఓడేడు గ్రామంలో బోయ సంఘం ఆధ్వర్యంలో వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వాల్మీకి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ వేడుకలలో సంఘం నాయకులు సారయ్య, మల్లయ్య, సదానందం, నాగరాజు, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పోతుపెద్ది కిషన్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ అల్లాడి యాదగిరిరావు, మాజీ సర్పంచ్ ఇల్లందుల అశోక్, సత్యనారాయణ, రాములు, తదితరులు పాల్గొన్నారు.

## జమ్మికుంట జడ్పిటిసిగా అవకాశం కల్పించండి..

- కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ప్రణవ్‌ను కలిసి టికెట్ కేటాయించాలని కోరిన కోరే నవ్య శ్రీ- కోరే రాజ్ కుమార్ దంపతులు..





**జమ్మికుంట అక్టోబర్ 7 (ది క్రైమ్ న్యూస్):** రంగంపల్లి జగ్గయ్యపల్లి గ్రామంలో అందరికీ ఆత్మీయుడు కోరే రాజ్ కుమార్ గతంలో వరంగల్ వేయి స్తంభాల గుడి గుడి చైర్మన్ చేశారు. మొదటినుండి కాంగ్రెస్ వాది ఇప్పుడు జమ్మికుంట జడ్పిటిసి మహిళా కావడంతో తన సతీమణి కోరే నవ్య శ్రీ కొరకు కాంగ్రెస్ పార్టీ నుండి టికెట్ ఆశిస్తున్నాడు. కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ప్రణవ్ బాబు ను మర్యాదపూర్వకంగా కలిసి వారి కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసే కల్పించాలని కోరారు.

## పల్లె నుదుటిపై సింగిడి సింధూరం

- ప్రకృతి గీసిన చిత్రం - కనువిందు చేసిన ఇంద్రధనస్సు
- ఇటు ఆహ్లాదం.. అటు అనుమానం



**(ది క్రైమ్ న్యూస్) బ్యూరో:** పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం గూడెం గ్రామంలో పచ్చని పొలాలపై ఆకాశంలో ఏర్పడిన రంగుల సింగిడి కనువిందు చేసింది. మంగళవారం సాయంత్రం ఐదు గంటలకు చిరుజల్లు కురిసిన తర్వాత పచ్చని పల్లె నుదుటిపై సింధూరం దిద్దినట్టు అర్థ వృత్తాకారంలో ఏర్పడ్డ ఇంద్రధనస్సును గ్రామస్తులు ఆసక్తిగా తిలకించారు. కొందరు ఈ అద్భుత దృశ్యాన్ని తమ సెల్ ఫోన్లలో బంధించారు. మొన్నటిదాకా బతుకమ్మ సంబరాల్లో పూల సింగిడి కనిపించిన తర్వాత నేడు ఆకాశంలో మరో సింగిడి కనిపించడం ఆనందంగా ఉందని గ్రామస్తులు తెలిపారు. అయితే కొందరు పెద్దలు మాత్రం సింగిడి పై పలు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేశారు. ఇంతటితో వర్షాకాలం ముగిసినట్టే అని కొందరు అంటే.... కాదు కాదు రాబోయే రోజుల్లో భారీ వర్షాలకు సూచన అంటూ కొందరు చెప్పడం గమనార్హం. ఏది ఏమైనా సప్త వర్ణాల ఇంద్రధనస్సు కనువిందు చేయడంతో పాటు అనుమానాలను రేకెత్తించింది. ప్రస్తుతం గ్రామంలో అక్కడక్కడ పత్తి ఏరడం మొదలైంది. మరికొద్ది రోజుల్లో వరి పొలాలన్నీ కోతకు వచ్చే తరుణంలో... ఇలా నింగిలో సింగిడి ఆవిష్కరణతో పలువురు రైతులు చేతికి అందిన పంటలపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## ముదిరాజ్ రాష్ట్ర నాయకత్వం ఆదేశిస్తే జెడ్పీటిసిగా పోటీ చేస్తా ..

- కాంగ్రెస్ జిల్లా ఫిషర్మెన్ చైర్మన్ బండి మల్లేష్



**ఇల్లందకుంట అక్టోబర్ 7 (ది క్రైమ్ న్యూస్):** ముదిరాజ్ రాష్ట్ర నాయకత్వం ఆదేశిస్తే ఇల్లందకుంట జెడ్పిటిసి గా పోటీ చేస్తానని కాంగ్రెస్ జిల్లా ఫిషర్మెన్ చైర్మన్ బండి మల్లేష్ అన్నారు. ఈ సందర్భంగా బండి మల్లేష్ మీడియాతో మాట్లాడుతూ గత పది సంవత్సరాల నుండి ముదిరాజ్ లు ఎదుర్కొంటున్న సమస్యలపై కాంగ్రెస్ పార్టీ పక్షాన పోరాటం చేస్తూ ఉన్నానని, గతంలో అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ ఎంత ఇబ్బందులకు గురిచేసిన కానీ పార్టీ కండువా మార్చకుండా మొదటి నుండి కాంగ్రెస్ పార్టీ ని మండలంలో బలోపేతం చేయడంలో నా వంతు కృషి చేశానని, మండలంలోని అన్ని గ్రామాల ముదిరాజ్ లను ఏకం చేసి అన్ని మండల కమిటీలు, గ్రామ కమిటీలను వేసి పార్టీ పటిష్టతకు కృషి చేస్తున్నానని ఆయన తెలిపారు. మండల కేంద్రంలోని అన్ని గ్రామాల్లో కాంగ్రెస్ ఫిషర్మెన్ కమిటీలను గడిచిన రెండు సంవత్సరాల కాలంలో గ్రామస్థాయిలో తీసుకెళ్లి ఫిషర్ మెన్ కమిటీలను బలోపేతం చేశానని రాష్ట్ర నాయకత్వం జడ్పిటిసి అభ్యర్థిగా పోటీ చేయాలని అవకాశం కల్పిస్తే పోటీ చేసి అధిక మెజార్టీతో గెలిచి రాష్ట్ర కమిటీకి బహుమతిగా అందిస్తానని ఆయన అన్నారు.

## ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు..



**జమ్మికుంట అక్టోబర్ 7 (ది క్రైమ్ న్యూస్):** ఎందరో మహనీయులు జన్మించిన పుణ్యభూమి భారత దేశమని, మహనీయుల జీవిత చరిత్రలను తెలుసుకోవడం ద్వారా స్ఫూర్తిని పొంది, వారి మార్గంలో పయనించడం ద్వారా అనుకున్న లక్ష్యాలను సునాయాసంగా సాధించ గలుగుతామని మునిసిపల్ కమీషనర్ మహమ్మద్ ఆయజ్ అన్నారు. మంగళవారం మునిసిపల్ కమీషనర్ మహమ్మద్ ఆయజ్ అధ్యక్షతన వాల్మీకి జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కమీషనర్ అయాజ్ మాట్లాడుతూ వాల్మీకి గొప్ప రచయిత అని, అతను ఒకప్పుడు దొంగ నుండి, రచయితగా మారిన గొప్ప వాడని, అయన అడుగుజాడల్లో నేటి యువత నడవాలని అయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, జే.ఏ.వో రాజశేకర్ రెడ్డి, టిపిబివో దీపిక, సీనియర్ అసిస్టెంట్ వాణి, భాస్కర్, శ్రీనివాస్ , సానిటరి ఇన్స్పెక్టర్ మహేష్, సదానందం, వార్డు ఆఫీసర్లు లతో పాటు పలువురు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 7(ది క్రైమ్ న్యూస్):-** శ్రీ మహర్షి వాల్మీకి జయంతిని పురస్కరించుకొని, మంగళవారం మహబూబాబాద్ జిల్లా పోలీసు కార్యాలయంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. మహబూబాబాద్ జిల్లా పోలీసు ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఆదేశాల మేరకు ఏ.ఆర్ డిఎస్పీ శ్రీనివాస్, డి.సి.ఆర్.బి డిఎస్పీ గంద్రతి మోహన్, కేసముద్రం సీఐ సత్యనారాయణ, సీఐ శంకర్ నాయక్ ఆర్.ఐలు భాస్కర్, సోములు, నాగేశ్వర్రావు,అధికారులు పాల్గొని, మహర్షి వాల్మీకి చిత్రపటానికి పూలమాల వేసి ప్రత్యేక నివాళులర్పించారు.

# దళితులపై వివక్షతను సహించేది లేదు

◆ దళిత జాతికి జరిగిన అవమానాలను తీవ్రంగా ఖండిస్తున్న.. ◆ దాడులు వ్యాఖ్యలు చేసినా వారు బేషరతుగా క్షమాపణలు చెప్పాలి.. ◆ మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్...

**ఎండపల్లి, అక్టోబర్ 07(ది క్రైమ్ న్యూస్ ):** మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ దళితులపై జరుగుతున్న వివక్షను తీవ్రంగా ఖండించారు. దళితులు ఏ స్థాయిలో ఉన్న వివక్ష తప్పడం లేదని అన్నారు. దళితులు సమాజంలో ఏ స్థాయికి ఎదిగినా కూడా వారికి తక్కువగానే చూస్తున్నారని పేర్కొన్నారు. ప్రపంచ మేధావి, భారత దేశానికి రాజ్యాంగాన్ని అందించిన డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ కాలం నుంచి ఇప్పటిదాకా దళితులపై వివక్షత కొనసాగుతూనే ఉందని ఆయన విచారం వ్యక్తం చేశారు. సమాజంలో కులవివక్ష అంతరించడానికి ఆర్థిక, సామాజిక సమానత్వం అవసరం ఉందన్నారు. దళితులు ప్రభుత్వాలు, ఉద్యోగవర్గాలు, ఉన్నతాధికారులు, జాతీయ స్థాయిలో పనిచేస్తున్న అనేక మంది మేధావులపై కూడా వివక్ష



కనిపించడం బాధాకరమని పేర్కొన్నారు. బహుజన వాదం పేరుతో బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాలు తమ హక్కుల కోసం ఏకతాటిపైకి పోరాటం చేస్తున్నారని గుర్తు చేశారు. సుప్రీం కోర్ట్ చీఫ్ జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయ్‌పై జరిగిన దాడి, రాష్ట్ర దళిత మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలు దళిత జాతికి జరిగిన అవమానాలుగా భావిస్తున్నట్లు మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ తెలిపారు. ఇలాంటి వ్యాఖ్యలు, దాడులపై వెంటనే బేషరతుగా క్షమాపణలు చెప్పాలని, వాటిని ఏ సభ్యసమాజం కూడా సమర్థించలేదని మాజీ మంత్రి కొప్పుల ఆగ్రహం వ్యక్తం చేశారు. దళితులపై కొనసాగుతున్న అసమానతలు తక్షణమే ఆగి, సమానత్వ భావన పెంపొందే సమాజం ఏర్పడాలని ఆయన పిలుపునిచ్చారు.

# సైబర్ నేరాలపై అవగాహనా కలిగి ఉండాలి

◆ డిపాజిటర్ ఎడ్యుకేషన్ పై అవగాహన.. ◆ సి ఎఫ్ ఎల్ కౌన్సిలర్ బూరగడ్డ కృష్ణ...

**ఎండపల్లి, అక్టోబర్ 07(ది క్రైమ్ న్యూస్):** బుగ్గరం సి ఎఫ్ ఎల్ డిపాజిటర్ అవగాహన కార్యక్రమని జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల కేంద్రంలో ఆర్ బి ఐ, యు బి ఐ, వి ఐ డి ఎస్ ఆర్థిక అక్షరాస్యత కేంద్రం (సి ఎఫ్ ఎల్, వి ఐ డి ఎస్) ఆధ్వర్యంలో డిపాజిటర్ ఎడ్యుకేషన్, అవేర్‌నెస్ పై సి ఎఫ్ ఎల్ కౌన్సిలర్ బూరగడ్డ కృష్ణ ఆధ్వర్యంలో మంగళవారం అవగాహనా కార్యక్రమం నిర్వహించారు.కౌన్సిలర్ కృష్ణ మాట్లాడుతూ... ఆర్థిక అవగాహన, బ్యాంక్ సేవలు, సైబర్ క్రైమ్,పొదుపు, ఇన్సూరెన్స్ లు అయిన సోషల్ సెక్యూరిటీ పథకాలు, నామిని యొక్క ప్రాముఖ్యత గురించి వివరించారు. డిపాజిటర్ ఎడ్యుకేషన్ అండ్ అవేర్‌నెస్ ఫండ్ వంటి సేవలలో బ్యాంక్‌లలో క్లెయిమ్ చేయని పాత ఖాతాలు, అనగా ఎఫ్ డి లు, ఆర్ డి లు ఎస్ బి ఖాతాలలో 10సంవత్సరాలు గా ఉపయోగించకుండా ఉన్న డబ్బులు 10సంవత్సరాలు తర్వాత ఆర్ బి ఐ డీఫ్ ఫండ్‌లోకి వెళ్తాయని తెలిపారు. ఇలా ఇన్సూరెన్స్ డబ్బులు,ఐ ఆర్ డి ఏ ఐ వద్ద స్టాక్స్, ఎం ఎఫ్, ఈక్విటీ వంటివి ఎస్ ఈ బి ఐ లో పేంక్షన్ కి సంబంధించిన వి పి ఎఫ్ ఆర్ డి ఏ వద్ద బ్యాంక్స్ వి ఆర్ బి ఐ వద్ద వివిధ సంస్థల వద్ద మొత్తం రూ.1.84లక్షల కోట్లు ప్రజల డబ్బులు ఉన్నట్లు తెలిపారు. సరైన ప్రాసెస్ ద్వారా ఈ డబ్బును తిరిగి మన ఖాతాల్లోకి తీసుకోవచ్చునని పేర్కొన్నారు. ప్రతి పాత అకౌంట్ ఒకసారి చెక్



చేయించుకోవడం చాలా ముఖ్యమని అన్నారు. మన జగిత్యాల జిల్లాలో ఇలాంటివి 36కోట్లు ఉన్నట్లు ఎల్ డి ఎం రాంకుమార్ తెలిపారు. మీ ఖాతాలను యాక్టివ్‌గా ఉంచాలని, పాత డిపాజిట్లను గుర్తించాలని అన్నారు. డబ్బు బ్యాంకుల్లో చలనం కలిగితేనే వ్యాపారాలు, ఉద్యోగాలు, అభివృద్ధిలోకి వస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం తులసీమత, సీసీ లు, మహిళా సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి గ్రామంలో గులాబీ జెండా ఎగరాలి

◆ ఆరు గ్యారంటీలు అమలుపై స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకులను నిలదీయాలి ◆ స్థానికంలో ఓటుతో కాంగ్రెస్‌కు బుద్ధిచెప్పాలి ◆ మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఆదేశాల మేరకు ◆ గడపగడపకు"కాంగ్రెస్ బాకీ కార్డు"అందజేస్తున్న బిఆర్ఎస్ నాయకులు ◆ కమాన్ పూర్ మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు





**రామగిరి, అక్టోబర్ 07(ది క్రైమ్ న్యూస్):-** కమాన్ పూర్ మండలం గుండారం, కమాన్ పూర్, జూలపల్లి, పెంచికల్ పేట్, సిద్ధిపల్లె గ్రామాల్లో మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ గారి ఆదేశాల మేరకు మంగళవారం " కాంగ్రెస్ బాకీ కార్డులు " కమాన్ పూర్ మండల బిఆర్ఎస్ పార్టీ మండలశాఖ ఆధ్వర్యంలో గడపగడపకు పంపిణి చేసారు.అనంతరం బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ.. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకులు వస్తే అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీ ఇచ్చి గద్దెనెక్కిన తరువాత అమలు చెయ్యలేదో కాంగ్రెస్ నాయకులను నిలదీయ్యాలని అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్కు ఓటుతో బుద్ధి చెప్పాలని అన్నారు. ఎన్నికలకు ముందు ఆరు గ్యారంటీలు, 420 హామీలని ఇచ్చి అధికారంలోకి వచ్చి తెలంగాణ ప్రజానీకాన్ని మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని "కాంగ్రెస్ బాకీ కార్డు"తో ఇంటింటికీ ప్రచారం చేసి ప్రజలకు గుర్తు చేసి రాబోయే స్థానిక ఎన్నికల్లో సత్తా చాటుతామని అన్నారు. ప్రతి గ్రామంలో గులాబీ జెండా ఎగురవేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కమాన్ పూర్ మండల బిఆర్ఎస్ పార్టీ మాజీ ప్రజాప్రతినిధులు, మండల నాయకులు, కార్యకర్తలు పలువురు పాల్గొన్నారు.

# ఎన్నికల్లో పోటీ చేయు అభ్యర్థులు అనుమతులు పొందాలి

◆ అదనపు కలెక్టర్ విజయలక్ష్మి

**భూపాలపల్లి, అక్టోబర్ -7:(ది క్రైమ్ న్యూస్):** ఎంపిటిసి, జడ్పిటిసి మరియు సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేయు అభ్యర్థులు చేయు ప్రచార ఖర్చులను పక్కాగా నమోదు చేయడం జరుగుతుందని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి తెలిపారు. మంగళవారం ఐడిఓసి కార్యాలయ మిని సమావేశపు హాలులో స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి ప్రచార ఖర్చులకు సంబంధించి రేట్ చార్ట్ నిర్దేశించు అంశంపై డిపిఓ, ఆడిట్ అధికారులు, రిజిస్టర్డ్ రాజకీయ పార్టీలు, ప్రింటర్స్ అండ్ పబ్లిషర్స్, ఫ్లెక్సీల యజమానులతో సమావేశం నిర్వహించారు. ఎంపిటిసి జడ్పిటిసి మరియు గ్రామ పంచాయతీలు, ఎన్నికల ప్రచారానికి సంబంధించిన ఖర్చులను పర్యవేక్షించడానికి రేట్ చార్ట్



రూపొందించినట్లు తెలిపారు. ఈ రేట్ చార్ట్ ప్రకారం, ప్రతీ ప్రచార సామాగ్రి, ఫ్లెక్సీ, పోస్టర్, ప్రచార వాహనాల అద్దె, ప్రకటనలు మరియు ఇతర ప్రచార ఖర్చులు స్థానిక రేట్ల ఆధారంగా అభ్యర్థులు ఖర్చులో జమచేయ బడతాయని తెలిపారు. ఎన్నికల్లో పోటీ చేయు అభ్యర్థులు అనుమతులు పొందాల్సి ఉంటుందని తెలిపారు. అభ్యర్థులు మరియు పార్టీలు ఎన్నికల ప్రక్రియకు సహకరించి, సమయానికి అనుమతులు తీసుకోవాలని ఆమె సూచించారు. ఈ సమావేశంలో ఆడిట్ అధికారి మానస, డిపిఓ శ్రీలత, డిపిఆర్ఓ శ్రీనివాస్, అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు, ప్రింటర్స్ అండ్ పబ్లిషర్స్, ఫ్లెక్సీ ప్రింటింగ్ యజమానులు తదితరులు పాల్గొన్నారు.

# ధర్మపురిలో చాగంటి కోటేశ్వరరావు ప్రవచన ఏర్పాట్లు

## - పరిశీలించిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్





**ధర్మపురి, అక్టోబర్ 7, (ది క్రైమ్ న్యూస్):** ధర్మపురి శ్రీమఠం ఆవరణలో ఈ నెల 11, 12 తేదీల్లో జరగనున్న ప్రముఖ ఆధ్యాత్మిక ప్రవచనకర్త శ్రీ చాగంటి కోటేశ్వరరావు ప్రవచన కార్యక్రమ ఏర్పాట్లను రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, దివ్యాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ది మంగళవారం స్థానిక నాయకులు, అధికారులు, సిబ్బందితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి సభావేదిక, పార్కింగ్ స్థలాలు, భక్తుల వసతి వంటి ఏర్పాట్లపై సంబంధిత అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. కార్యక్రమం సాఫీగా, ఘనంగా జరిగేలా అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని మంత్రి సూచించారు. కొద్ది రోజుల క్రితం కాకినాడలోని చాగంటి కోటేశ్వరరావు నివాసానికి వెళ్లి, ధర్మపురి ప్రవచన కార్యక్రమానికి ప్రత్యేకంగా ఆహ్వానం అందజేశానని మంత్రి తెలిపారు. ఈ ఆధ్యాత్మిక సభకు ధర్మపురి నియోజకవర్గంతో పాటు ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని భక్తులు, ప్రజలు, రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీల నాయకులు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మంత్రి అడ్లూరి పిలుపునిచ్చారు. అలాగే జగద్గురు శంకరాచార్యులు ఈ నెల 19న వేములవాడ ఆలయానికి, 20న ధర్మపురి ఆలయానికి రావాల్సిందిగా స్వామివారిని ఆహ్వానించనున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ సందర్భంగా మంత్రి కుమారుడు హరిశ్వర్ కుమార్ ఆధ్వర్యంలో రూపొందించిన 'ధర్మపురి ఆలయ డాక్యుమెంటరీ' ప్రోమోను చాగంటి కోటేశ్వరరావు చేతుల మీదుగా విడుదల చేయనున్నట్లు మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు. ఈ పర్యవేక్షణ లో దేవస్థానం ఈవో సంకటాల శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, తాసిల్దార్ శ్రీనివాస్ అధికారులు నాయకులు, కార్యకర్తలు దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతి ఇంటికి కాంగ్రెస్ బాకీ కార్డులను చేర్చాలి

## ◆ బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కిషన్ రెడ్డి



**ముత్తారం.అక్టోబర్ 07.(ది క్రైమ్ న్యూస్):** ముత్తారం మండల కేంద్రంలోని శ్రీ వెంకటలక్ష్మి గార్డెన్లో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు కిషన్ రెడ్డి మాట్లాడుతూ రాబోయే స్థానిక ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ విజయకేతనం ఎగురవేయాలని మంథని నియోజకవర్గ ఇంచార్జ్ పుట్ట మధు ఆదేశాల మేరకు గ్రామ గ్రామాన ప్రజల్లోకి కాంగ్రెస్ ప్రభుత్వ బాకీ కార్డులను చేరవేయాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎంత బాకీ పడిందో నిలదీసి అడిగేందుకే బాకీ కార్డులకు రూపకల్పన బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ చేసారని తెలిపారు. నియోజకవర్గంలో పుట్ట మధు ఆదేశాలనుసారం మండల నియోజకవర్గ నుండి క్షేత్ర స్థాయి నాయకుల వరకు అందరం మండలంలోని ప్రతి ఇంటికి ఈ బాకీ కార్డులను తీసుకెళ్లాలని సూచించారు. రాబోయే పంచాయతీ, ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికల్లో ఆ పార్టీకి తగిన బుద్ధి చెప్పాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. గ్రామంలో ప్రతి ఇంటి తలుపుతట్టి, కాంగ్రెస్ బాకీల బండారాన్ని ప్రజలకు వివరించాలని స్పష్టం చేశారు. బిఆర్ఎస్ నాయకుల మీద ఎన్ని కేసులు పెట్టినా భయపడవద్దని ప్రతి ఒక్కరూ బార్డర్లో సైనికుల వలె పని చేయాలని అన్నారు. మోసపోతే గోస పడతామని పదే పదే మంథని నియోజకవర్గ బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ చెప్పారని,అదే ఇవాళ నిజం అవుతుందన్నారు. ఒకవేళ పొరపాటున కాంగ్రెస్‌కు ఓటేస్తే అసమర్థ పాలనలో రైతులు, నిరుద్యోగులు, మహిళలు, వృద్ధులు. ఇలా అన్ని వర్గాల ప్రజల పరిస్థితి దయనీయంగా మారుతాయని తెలిపారు.ఈ సమావేశంలో మాజీ ఎంపీపీలు అత్తే చంద్రమౌళి, జక్కుల ముత్తయ్య, మాజీ వైస్ ఎంపీపీ సుధాటి రవీందర్ రావు,మాజీ సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు నూనె కుమార్, మాజీ పిఏసిఎస్ వైస్ చైర్మన్ రమణారెడ్డి,



నాయకులు ఓడ్నాల రాజు, జంగ వెంకట్ రెడ్డి, పప్పు చంద్రమౌళి, అలువోజు రవీందర్, తాత బాలు, ఊట్ల శ్రీనివాస్, అంజిబాబు, నాంసాని సమ్మయ్య, చిగురు విద్యాసాగర్, పేయ్యల రవీందర్, ఓడ్నాల రవీందర్, శేరు స్వామి, నరెడ్ల రమేష్, బి మల్లేష్, ముస్కే సదానందం, దాసరి రవి, ఎర్రం రాజు, బియ్యని రాజు, రామగాల్ల రమేష్, ఏజ్జ తిరుపతి, ఎర్రం సదానందం, బల్ల రవి, ఓదెలు, మాధసి రమేష్, కండె రమేష్ తోపాటు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# కృషి ఉంటే మహర్షులవుతారు

## - జి.ఎం లు నరేంద్ర సుధాకరరావు, కొలిపాక నాగేశ్వరరావు







**రామగిరి, అక్టోబర్ 07(ది క్రైమ్న్యూస్):-** కృషి ఉంటే మహర్షులవుతారు అందుకు మహర్షి వాల్మీకి జీవితం ఆదర్శం అని రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు లు అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు సింగరేణి రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా ఆధ్వర్యంలో మహర్షి వాల్మీకి జయంతి వేడుకలను మంగళవారం జి.ఎం కార్యాలయ ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు లు ముందుగా మహర్షి వాల్మీకి చిత్రపటానికి పూలమాల వేసి నమస్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ కృషి ఉంటే దొంగ కూడ సంస్కరించబడి మహర్షిగా మారుతారని, అందుకు మహర్షి వాల్మీకి జీవితమే ఉదాహరణ అన్నారు. ప్రతి సంవత్సరం ఆశ్వయుజ శుక్ల పౌర్ణమి నాడు మహర్షి వాల్మీకి జయంతి జరుపు కుంటామన్నారు. మహర్షి వాల్మీకి మొదట్లో ఒక దొంగ అని, తదుపరి నారద మహర్షి ద్వారా రామమంత్రాన్ని ఉపదేశంగా పొంది మహర్షిగా మారాడని అన్నారు. సంస్కృతం భాషలో మూల రామాయణాన్ని 24000 శ్లోకాలు, ఏడు ఖండాలుగా రచించారన్నారు. వారి జీవితం నుండి మనిషి ఎలా పరివర్తన చెందాలో నేర్చుకోవాలన్నారు.కృషి ఉంటే మహర్షులవుతారు అందుకు మహర్షి వాల్మీకి జీవితం ఆదర్శం అని అన్నారు.ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు ఎం.రామచంద్రారెడ్డి, కోట రవీందర్ రెడ్డి, ఎస్వోటుజిఎంలు ఎం. రామ్మోహన్, బండి సత్య నారాయణ, విభాగాధిపతులు బి.వి.సత్యనారాయణ, బి.రాజేంద్రకుమార్, బి.సుదర్శనం, పి.రాజారెడ్డి, సి.జె.సురేఖ, ఆర్.రాజేశ్వరి, ఇతర విభాగాల అధిపతులు, అధికారులు, జి.ఎం కార్యాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

## కాటారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో స్ట్రాంగ్ రూములు, ఓట్ల లెక్కింపు ఏర్పాట్లు



**భూపాలపల్లి, అక్టోబర్ - 7:(ది క్రైమ్ న్యూస్):** మంగళవారం కాటారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఎంపిటిసి, జడ్పిటిసి మరియు సర్పంచ్ ఎన్నికల నేపథ్యంలో కాటారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేయనున్న స్ట్రాంగ్ రూములు మరియు ఓట్ల లెక్కింపు కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, నిష్పక్షపాతంగా జరిగేలా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. స్ట్రాంగ్ రూములు భద్రత, సీసీ కెమెరా, పోలీస్ బందోబస్తు మరియు ఎలక్ట్రానిక్ పరికరాల వినియోగంపై ఆయన ఆరా తీశారు. ఎన్నికల సమయంలో ఎటువంటి లోపాలకు అవకాశం లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచిస్తూ, లెక్కింపు రూముల్లో విద్యుత్, లైటింగ్, భద్రత వంటి అన్ని సౌకర్యాలు సక్రమంగా ఉండాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఎంపిడివోలు అన్ని పోలింగ్ కేంద్రాలను పరిశీలించి సౌకర్యాలు కల్పనపై ధ్రువీకరణ ఇవ్వాలని స్పష్టం చేశారు. దివ్యాంగులకు ర్యాంపు, మూడు చక్రాల సైకిళ్ళు అందుబాటులో ఉంచేలా శిశు సంక్షేమ అధికారి మల్లీశ్వరి నోడల్ అధికారిగా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, ఎంపిడిఓ బాబు, తహసీల్దార్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# దాసరిపల్లె రహదారిలో బీజేపీ నేతల శ్రమధానం



**రామగిరి, అక్టోబర్ 07(ది క్రైమ్ న్యూస్):-** భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ జన్మదినాన్ని పురస్కరించుకుని బీజేపీ రాష్ట్ర శాఖ పులుపు మేరకు మంగళవారం సేవా పక్వాడ్ కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కమాన్ పూర్ - జూలపల్లి గ్రామాల మధ్య గల ప్రధాన రహదారి వెంకటేశ్వర సినిమా థియేటర్ నుండి దాసరి పల్లె వెళ్లే దారిలో.. మూల మలుపు వ్యవసాయ బావి వరకు ఉన్న పిచ్చి మొక్కలను తొలగించడం జరిగింది. బిజెపి మండల శాఖ అధ్యక్షులు కొయ్యడ సతీష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు మచ్చగిరి రాము, సీనియర్ నాయకులు మట్ట శంకర్, జంగపల్లి అజయ్, మల్లారపు అరుణ్ కుమార్, పెద్దపల్లి శ్యాంసుందర్, బర్ల సదానంద0, గట్టు శ్రీనివాస్, ఆసం శ్రీనివాస్, కాసు పవన్ తదితరులు పాల్గొన్నారు.

## బ్లూ కోట్స్ విధులలో మహిళా పోలీసులు



**జమ్మికుంట అక్టోబర్ 7 (ది క్రైమ్ న్యూస్):** జమ్మికుంట పట్టణంలో బ్లూ కోట్స్ విధుల్లో మహిళా పోలీసులు కూడా పాల్గొంటారని పట్టణ సీఐ రామకృష్ణ గౌడ్ తెలిపారు. కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం ఆదేశాల మేరకు శాంతి భద్రతలను పర్యవేక్షించేందుకు ఉదయం సమయంలో వీరు విధులు నిర్వహిస్తారని తెలిపారు. ప్రజలు పోలీసు శాఖకు పూర్తిస్థాయిలో సహకరించి, శాంతియుత వాతావరణానికి దోహదపడాలని జమ్మికుంట పట్టణ సిఐ రామకృష్ణ గౌడ్ కోరారు.

# మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశా "డే"



**మానకొండూర్, అక్టోబర్ 7(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో మంగళవారం మండల వైద్యాధికారి వైద్యులు సల్మాన్ ఆద్వర్యంలో ఆశాడేను నిర్వహించారు. వివిధ వ్యాధులకు ఇచ్చే టీకాల గురించి, హై రిస్క్ గర్భిణీ స్త్రీలను గుర్తించి ఆరోగ్య కేంద్రంలో ప్రసవాలకు ప్రోత్సహించేలా ప్రత్యేక వాహనాల ద్వారా ఆశాలు వారిని ఆసుపత్రికి తరలించి ఆరోగ్య కేంద్రంలో ప్రసవాల సంఖ్యను పెంచాలని సూచించారు. గర్భిణీ సేవలు, ప్రసవానంతర సేవలు, అంగన్వాడీ కేంద్రాల్లో, పాఠశాలల్లో ఇచ్చే ఐరన్ మాత్రలు, సిరప్, విటమిన్ ఎ ద్రావణం పంపిణీ సేవలను నమోదు చేయాలని అశాలకు మండల వైద్యాధికారి మహమ్మద్ సల్మాన్ ఖాన్ తెలిపారు. కార్యక్రమంలో వైద్యురాలు సనా జవేరియా, ఆరోగ్య కేంద్ర సిహెచ్ఓ బదావత్ రాజు నాయక్, మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్లు,ఆయా గ్రామాల ఆశా కార్యకర్తలు, ఆరోగ్య కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

## మహేష్ గౌడ్‌ను సన్మానించిన మంథని సిఐ




**రామగిరి, అక్టోబర్ 07(ది క్రైమ్ న్యూస్):-** సీతంపల్లి గ్రామానికి చెందిన గంట మహేష్ గౌడ్ టిజిపిఎస్సి విడుదల చేసిన గ్రూప్ 2 ఫలితాల్లో 143 ర్యాంక్ సాధించి ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ గా సెలెక్ట్ అయిన సందర్భంగా మంగళవారం మంథని సీఐ రాజు గౌడ్ సన్మానించారు. ప్రస్తుతం సూపరింటెండింగ్ ఇంజినీర్ పెద్దపల్లి లో జూనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వర్తిస్తున్నాడు. కాగా గ్రూప్ 3 ఫలితాల్లో 21 ర్యాంకు సాధించాడు..ప్రజా సేవే ధ్యేయంగా పనిచేస్తూ శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తా అని తెలిపారు. ప్రిపరేషన్ సమయంలో మార్గదర్శి గా ఉన్న మహావాది సతీష్ కుమార్ ధన్యవాదాలు తెలిపారు.

## పద్మాకర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన మండల కాంగ్రెస్ నాయకులు



**మానకొండూర్, అక్టోబర్ 7 (ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా మానకొండూర్ మండలానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు మంగళవారం పద్మాకర్ రెడ్డిని జిల్లా కేంద్రంలో కలిసి శాలువా కప్పి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.నాయకులు సాయిరి దేవయ్య,వరహాల చారి,దుడ్డెల కుమారస్వామి పద్మాకర్ రెడ్డిని కలిసిన వారిలో ఉన్నారు.

# సమగ్ర సస్యరక్షణపై శిక్షణ



**ఇల్లందకుంట అక్టోబర్ 7 (ది క్రైమ్ న్యూస్):** అంతర్జాతీయ పత్తి దినోత్సవం సందర్భంగా కరీంనగర్ జిల్లా ఇల్లందకుంట మండల పరిధిలోని లక్ష్మాజిపల్లి గ్రామంలో హనుమాన్ టెంపుల్ దగ్గర.. డబ్ల్యూ డబ్ల్యూ ఎఫ్ నవ క్రాంతి రైతు ఉత్పత్తిదారుల సంస్థ, బీసీఐ ప్రాజెక్టు ఆధ్వర్యంలో రైతులకు, కూలీలకు నాణ్యమైన పత్తి పండించడం కోసం పత్తి పంటలో సమగ్ర సస్యరక్షణ పై శిక్షణ కార్యక్రమం మంగళవారం ఏర్పాటు చేశారు. బీసీఐ క్షేత్ర సహాయకుడు ఈరబోయిన సతీష్ మాట్లాడుతూ ..మన తాత ముత్తాతలు సేంద్రియ వ్యవసాయం చేసి మనకు చక్కటి సారవంతమైన భూమిని, వాతావరణాన్ని కలుషితం కాకుండా మనకు అందజేశారని పేర్కొన్నారు.మనం కూడా మన భూమిని భవిష్యత్తు తరాలను దృష్టిలో ఉంచుకొని.. ప్రతీ రైతు వారి ఇంటి అవసరాల కోసం సహజ సిద్ధమైన సేంద్రియ వ్యవసాయం చేయాలని సూచించారు. తద్వారా మన కుటుంబాన్ని,గ్రామాన్ని, దేశాన్ని సారవంతమైన దేశంగా మార్చగలుగుతామని స్పష్టం చేశారు. ఈ సహజ సిద్ధమైన వ్యవసాయ కార్యక్రమంలో భాగంగా వేపగింజల కషాయం, నీమాస్త్రం, వేస్ట్ డీకంపోజర్, జీవామృతం, ఘనజీవామృతం మొదలగు కషాయాల తయారీ విధానం గురించి వివరించినట్లు వెల్లడించారు. పంట ఆర్థిక నష్ట పరిమితి స్థాయి దాటిన తర్వాత మాత్రమే తక్కువ విష ప్రభావం కలిగిన పురుగుమందులను బొట్టు పద్ధతిలో చేసుకోవాలని.. పురుగు మందుల పిచికారి సమయంలో తప్పనిసరి సరైన పరికరాలతో సరైన వాతావరణ పరిస్థితుల్లోనే పిచికారి చేయాలని స్పష్టం చేశారు. 18 సంవత్సరాలు నిండిన ఆరోగ్యవంతమైన వ్యక్తులు పురుగుమందులపై శిక్షణ నైపుణ్యం కలిగి ఉండాలని, గర్భిణులు, బాలింతలు పిచికారి సమయంలో వెళ్ళినట్లయితే అనారోగ్యం, అంగవైకల్యం వస్తుందని హెచ్చరించారు. వాడిన పురుగుమందు డబ్బాలను నిర్వీర్యం చేయాలని, తద్వారా నీటి ఆవరణ వ్యవస్థ కాపాడవచ్చని తెలిపారు. రసాయన పురుగుమందులు, రసాయన ఎరువులు అధికంగా వాడటం వల్ల రైతులకు ఆర్థిక ఇబ్బందులు, అనారోగ్యం సమస్యలు వస్తున్నాయని చెప్పారు. కావున రైతులు రసాయన ఎరువులు తగ్గించి సేంద్రియ ఎరువులను మాత్రమే వాడాలని సూచించారు. రసాయన పురుగుమందుల వాడకం వల్ల కలిగే నష్టాలు వాడకంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి తెలిపారు. తదానంతరం ప్రపంచ పత్తి దినోత్సవ వేడుకలు నిర్వహించారు.సమావేశంలో గ్రామ రైతులు, కూలీలు మాట్లాడుతూ.. బీసీఐ ప్రాజెక్టు కోఆర్డినేటర్ బొట్ల సతీష్ కుమార్, క్షేత్ర సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బీసీఐ క్షేత్ర సిబ్బంది ఈరబోయిన సతీష్, కంచం అనిల్, రావుల రాకేష్, పెద్ది గణేష్, గ్రామ రైతులు మరియు కూలీలు పాల్గొన్నారు.

# సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికే రక్షణ లేకపోతే ఇక దళితులకు రక్షణ ఎక్కడ ఉంటుంది?

- తెలంగాణ ప్రజా ఫ్రంట్ (టీపీఎఫ్) జిల్లా అధ్యక్షుడు పీక కిరణ్



**భూపాలపల్లి/కాటారం/అక్టోబర్ - 7: (ది క్రైమ్ న్యూస్):** మల్హర్ మండలం తాడిచెర్ల లో పత్రిక విలేకరుల సమావేశంలో తెలంగాణ ప్రజా ఫ్రంట్ (టీపీఎఫ్) జిల్లా అధ్యక్షుడు పీక కిరణ్. మాట్లాడుతూ నిన్నటి రోజున సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయ్ న్యాయవాది ముసుగు వేసుకున్న ఒక సనాతనవాది కోర్టు హాలులో న్యాయవాదులందరూ చూస్తుండగా దాడికి ప్రయత్నించడం అత్యంత హేయమైన, దుర్మార్గమైన చర్య. స్వతంత్ర న్యాయ వ్యవస్థ మీద దాడి మాత్రమే కాదు, మన భారత రాజ్యాంగంపై దాడి కూడా. మనుస్మృతిని తమ రాజ్యాంగంగా కొనసాగిస్తున్న బిజెపి, ఆర్ఎస్ఎస్, వాటి అనుబంధ సంస్థలకు భారత రాజ్యాంగమును గౌరవించడం, అమలు చేయడం సుతారము ఇష్టం లేదనే విషయం ఈ చర్యతో మరొక్కసారి రుజువు అయింది. గతంలో నూతన పార్లమెంటు భవనం ప్రారంభ ఉత్సవంలో భారత ప్రథమ పౌరురాలు గౌరవనీయులు శ్రీమతి ద్రౌపతి ముర్ము గారిని పక్కకు పెట్టడానికి ఆమె ఒక భర్త లేని స్త్రీ అని, ఆదివాసి మహిళ అని, సనాతన మనుధర్మం ప్రకారం ఆ శు భకార్యానికి ఆమెకు అనుమతి లేదని భారతదేశానికే కాదు, ప్రపంచానికి చాటి చెప్పిన విషయం మనందరికీ తెలుసు. ఈ రెండు విషయాలతో దళితులు, ఆదివాసీలు అత్యున్నత పదవులలో ఉన్నా వారిని ఈ బిజెపి ఆర్ఎస్ఎస్ శక్తులు మనుషులుగా, పౌరులుగా చూడవని, గౌరవించవని పై రెండు సంధర్భాలలో మనకు స్పష్టమయింది. కావున ఈ బీజేపీ మనువాద సనాతన వాద దుష్ట శక్తులను ప్రజలు, ప్రజాస్వామిక వాదులు ఇప్పటికైనా ఎదుర్కోకపోతే ప్రజాస్వామ్యానికి, భారత రాజ్యాంగానికి, భారతదేశ ప్రజలకు భవిష్యత్తు ఉండదని మనకు తేట తెల్లమయింది. కిరణ్ అన్నారు. ఈ సమావేశంలో యువైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు అక్కల బాపు యాదవ్. ముదిరాజు మహాసభ జిల్లా నాయకులు అక్కినివేని సమ్మయ్య. యాదవ్ మహాసభ జిల్లా నాయకుడు పంచిక మల్లేష్ యాదవ్. దళిత నాయకుడు కన్నూరి సారయ్య తదితరులు పాల్గొన్నారు.


# తెలంగాణ ప్రజా ఫ్రంట్ ఆధ్వర్యంలో ఘనంగా కొమురం భీం 85వ వర్ధంతి సభ



**భూపాలపల్లి, అక్టోబర్ -7:(ది క్రైమ్ న్యూస్):** భూపాలపల్లిలో తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం ఆఫీసులో తెలంగాణ ప్రజా ఫ్రంట్ ఆధ్వర్యంలో మంగళవారం కొమురం భీం 85వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు అనంతరం తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా అధ్యక్షుడు పీక కిరణ్ మాట్లాడుతూ ఆదివాసీల ఆత్మ గౌరవానికి నిలవెత్తు రూపం, గిరిజనుల ఆరాధ్య దైవం, అడవి బిడ్డల హక్కుల కోసం పోరాటం చేసి ప్రాణాలు అర్పించిన పోరు కెరటం "జల్.జంగల్.జమీన్" నినాదం ఆదివాసీల ఆత్మగౌరవం కోసం చేసిన పోరాటం నిజాం పాలకులకు సింహస్వప్నం. కొమరం బీం అని అన్నారు. తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కామర గట్టయ్య. మాట్లాడుతూ నిన్నటి రోజున సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయ్ న్యాయవాది పై ముసుగు వేసుకున్న ఒక సనాతనవాది కోర్టు హాలులో న్యాయవాదు లందరూ చూస్తుండగా దాడికి ప్రయత్నించడం అత్యంత హేయమైన, దుర్మార్గమైన చర్య. స్వతంత్ర న్యాయ వ్యవస్థ మీద దాడి మాత్రమే కాదు, మన భారత రాజ్యాంగంపై దాడి కూడా. మనుస్మృతిని తమ రాజ్యాంగంగా కొనసాగిస్తున్న బిజెపి, ఆర్ఎస్ఎస్, వాటి అనుబంధ సంస్థలకు భారత రాజ్యాంగమును గౌరవించడం, అమలు చేయడం సుతారము ఇష్టం లేదనే విషయం ఈ చర్యతో మరొక్కసారి రుజువు అయింది. గతంలో నూతన పార్లమెంటు భవనం ప్రారంభ ఉత్సవంలో భారత ప్రథమ పౌరురాలు గౌరవనీయులు శ్రీమతి ద్రౌపతి ముర్ము గారిని పక్కకు పెట్టడానికి ఆమె ఒక భర్త లేని స్త్రీ అని, ఆదివాసి మహిళ అని, సనాతన మనుధర్మం ప్రకారం ఆ శు భకార్యానికి ఆమెకు అనుమతి లేదని భారతదేశానికే కాదు, ప్రపంచానికి చాటి చెప్పిన విషయం మనందరికీ తెలుసు అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా ఉపాధ్యక్షురాలు కుడుమేత సరస్వతి. ప్రధాన కార్యదర్శి దుబాసి పార్వతి. యువైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు అక్కల బాపు. తదితరులు పాల్గొన్నారు.

# పార్టీకి వ్యతిరేక చర్యలు చేస్తే ఉపేక్షించేదే లేదు

**- జిల్లా నాయకులు పల్లె సదానందం మచ్చగిరి రాము - మండల అధ్యక్షుడు కొండు లక్ష్మణ్ ఆధ్వర్యంలో స్థానిక సంస్థ ఎన్నికల సన్నాహాక సమావేశాం - రామగిరి కిల్లా రోప్ వే కి కూడా కేంద్రమే నిధులు - రామగిరి మండల బిజెపి పార్టీ అధ్యక్షులు కొండు లక్ష్మణ్**



**రామగిరి, అక్టోబర్ 07(ది క్రైమ్ న్యూస్):-** రామగిరి మండలంలో స్థానిక ఎన్నికల సన్నాహక సమావేశం రామగిరి మండల బిజెపి పార్టీ అధ్యక్షులు కొండు లక్ష్మణ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. ముఖ్య అతిథులుగా పెద్దపెల్లి జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి పల్లె సదానందం, ఉపాధ్యక్షుడు మచ్చగిరి రాము, సీనియర్ నాయకులు మట్ట శంకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పార్టీ నాయకులు, కార్యకర్తలు పార్టీ సూచన మేరకే పని చేయాలని పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకి పాల్పడితే చర్యలు తప్పవు అన్నారు. మండలంలోని 11 ఎంపీటీసీ స్థానాలకు, జడ్పిటిసి స్థానానికి కార్యకర్తల నుండి అభ్యర్థనలు స్వీకరించారు. ఈ సందర్భంగా కార్యకర్తలకి కొన్ని సూచనలు చేస్తూ రానున్నది బిజెపి ప్రభుత్వమేనని గ్రామ గ్రామాన బిజెపి చాప కింది నీరు లాగా చేరిందని ప్రజలు బీజేపీ పార్టీ అభ్యర్థులను ఆశీర్వదిస్తారని వారు ఆశభావం వ్యక్తం చేశారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు నమ్మడం లేదని కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజలు విరక్తి చెందారని ఈ ప్రభుత్వానికి నూకలు చెల్లె రోజు దగ్గర్లో ఉందని అన్నారు. కార్యకర్తలందరూ బీజేపీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలని కలిసికట్టుగా పనిచేస్తే విజయం మనదే అని వారు అన్నారు. మోడీ ప్రభుత్వం అవలంబించిన పథకాలు ఉచిత రేషన్ బియ్యం గ్రామపంచాయతీల అభివృద్ధి జీఎస్టీ రేట్లు తగ్గింపు, దేశ భద్రత లాంటి అనేక కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని. మండలానికి సంబంధించిన రామగిరి కిల్లా రోప్ వే కి కూడా కేంద్రమే నిధులు కేటాయించిందని మండల ప్రజలందరికీ తెలియపరచాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు పొన్నం సదానందం,పిండి సదానందం,మండల ప్రధాన కార్యదర్శులు తొట్ల రాజు, మద్దూరి సాగర్, ఉపాధ్యక్షులు నాంసాని మహేష్,పిడుగు రాజు, కార్యదర్శులు కొత్త కమలాకర్,బత్తిని శివకుమార్, పట్టణ అధ్యక్షుడు శివ, మహిళా మోర్చా నాయకురాలు రోడ్ద వరలక్ష్మి, ఓబీసీ అధ్యక్షుడు మైదం సందీప్, ఎస్సీ మోర్చా అరుణ్, తదితరులు పాల్గొన్నారు.

# హైకోర్టు ఆదేశాలతో ఉక్కిరి బిక్కిరి అవుతున్న సింగరేణి యాజమాన్యం



**రామగిరి, అక్టోబర్ 07(ది క్రైమ్ న్యూస్):-** రామగిరి మండలం ఓసీపీ-టు విస్తరణలో బాగంగా రాజాపూర్ గ్రామ శివారులో సర్వే 206 లో 88-20 ఎకరాల భూములను సింగరేణి యాజమాన్యం వారు అవార్డు పాస్ చేసి భూములకు మాత్రమే నష్ట పరిహారం ఇస్తాము అని అవార్డు పాస్ చేసి అట్టి సర్వే నెంబర్ లో ఉన్న 64 ఇండ్లకు నష్ట పరిహారం ఇవ్వకుండా అవార్డు పాస్ చేసి ఇండ్లు కులాగోడుతాం అని బెదిరింపులు గురిచేస్తూ గ్రామస్తులను ఇబ్బంది పెడుతున్నారని రాజాపూర్ గ్రామస్తులు హైకోర్టు కి వెళ్ళగా కోర్టు నుండి నోటీస్ రావడంతో ఈరోజు రాజాపూర్ గ్రామ నీకి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (ఎస్డిసీ) బీ.శ్రీ రాములు, రామగిరి తహసీల్దార్ సుమన్, సింగరేణి ఏస్టేట్ అధికారి కనవేన ఐలయ్య,ఆర్ఐ రవిశంకర్, సర్వేయర్ రాధికాలు జాయింట్ సర్వే చేశారు. రామగిరి తహసీల్దార్ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## జె బ్రాండ్ పేరుతో లిక్కర్ మోసం మరిచారా?

### దయ్యాలు వేదాలు వల్లించినట్లుగా జగన్ వ్యవహారం

### ఎక్స్ వేదికగా సోమిరెడ్డి విమర్శలు

**నెల్లూరు, అక్టోబరు7:** దెయ్యాలు వేదాలు వల్లించడం.. జగన్ కల్తీ లిక్కర్ గురించి మాట్లాడటం నూటికి నూరుశాతం ఒక్కటేనని తెలుగుదేశం ఎమ్మెల్యే, పార్టీ పోలిట్ బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సెటైర్లు గుప్పించారు. ఈ మేరకు వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. వైసీపీ హయాంలో జరిగిన లిక్కర్ స్కాంపై విమర్శలు చేశారు. ఈ మేరకు సోషల్ మీడియా మాధ్యమం ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. 'ఏంది జగనన్నా..మీ నోటి వెంట నీతిసూక్తులా' అని ఎద్దేవా చేశారు. దేశంలోనే ఎక్కడా లేని విధంగా రూ.3500 కోట్ల స్కామ్‌తో ప్రజల ప్రాణాలతో ఆడుకుంది జగన్ ప్రభుత్వం కాదా అన్ని ÷ర్ అయ్యారు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి. జగన్ తన అక్రమార్జన కోసం నాణ్యత లేని జే బ్రాండ్స్‌తో వేలమంది ప్రాణాలు తీసి.. లక్షల మంది ఆరోగ్యాన్ని దెబ్బతీశారని ధ్వజమెత్తారు. అనేక కుటుంబాలను ఆర్థికంగా నాశనం చేసిన జగన్ రెడ్డీ.. ఇప్పుడు ఏ మొహం పెట్టుకుని తన లిక్కర్ పాలసీని సమర్థించుకుంటారు..? అని ప్రశ్నల వర్షం కురిపించారు. ప్రపంచ రాజకీయ చరిత్రలో జగన్‌లా ఇంత పచ్చి అబద్దాలు ఆడే మరొక నాయకుడు ఉండరు... ఉండబోరని ఎద్దేవా చేశారు. క్యాష్ అండ్ క్యారీ సిస్టమ్‌తో జే బ్రాండ్ మద్యమే తాగాలనే కండీషన్ పెట్టి, వేల మంది ప్రాణాలను తీశారని మండిపడ్డారు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి.

## సినీఫక్కలో మోసం... రెండుగంటల్లోనే నిందితుల పట్టివేత

**రాయచోటి, అక్టోబరు7 :** అన్నమయ్య జిల్లా రాయచోటిలో సినీఫక్కీలో జరిగిన మోసం వెలుగు చూసింది. బ్లాక్ మనీని, వైట్ మనీగా మార్చుకునేందుకు వచ్చామని చెప్పిన.. ముగ్గురు దిల్లీ యువకులు ఓ వ్యక్తి నుంచి రూ.4.50 లక్షలు దోచుకెళ్లారు. ఈ మేరకు వివరాలను డీఎస్పీ కృష్ణ మోహన్ మీడియాకు వెల్లడించారు. సౌదీ కరెన్సీ నోట్లు చూపి, నగదు దోచుకెళ్లినట్లు తెలిపారు. న్యూస్ పేపర్ల మధ్య సౌదీ కరెన్సీ పెట్టి నోట్లకట్టగా నమ్మించారు. బాధితుడి ఫిర్యాదుతో 2గంటల్లోనే రాయచోటిపోలీసులు నిందితులను పట్టుకున్నట్లుమీడియాకుతెలిపారు.నగదురికవరీచేసినపోలీసులనుఎస్పీధీరజ్అభినందించారు.

## రైలు నుంచి అన్నదమ్ముల తోసివేత ఒకరు మృతి..ప్రణాపాయంలో మరొకరు

**హైదరాబాద్, అక్టోబరు7** హైదరాబాద్ నుంచి ఢిల్లీకి వెళుతున్న దక్షిణ ఎక్స్‌ప్రెస్‌లో తాజాగా షాకింగ్ ఘటన వెలుగు చూసింది. ఇద్దరు అన్నదమ్ముల్ని తోటి ప్రయాణికుడు రైలు నుంచి కిందకు తోసేయడంతో ఒకరు మరణించగా మరొకరు కోమాలోకి వెళ్లిపోయారు. ఘట్‌కేసర్ వద్ద ఈ దారుణం జరిగింది. బాధితులను మధ్యప్రదేశ్‌కు చెందిన చంద్వాని సోదరులుగా పోలీసులు గుర్తించారు. అన్నకు 33 ఏళ్లు, తమ్ముడికి 30 ఏళ్లు అని చెప్పారు. వారి మధ్య ఘర్షణకు కారణం ఇంకా తెలియాల్సి ఉంది. ఈ ఘటనలో తీవ్ర గాయాల పాలైన తమ్ముడు అక్కడికక్కడే మృతి చెందగా అన్న కోమాలోకి వెళ్లిపోయాడు. ప్రస్తుతం అతడికి ఉస్మానియా ఆసుపత్రిలో చికిత్సను అందిస్తున్నారు. కేసు నమోదు చేసుకున్న సికింద్రాబాద్ పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

## భారీగా ఎర్రచందనం దుంగలు స్వాధీనం

### విదేశాలకు తరలించే క్రమంలో ఢిల్లీ పోలీసుల దాడి


**న్యూఢిల్లీ, అక్టోబరు7:** దిల్లీలో పోలీసులు భారీగా ఎర్రచందనం నిల్వలను పట్టుకున్నారు. దాదాపు 10 టన్నుల దుంగలను స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ రూ.6 కోట్లు వరకూ ఉంటుందని తెలిపారు. చైనాతోపాటు ఇతర దేశాలకు అక్రమంగా ఎగుమతి చేసేందుకుగానూ.. వాటిని తిరుపతి నుంచి దేశ రాజధానికి తరలించినట్లు తెలుస్తోందన్నారు. ఎర్రచందనం దుంగల చోరీకి సంబంధించిన ఓ కేసులో ఆంధ్రప్రదేశ్ పోలీసులు ఇచ్చిన నిఘా సమాచారం ఆధారంగా ఈ ఆపరేషన్ చేపట్టినట్లు దిల్లీ సౌత్ ఈస్ట్ డీసీపీ హేమంత్ తివారీ వెల్లడించారు. ఎర్రచందనం దుంగల చోరీకి సంబంధించి తిరుపతిలో ఓ కేసు నమోదైంది. అక్కడి పోలీసుల దర్యాప్తులో భాగంగా.. వాటిని దిల్లీకి అక్రమంగా తరలించినట్లు గుర్తించారు. ఈ సమాచారం ఆధారంగా.. దిల్లీ పోలీస్ ఎస్‌టీఎఫ్, ఆంధ్రప్రదేశ్ ఇంటెలిజెన్స్ యూనిట్‌లు కలిసి దిల్లీ తుగ్లకాబాద్‌లోని ఒక గోదాంలో తనిఖీలు చేపట్టాయి. ఎర్రచందనం నిల్వలను స్వాధీనం చేసుకున్నాయి' అని డీసీపీ హేమంత్ తివారీ తెలిపారు. హైదరాబాద్‌కు చెందిన ఇర్ఫాన్, మహారాష్ట్రకు చెందిన అమిత్ సంపత్ పవార్‌ను అరెస్టు చేసినట్లు చెప్పారు. నిందితులకు అంతర్జాతీయ ముఠాతో సంబంధాలు ఉన్నాయన్నారు.

## అప్పు తీసుకుని ఎగ్గొట్టిన వ్యాపారి ఇంటిపై దాడిచేసి తగులబెట్టిన బాధితులు

**నల్గొండ, అక్టోబరు7:** నమ్మిన జనానికి మాయమాటలు చెప్పి వాళ్ల దగ్గర సొమ్ములు అడ్డంగా దోచేసి, తీరా ఇవ్వమంటే, ఏళ్లకేళ్లు తిప్పించుకుంటూ నరకయాతన గురిచేసిన ఓ మాయగాడికి అప్పిచ్చిన వాళ్లంతా కలిసి గుణపాఠం చెప్పారు. అందరి దగ్గరా రూ. 10 కోట్లకు పైగా ఎగ్గొట్టిన సదరు ఘరానా చీటర్ ఇంటి పై బాధితుల దాడి చేశారు. ప్రజల సొమ్ములతో సుందరంగా కట్టుకున్న భవంతిని దగ్ధం చేసేందుకు ఉపక్రమించారు. ఇంటికి నిప్పంటించారు. నల్గొండ జిల్లా పెద్ద అడిశర్లపల్లి మండలంలోని పడమటి తండాలో ఈ ఘటన చోటుచేసుకుంది. ప్రజలకి వడ్డీల ఆశ చూపి రూ. 10 కోట్లకు పైగా దోచేసి, తీరా తిరిగి సొమ్ములివ్వమంటే, వాటిని ఎగ్గొట్టి తిరుగుతున్న బాలాజీ నాయక్ అనే వడ్డీ వ్యాపారి ఇంటి పై బాధితులు కక్ష కొద్దీ రెచ్చిపోయారు. ఇంటి అద్దాలు పగులగొట్టి, ఫర్నీచర్ ధ్వంసం చేసి తగలబెట్టారు. కోర్టుకు పోయి ఐపీ పెట్టి 300 మందికి డబ్బులు ఇవ్వకుండా తప్పించుకు తిరుగుతున్న బాలాజీ నాయక్ ఇంటికి ఉదయం పెద్ద ఎత్తున బాధితులు తరలి వచ్చి బాలాజీ నాయక్ ఇంటిపై దాడికి పాల్పడ్డారు.

## నానబెట్టిన ఎండుద్రాక్ష నీరే కదా అని పారేస్తున్నారా?

# మీరు పొరపాటు చేస్తున్నట్లే..



నానబెట్టిన బాదం, వాల్ నట్స్ ను ఉదయాన్నే తినే అలవాటు చాలా మందికి ఉంటుంది. ఇందులో ఎండు ద్రాక్ష కూడా ఉంటుంది. నానబెట్టిన ఎండుద్రాక్ష ఆరోగ్యానికి కూడా మేలు చేస్తుంది. కానీ చాలా సందర్భాలలో నానబెట్టిన ఎండుద్రాక్షను తింటారు. కానీ నీటిని పారేస్తుంటారు. కానీ అసలు పొరపాటు ఇక్కడే చేస్తుంటారు. పోషకాహార నిపుణుల అభిప్రాయం ప్రకారం, నానబెట్టిన ఎండు ద్రాక్ష ఎంత పోషకమైనదో.. నీరు కూడా అంతే. ఎండుద్రాక్ష నానబెట్టిన నీరు డిటాక్స్ వాటర్‌గా పనిచేస్తుంది. ఇది శరీరంలో పేరుకుపోయిన టాక్సిన్స్ ను బయటకు పంపుతుంది. ఎండుద్రాక్ష నానబెట్టిన నీరు శరీరాన్ని హైడ్రేట్ గా ఉంచడంలో సహాయపడుతుంది. ఈ నీరు జీర్ణక్రియకు కూడా సహాయపడుతుంది. ఎండుద్రాక్షను నీటిలో నానబెట్టి తాగడం వల్ల కలిగే ప్రయోజనాలను చూడండి. నానబెట్టిన



ఎండుద్రాక్షను ఎప్పుడూ పారేయకండి. ఇందులో యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇది ఫ్రీ రాడికల్స్ నుండి శరీరాన్ని రక్షిస్తుంది. ఈ నీటిలో ఉండే విటమిన్లు, మినరల్స్ రోగనిరోధక శక్తిని కూడా మెరుగుపరుస్తాయి. ఎండుద్రాక్ష నానబెట్టిన నీటిని డిటాక్స్ వాటర్‌గా తాగడం వల్ల శరీరంలో శక్తి స్థాయిలు పెరుగుతాయి. శారీరక మంట తగ్గుతుంది. కాలేయ పనితీరు మెరుగుపడుతుంది. ఇది రోగనిరోధక శక్తిని పెంచుతుంది. అలాగే బరువును తగ్గిస్తుంది. మీరు అధిక రక్తపోటుతో బాధపడుతున్నట్లయితే, మీరు తప్పనిసరిగా నీటిలో నానబెట్టిన ఎండుద్రాక్షను తీసుకోవాలి. ఈ నీటిలో పొటాషియం ఉంటుంది. ఇది రక్తపోటును అదుపులో ఉంచుతుంది. అంతేకాకుండా, ఈ పానీయంలో ఐరన్ ఉంటుంది. ఇది రక్తంలో హిమోగ్లోబిన్ స్థాయిని పెంచడంలో సహాయపడుతుంది. మీరు మలబద్ధకంతో బాధపడుతుంటే, నీటిలో నానబెట్టిన ఎండుద్రాక్షను తాగండి. ఈ పానీయంలో ఉండే ఫైబర్ జీర్ణవ్యవస్థ, ప్రేగుల ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. ఎండుద్రాక్ష నానబెట్టిన నీరు శరీరంలో పేరుకుపోయిన అన్ని కాలుష్య కారకాలను బయటకు పంపడానికి సహాయపడుతుంది. 10-15 ఎండుద్రాక్షలను ఒక కప్పు నీటిలో రాత్రంతా నానబెట్టండి. మరుసటి రోజు ఉదయం నానబెట్టిన ఎండుద్రాక్షను తినండి. దానితో ఎండుద్రాక్ష నానబెట్టిన నీటిని తాగండి.

## ఈ ఫుడ్ కాంబినేషన్ల జోలికి అస్సలు పోకండి.. లేదంటే డేంజరే!

కొన్ని కొన్ని ఫుడ్ కాంబినేషన్లు ఎంతో రుచిగా ఉంటాయి. అలాగే ఆరోగ్యానికి కూడా చాలా మంచిది. హెల్త్‌కి చాలా మేలు చేస్తాయి. కానీ కొన్ని రకాల ఫుడ్ కాంబినేషన్లకు మాత్రం చాలా దూరంగా ఉండాలని ఆయుర్వేదం చెబుతోంది. ఈ ఫుడ్ కాంబినేషన్ల వల్ల మీ ఆరోగ్యంపై సైడ్ ఎఫెక్ట్స్ ప్రభావం ఎక్కువగా ఉంటుందని, పలు రకాల సమస్యలు రావొచ్చని ఆయుర్వేదం చెబుతుంది. అయితే కొంత మంది తెలియక ఈ ఫుడ్ కాంబినేషన్స్ కలిపి తింటారు. ఆ తర్వాత అనేక సమస్యల్ని ఎదుర్కొనాల్సి వస్తుంది. వీటి వల్ల శరీరంలో జీర్ణ వ్యవస్థలో వ్యర్థాలు, ట్యాక్సిన్స్ పేరుకుపోతాయి. ఈ బ్యాడ్ ఫుడ్ కాంబినేషన్స్ వల్ల మీకు పోషకాహారాలు సరిగా అందవు. పైగా సమస్యలు కూడా తలెత్తుతాయి. కాబట్టి ఇలాంటి ఫుడ్ కాంబినేషన్లకు దూరంగా ఉండటం మంచిది. మరి ఆ బ్యాడ్ ఫుడ్ కాంబినేషన్లు ఏంటో ఇప్పుడు చూద్దాం. పండ్లు పాలు: ఆయుర్వేదం ప్రకారం పండ్లు, పాలు కలిపి అస్సలు తీసుకోకూడదు. వీటి వల్ల జీర్ణ



సమస్యలు తలెత్తవచ్చు. అంతే కాకుండా ఉబ్బరం, గ్యాస్, అజీర్తి వంటి సమస్యలు రావచ్చు. కేవలం మామిడి పండ్లను మాత్రమే పాలతో కలిపి తీసుకోవచ్చు. అది కూడా తీపి మామిడి పండ్లను మాత్రమే ఎంచుకోవాలి. ఇతర పండ్లతో పాలను కలిపి తీసుకోకూడదు.

పాలకూర పనీర్: చాలా మందికి పాలక్ పనీర్ అనేది మంచి ఫుడ్ కాంబినేషన్. చపాతీ, రోటీ, అన్నం, పులావ్ వేటిల్లో అయినా ఇది చాలా రుచిగా ఉంటుంది. ఎంతో ఇష్ట పడి మరీ తింటారు. కానీ వీటిని తినడం వల్ల అనారోగ్య సమస్యలు తలెత్తవచ్చు. ఇవి రెండు కూడా పోషకాహారాలైన పదార్థాలు. కానీ తినకూడదు. పనీర్ లో ఉండే క్యాల్షియంను.. పాలకూరలో ఉండే ఇనుము.. శరీర శోషించుకోకుండా అడ్డు పడుతుంది. హనీ హాట్ వాటర్: చాలా మంది వెయిట్ లాస్ అయ్యేందుకు వేడి నీళ్లలో తేనె కలుపుకుని తాగుతారు. కానీ ఆయుర్వేదం ప్రకారం మాత్రం ఇలా అస్సలు తీసుకోకూడదు. ఇలా తాగడం వల్ల హెల్ప్ చేసే.. ఎంజైమ్‌లు, యాంటీ ఆక్సిడెంట్లు నాశనం అవుతాయి. హానికర సమ్మేళనాలు ఏర్పడతాయి. వీటి వల్ల సమస్యలు తలెత్తవచ్చు. ఐస్ క్రీమ్ గులాబ్ జామూన్: పెళ్లిళ్లు, ఫంక్షన్‌లలో ఐస్ క్రీమ్ విత్ గులాబ్ జామూన్ తింటూ ఉంటారు. ఇది సూపర్ కాంబినేషన్. కానీ ఇలా తినడం అస్సలు మంచిది కాదని ఆయుర్వేదం చెబుతుంది. వీటిని తినడం వల్ల జీర్ణ సంబంధిత సమస్యలు వస్తాయి. అదే విధంగా పాలు-చేపలు, ఖర్జూరం-పాలు కాంబినేషన్లు కూడా తీసుకోకూడదు.

## రాత్రుళ్లు చపాతీలు తినవచ్చా.? ఆరోగ్య ప్రయోజనాలెన్నో తెలిస్తే.!



ఉరుకుల పరుగుల జీవితంలో భాగంగా ప్రజల లైఫ్ స్టైల్ రోజురోజుకూ మారుతూ వస్తోంది. ఇలా మారడం మూలంగా పలు అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయి. ప్రస్తుతం చాలా మందిని పట్టి పీడిస్తున్న సమస్య అధిక బరువు. రెగ్యులర్ డైట్‌లో క్యాలరీలు ఎక్కువ కావడం, శారీరిక శ్రమ లేకపోవడం.. అలాగే టైంకి సరిగ్గా తినకపోవడం.. ఇవి జరుగుతున్నాయ్. ఇక ఇలా ఉంటే మీ ఆరోగ్యానికే ప్రమాదమని అంటున్నారు వైద్య నిపుణులు. ఇదిలా ఉండగా.. చాలామంది రాత్రుళ్లు అన్నం బదులుగా జొన్న రొట్టెలు, రోటీ లేదా చపాతీలు లాంటివి తింటుంటారు. రాత్రిపూట ఎక్కువగా వైట్ రైస్ బదులే.. ఈ చపాతీలు తినడానికే ప్రాధాన్యత ఇస్తారు. ఎందుకంటే.! చపాతీలను తయారు చేసే గోధుమపిండిలో విటమిన్ బీ, ఇ, కాల్షియం, ఐరన్, జింక్, సోడియం, పోటాషియం, మెగ్నిషియం వంటివి పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరానికి కావాల్సినంత శక్తిని ఇస్తాయి. పైగా వైట్ రైస్ కంటే త్వరగా చపాతీలు జీర్ణం అవుతాయి. ఇక చపాతీలను కాల్చేటప్పుడు తక్కువ నూనె వేసి కాల్చితే.. అన్నంతో పోలిస్తే క్యాలరీలు కూడా తక్కువ ఉంటాయి. రెండు లేదా మూడు చపాతీలు తింటేనే మనకు కడుపు నిండిన ఫీలింగ్ ఉంటుంది. దీని వల్ల మన బరువు కూడా కంట్రోల్‌లో ఉంటుంది. అయితే రాత్రిపూట అప్పుడే చేసుకుని చపాతీలు తినడం కంటే.. నిల్వ ఉన్న చపాతీలు తినడం వల్ల అనేక లాభాలు ఉన్నాయని వైద్యులు చెబుతున్నారు. మిగిలిపోయిన చపాతీలు తినడం వల్ల బ్లడ్ ప్రెషర్ లెవెల్స్ సమతుల్యంగా ఉండటమే కాకుండా కడుపునొప్పి సమస్య కూడా ఉండదని అంటున్నారు. గ్యాస్, కాన్స్టిపేషన్, ఎసిడిటీ వంటి సమస్యలు దూరం అవుతాయట. డయాబెటిస్ కంట్రోల్‌లో ఉంటుందట. పాలల్లో నానబెట్టుకుని తీసుకునే చపాతీలతో కూడా ఇన్నే ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయన్నారు. కాగా, మీరు ఏదైనా డైట్ ఫాలో అయ్యే ముందు కచ్చితంగా మీ డాక్టర్‌ను సంప్రదించండి.. పై వార్త కేవలం పలు అధ్యయనాలు ఆధారంగా ప్రచురితం చేసింది మాత్రమే.

## వీటిని మీ డైట్‌లో చేర్చుకుంటే.. ఖచ్చితంగా బరువు తగ్గుతారు..

భారతీయ వంటకాల్లో ఉపయోగించే మసాలాలు చాలా ఫేమస్. వీటిని కేవలం వంటలకు మాత్రమే కాకుండా..ఇతరఆరోగ్యప్రయోజనాలుకూడాఉన్నాయి. పూర్వం మందులు సరిగ్గా లేనప్పుడు..వీటినే చికిత్సకు ఉపయోగించేవారు. ఈమసాలాల్లో లవంగాలు కూడా ఒకటి. లవంగాలను పలు రకాల ఆహార పదార్థాల్లో ఉపయోగిస్తూ ఉంటారు. లవంగాల్లో ఎన్నో ఆరోగ్య కరమైన పోషకాలు ఉన్నాయి. వీటితో అనేక వ్యాధులను నయం చేసుకోవచ్చు. లవంగాల్లో పలు రకాల యాంటీ ఆక్సిడెంట్లు కూడా లభ్యమవుతాయి. లవంగాలు తీసుకోవడం వల్ల శరీరంలో రోగ నిరోధక శక్తి అనేది పెరుగుతుంది. దీని వల్ల పలు రకాల సీజనల్ వ్యాధులతో పోరాడే శక్తి లభిస్తుంది. లవంగాలతో నోటి ఆరోగ్యాన్ని కూడా మెరుగు పరచుకోవచ్చు. దంతాలు, చిగుళ్ల సమస్యలు, నోటి దుర్వాసన తగ్గించుకోవచ్చు.లవంగాల్లో ఉండే యాంటీ బ్యాక్టీరియల్ గుణాలతో... శరీరంలోని ఫ్రీ రాడికల్స్ సమస్యను తగ్గించుకోవచ్చు. వీటితో క్యాన్సర్, గుండె జబ్బులు, డయాబెటీస్ వంటి వాటిని కంట్రోల్ చేయవచ్చు.లవంగాలతో ముఖ్యంగా బరువు కూడా తగ్గొచ్చు. వెయిట్ లాస్ అయ్యేందుకు చాలా రకాలుగా లవంగాలను యూజ్ చేయవచ్చు. రాత్రి పడుకునే ముందు గ్లాస్ నీటిలో రెండే లేదా మూడు లవంగాలను వేసి.. ఉదయం తాగాలి. అదే విధంగా లవంగాలను పొడిలా చేసుకుని.. గోరు వెచ్చని నీటిలో కలిపి అయినా తీసుకోవచ్చు. లవంగాలతోటీకూడా తయారు చేసుకుని తాగవచ్చు. ఇలా ఎలా తీసుకున్నా వెయిట్ లాస్ అవుతారు.



## రక్తంలో కొలెస్ట్రాల్‌ను అదుపులో ఉంచే యోగాసనాలు..

### క్రమంతప్పకుండా చేస్తే గుండె జబ్బులు పరార్

నేటికాలంలో చాలామంది మధుమేహం, కొలెస్ట్రాల్ సమస్యలతో బాధపడుతున్నారు. దీనికి గతితప్పిన జీవనశైలి, తప్పుడు ఆహారం ప్రధాన కారణం. కొలెస్ట్రాల్‌ను మొదటి నుండి నియంత్రించకపోతే, గుండెపోటు వచ్చే ప్రమాదం మరింత పెరుగుతుంది. రక్తంలో కొలెస్ట్రాల్ ప్రధానంగా రెండు రకాలు. మంచి కొలెస్ట్రాల్, చెడు కొలెస్ట్రాల్. మంచి కొలెస్ట్రాల్ స్థాయి తగ్గడం, చెడు కొలెస్ట్రాల్ స్థాయి పెరగడం వల్ల సిరలు - ధమనులలో రక్త ప్రసరణను దెబ్బతీస్తుంది. పలితంగా రక్త నాళాలలో రక్తం గడ్డకట్టడానికి కారణమవుతుంది. ఫలితంగా గుండెపోటు ప్రమాదం పెరుగుతుంది. రక్తంలో చెడు కొలెస్ట్రాల్ స్థాయి మరీ పెరిగితే వైద్యుల సలహాతో మందులు వాడాల్సి ఉంటుంది. కానీ తినడం ద్వారా మాత్రమే కాకుండా కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో యోగా కూడా కీలక పాత్ర పోషిస్తుంది. యోగా వంటి వ్యాయామాలు అజీర్ణం, మధుమేహం, ఎముకల సమస్యల నుంచి కాపాడుకోవచ్చు. ధనురాసనం, భుజంగాసనం, పశ్చిమోత్తాసనం వంటి కొన్ని యోగాసనాలు రక్తంలోని చెడు కొలెస్ట్రాల్ స్థాయిని నియంత్రించడంలో, గుండెను ఆరోగ్యంగా ఉంచడంలో ప్రత్యేక పాత్ర పోషిస్తాయి. భుజంగాసనం.. వెనుకభాగంలో పడుకుని, అరచేతులతో కడుపు నుంచి పైభాగాన్ని ఎత్తాలి. శరీరం భుజంగ ఆకారంలో ఉన్నందున దీనిని భుజంగాసనం అంటారు. ఈ ఆసనాన్ని క్రమం తప్పకుండా చేయడం వల్ల కాలేయం, మూత్రపిండాల ఆరోగ్యం మెరుగుపడుతుంది. జీర్ణవ్యవస్థను కూడా చక్కగా ఉంచుకోవచ్చు. ఈ విధంగా రక్తంలో కొలెస్ట్రాల్‌ను నియంత్రించవచ్చు. పశ్చిమోత్తాసనం.. కాళ్లను ముందుకి చాచి కూర్చోవాలి. పై నుండి చేతులను నిటారుగా ఉంచి, నెమ్మదిగా ముందుకు తీసుకొచ్చి కాలి బొటనవేళ్లను పట్టుకోవాలి. తర్వాత మోకాళ్లపై తలను ఉంచి, శరీరం పై భాగాన్ని ముందుకు వంచాలి. మోకాలు వంగకూడదు. ఇది పశ్చిమోత్తాసనం. క్రమం తప్పకుండా చేయడం వల్ల రక్త ప్రసరణ మెరుగుపడుతుంది. కొలెస్ట్రాల్ స్థాయిలను అదుపులో ఉంచవచ్చు. తద్వారా మెరుగైన గుండె ఆరోగ్యానికి దారితీస్తుంది. అయితే అధిక రక్తపోటు ఉన్న రోగులు దీన్ని చేయడానికి ముందు వైద్యుడిని సంప్రదించాలి. ధనురాసనం.. వెనుకవైపు పడుకుని నడుము నుంచి శరీర ముందు భాగాన్ని పైకెత్తి, కాళ్ళను వెనుకకు మడిచి వాటిని పైకి లేపి, రెండు చేతులను వెనుకకు తీసుకుని, కాలి వేళ్లను పట్టుకోవాలి. ఇది సరిగ్గా చేస్తే.. భంగిమ విల్లులా ఉంటుంది. అందుకే దీనికి ధనురాసనం అని పేరు. క్రమం తప్పకుండా చేయడం వల్ల ఛాతీ విస్తరిస్తుంది. కండరాల ఒత్తిడి తగ్గుతుంది. ఊపిరితిత్తులకు ప్రయోజనం చేకూరుతుంది. గుండె కూడా ఆరోగ్యంగా ఉంటుంది.

## డయాబెటిక్ పేషెంట్లకు ఈ బియ్యం వరం. శాస్త్రవేత్తల సలహా ఏంటంటే..



సంప్రదాయ విత్తనాలకు భిన్నంగా అధిక దిగుబడుల్చిన వంగడం సాంబ మసూరి.. దక్షిణ భారతదేశంలోని ఎక్కువ ప్రాంతాల్లో రైతులు ఈ రకం వరినే సాగు చేస్తారు. దీని అన్నం తినడానికి రుచిగా ఉంటుంది. అదే సమయంలో పంట తక్కువ రోజుల్లో పండడం వల్ల రైతుకు పెద్దగా ఖర్చు ఉండదు. నేడు ఈ ఈ రకం వరి వంగడాన్ని ఉత్తరప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు, ఛత్తీస్‌గఢ్, జార?ండ్, తెలంగాణ వంటి వివిధ రాష్ట్రాల్లో 1.5 లక్షల హెక్టార్లకు పైగా సాగు చేస్తున్నారు. నిర్వహించిన జాతీయ సాంకేతిక దినోత్సవం సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన సీనియర్ ప్రిన్సిపల్ సైంటిస్ట్ డా. హితేంద్ర పటేల్ సాంబా మన్సూరి బియ్యం గురించి వివరించారు. సాంబా మసూరి బియ్యం బాక్టీరియా ముడత వ్యాధికి నిరోధకతను కలిగి ఉంటుంది. చాలా తక్కువ గ్లైసెమిక్ సూచికను కలిగి ఉంటుంది. ఇది డయాబెటిక్ రోగులకు చాలా ఉపయోగకరంగా ఉంటుంది. గ్లైసెమిక్ ఇండెక్స్ అనేది కార్బోహైడ్రేట్-రిచ్ ఫుడ్ లేదా డ్రింక్‌ని తినడం లేదా తాగిన తర్వాత రక్తంలో ఎంత గ్లూకోజ్ పెరుగుతుందనే దాని ఆధారంగా ర్యాంక్ చేసే స్కేల్ అని గమనించాలి. తక్కువ ఉన్న బియ్యం మధుమేహ వ్యాధిగ్రస్తులకు మంచిదని చెబుతున్నారు.. తక్కువ ఉన్న ఆహారాన్ని తీసుకోవడం వల్ల రక్తప్రవాహంలోకి గ్లూకోజ్ నెమ్మదిగా విడుదలై మధుమేహం దుష్ప్రభావాలను తగ్గిస్తుంది. ఇది మంచి దిగుబడి మరియు చక్కటి ధాన్యం రకాన్ని కూడా చూపింది, దాని మార్కెట్ సామర్థ్యాన్ని మరియు రైతులకు లాభాన్ని పెంచుతుంది. ఇది బాక్టీరియా ముడతకు కూడా నిరోధకతను కలిగి ఉంటుంది.

## పోషకాల దానిమ్మ.. లాభాలతోపాటు నష్టాలు కూడా ఉన్నాయండోయ్..

### ఈ సమస్యలున్న వారు తినకూడదంట..



పండ్లు మన ఆరోగ్యానికి చాలా మేలు చేస్తాయి. రెగ్యులర్‌గా పండ్లు తినేవారికి జబ్బులు అంత తేలికగా దరిచేరవు. అందుకే.. వైద్యులు పండ్లను తినాలని సూచిస్తుంటారు. ఎందుకంటే.. పండ్లలో పోషకాలతోపాటు.. వ్యాధులను నివారించే లక్షణాలను కలిగి ఉంటాయి.. అలాంటి పండ్లలో దానిమ్మ ఒకటి.. దానిమ్మ పండు.. చాలా రుచిగా.. తీపిగా ఉంటుంది. ఇది అనేక వ్యాధుల నివారణకు కూడా ఉపయోగపడుతుంది. రక్తహీనత, పలు సమస్యల నివారణకు దానిమ్మపండు తినాలని వైద్యులు సూచిస్తున్నారు. దానిమ్మ పండులో విటమిన్ సి, బి ఉంటాయి. ఇందులో మెగ్నీషియం, పొటాషియం, ఫాస్పరస్, సెలీనియం, జింక్ పుష్కలంగా ఉన్నాయి. అయితే.. దానిమ్మ పండు తినడం వల్ల కలిగే ప్రయోజనాలతో పాటు, కొన్ని నష్టాలు కూడా ఉన్నాయి. దానిమ్మ తినడం వల్ల కలిగే లాభాలు, నష్టాలు ఏంటో తెలుసుకోండి.. దానిమ్మలో యాంటీ ఆక్సిడెంట్ గుణాలు ఉన్నాయి. ఇతర పండ్ల రసాల కంటే దానిమ్మ రసంలో ఎక్కువ యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇది కణాలను దెబ్బతినకుండా కాపాడుతుంది. క్యాన్సర్ రాకుండా ఉండాలంటే దానిమ్మపండు తినాలి. దానిమ్మ రసం క్యాన్సర్‌తో బాధపడేవారికి మేలు చేస్తుంది. ప్రోస్టేట్ క్యాన్సర్ కణాలను నిరోధించడానికి దానిమ్మ రసం తీసుకోవాలి. ఇది క్యాన్సర్ ప్రమాదాన్ని కూడా తగ్గిస్తుంది. అల్జీమర్స్ వ్యాధి రాకుండా ఉండాలంటే దానిమ్మపండు తినాలి. దీని విత్తనాలు అల్జీమర్స్ వ్యాధి అభివృద్ధిని నిరోధిస్తాయి. ఇంకా జ్ఞాపకశక్తిని బలపరుస్తాయి. దానిమ్మ రసం పేగు మంటను తగ్గించడం ద్వారా జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది.. విరేచనాల సమస్య ఉంటే, దానిమ్మ రసం తీసుకోవద్దని నిపుణులు సూచిస్తున్నారు. కీళ్ల నొప్పులు, నొప్పి.. ఇతర రకాల ఆర్థరైటిస్‌లకు దానిమ్మ రసం ప్రయోజనకరంగా ఉంటుంది. దానిమ్మ రసం గుండె జబ్బులకు కూడా మేలు చేస్తుంది. రక్తపోటు రోగులకు కూడా దానిమ్మ రసం ప్రయోజనకరంగా ఉంటుంది. మధుమేహం ఉన్న వారు సైతం దానిమ్మ రసాన్ని తాగొచ్చు.. దానిమ్మ ఇన్సులిన్, రక్తంలో చక్కెరను తగ్గించడంలో సహాయపడుతుంది. దానిమ్మ తినడం వల్ల కలిగే నష్టాలు తక్కువ రక్తపోటు, మధుమేహంతో బాధపడుతున్న వారు దానిమ్మ రసాన్ని తక్కువ మోతాదులో తీసుకోవాలి. విరేచనాలు అయ్యే సమయంలో కూడా దానిమ్మ రసం తాగకూడదు. చర్మానికి దానిమ్మ రసాన్ని రాసుకుంటే చాలా మందికి దురద, వాపు లేదా శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది ఉంటుంది. దానిమ్మ ఎక్కువగా తీసుకుంటే.. మీ జీర్ణశయాంతర ప్రేగులను చికాకుపెడుతుంది.. ఇది జీర్ణవ్యవస్థను అడ్డుకుంటుంది. దానిమ్మను ఎక్కువగా తీసుకోవడం వల్ల కొన్ని సందర్భాల్లో వికారం, వాంతులు, కడుపు నొప్పి, మలబద్ధకం లేదా విరేచనాలు సంభవించవచ్చు.

# ఆ రంగాల్లో పెట్టుబడితో లాభాల పంట..

## దీర్ఘకాలిక పెట్టుబడితో రాబడికి హామీ

ప్రపంచంలో టెక్నాలజీ రంగం కొత్త పుంతలు తొక్కుతుంది. ముఖ్యంగా పెరిగిన టెక్నాలజీ కారణంగా కొత్త అవకాశాలు కూడా అందుబాటులోకి వస్తున్నాయి. ఈ నేపథ్యంలో పెట్టుబడిదారుల ఆలోచనా విధానలు కూడా మారుతున్నాయి. ముఖ్యంగా కొత్త, అభివృద్ధి చెందుతున్న రంగాలలో పెట్టుబడి పెట్టడం లాభదాయకంగా ఉంటుంది. ఈ నేపథ్యంలో భవిష్యత్‌లో మంచి రాబడినిచ్చే రంగాలపై పెట్టుబడిదారులు ఆసక్తి చూపుతున్నారు. కాబట్టి పెరుగుతున్న టెక్నాలజీ నేపథ్యంలో ఏయే రంగాల్లో పెట్టుబడితో అధిక రాబడి ఆర్జించవచ్చో? ఓ సారి తెలుసుకుందాం. ఆర్టిఫిషియల్ టెక్నాలజీ అభివృద్ధి చెందుతున్నందున ఈ రంగం అభివృద్ధికి పెట్టే పెట్టుబడి రాబోయే సంవత్సరాల్లో గణనీయమైన రాబడిని అందిస్తుంది. 2024 ప్రైవేట్ పెన్షన్ బేరోమీటర్ నివేదికలో క్యాపిటల్ గ్రూప్ విశ్లేషకులు పేర్కొన్న అనేక ప్రాంతాలలో ఏఐ ఒకటిగా. కొలంబియా థ్రెడ్‌నీడిల్, క్యాపిటల్ గ్రూప్‌ల సహకారంతో రూపొందించిన నివేదికలో కృత్రిమ మేధస్సు, ఆరోగ్య సంరక్షణ సేవలు, ప్రపంచ వాణిజ్య మార్పులు, వ్యవసాయంలో భవిష్యత్తు పెట్టుబడి ఎంపికలు ఉన్నాయి. రాబోయే సంవత్సరాల్లో ఏఐ అన్ని రంగాల్లో విస్తరిస్తుందని నిపుణులు భావిస్తున్నారు.



తయారీ లేదా ఆరోగ్య సంరక్షణలో అయినా ఏఐ ప్రతిచోటా ప్రత్యేక ముద్రను వేస్తుందని వివరిస్తున్నారు. అమెజాన్ వంటి పెద్ద కంపెనీలు ఏఐ పవర్డ్ రోబోట్‌లను తయారు చేస్తున్నాయి. ఇవి పనిని చాలా వేగంగా, సులభంగా చేస్తాయి. ఏఐ వల్ల ఉద్యోగాల్లోనూ పెద్ద సంక్షోభం ఏర్పడుతుందనేది వేరే విషయం. టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్), ఇన్ఫోసిస్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, టెక్ మహీంద్రా, టాటా ఎల్క్సి వంటి భారతదేశంలో ఏఐపై పని చేస్తున్నాయి.

ఆరోగ్య సంరక్షణ సేవల రంగం కూడా వేగంగా మారుతోంది. ఒక కొత్త సాంకేతికత సెల్ థెరపీ, దీనిలో కణాలు శరీరం వెలుపల మారుస్తారు. ముఖ్యంగా వ్యాధిని నయం చేయడానికి సెల్ థెరపీ కీలక పాత్ర పోషిస్తుంది. క్యాన్సర్, మధుమేహం వంటి వ్యాధుల చికిత్సను సులభతరం చేసే జీన్ సైలెన్సింగ్ వంటి సాంకేతికతలపై పరిశోధనలు జరుగుతున్నాయి. పెద్ద పెద్ద ఫార్మాస్యూటికల్ కంపెనీలు ఈ దిశగా పెద్దఎత్తున పెట్టుబడి పెడుతున్నాయి. ఈ నేపథ్యంలో ఆ కంపెనీలలో పెట్టుబడి పెట్టడం దీర్ఘకాలికంగా మెరుగ్గా ఉంటుంది. కరోనా కాలం నుండి ప్రపంచవ్యాప్తంగా వస్తువుల సరఫరా పెద్ద మార్పులు వచ్చాయి. ప్రస్తుతం కంపెనీలు చైనాకు దూరంగా ఇతర దేశాలలో వస్తువులను తయారు చేయడం ప్రారంభించాయి. ఆగ్నేయాసియా, లాటిన్ అమెరికా దేశాలు దీని వల్ల లబ్ధి పొందుతున్నాయి. ఈ విషయంలో మెక్సికో ముందంజలో ఉంది. ముఖ్యంగా మంచి మౌలిక సదుపాయాల కారణంగా చైనాకు చెందిన కొన్ని కంపెనీలు భారతదేశంలో పెట్టుబడులు పెట్టడం ప్రారంభించాయి. అలాగే వ్యవసాయ రంగంలో కొత్త టెక్నాలజీల సాయంతో రైతులు మరింత దిగుబడి సాధిస్తున్నారు. ప్రెసిషన్ అగ్రికల్చర్ అనే సాంకేతికతలో పంటల ప్రతి అవసరాన్ని పొలాల్లో సెన్సార్‌లను అమర్చడం ద్వారా గుర్తించడం ద్వారా పంట దిగుబడిని 30 శాతం వరకు పెంచడానికి సహాయపడుతుంది. దీంతోపాటు కొత్తరకం విత్తనాలను అభివృద్ధి చేసే పనులు కూడా కొనసాగుతున్నాయి. బేయర్ లాంటి కంపెనీలు ఈ రంగంలో ముందుకు సాగుతున్నాయి. ఇలాంటి కంపెనీల్లో పెట్టుబడితో పెట్టుబడిదారులు అధిక లాభాలను పొందవచ్చు.

# ఈ ఫండ్‌లో ఇన్వెస్ట్ చేస్తే కనకవర్షమే.. పెట్టుబడిదారులూ ఓ లుక్కేయండి..

దీర్ఘకాలంలో అధిక రాబడి పొందటానికి సమర్థవంతమైన, నమ్మకమైన పెట్టుబడి మార్గాలను ఎంపిక చేసుకోవడం చాలా ముఖ్యం. చాలామంది బ్యాంకుల్లోని ఫిక్స్ డ్ డిపాజిట్ పథకాలలో డబ్బులను పెట్టుబడి పెడతారు. నిర్ణీత కాలానికి వడ్డీతో పాటు అసలు తీసుకునే అవకాశం ఉంటుంది. వీటితో పాటు ఇటీవల మ్యూచువల్ ఫండ్స్ పై ప్రజలకు అవగాహన పెరిగింది. దీర్ఘకాలంలో అధిక రాబడి వచ్చే అవకాశం ఉండడమే దీనికి కారణం. అయితే వీటిలో పెట్టుబడి పెట్టే ముందు అనేక అంశాలను జాగ్రత్తగా పరిశీలించాలి. మెరుగైన రాబడి ఇస్తున్న ఫండ్ ను ఎంపిక చేసుకోవాలి. అప్పుడు మీ పెట్టుబడికి తగిన రాబడిని అందు కోగలుగుతారు. అలాంటి వాటిలో ఐసీఐసీఐ ప్రుడెన్షియల్ అసెట్ అలోకేటర్ ఫండ్ ఒకటి. దీని ద్వారా మీరు ఎలా సంపదను పెంచుకోవచ్చో తెలుసుకుందాం. స్థిరమైన పెరుగుదల.. ఐసీఐసీఐ ప్రుడెన్షియల్ అసెట్ అలోకేటర్ ఫండ్ కొంతకాలంగా స్థిరమైన మెరుగుదలను కనబరుస్తోంది. దీర్ఘకాలంలో సంపద సృష్టించాలనుకునే వారికి చాలా మంచి ఎంపికగా మారింది. ఉదాహరణకు ఈ ఫండ్ లో 2003లో రూ. 1 లక్ష పెట్టుబడి పెట్టి ఉంటే, ఈ రోజు ఆ డబ్బు రూ.11.13 లక్షలు అవుతుంది. దీని ద్వారా దాదాపు 12.39 శాతం వార్షిక రాబడి అందుతోంది. ఈ ఫండ్ గతేడాది కూడా లాభాలలో నడిచింది. రూ. 10 వేల పెట్టుబడిని రూ.14,819 చేసింది. ఐదేళ్లలో అదే మొత్తం రూ.19,971కి పెరుగుతుంది. అంటే మీ పెట్టుబడిని దాదాపు రెట్టింపు చేస్తుంది. ఫండ్ కేటాయింపులు.. ఈ ఫండ్ ప్రధానంగా స్టాక్ మార్కెట్, బంగారం, ఆస్తిలో మీ డబ్బును పెట్టుబడి పెడుతుంది. ఈ మూడు మార్గాల ద్వారా మీ రాబడి గణనీయంగా పెరుగుతుంది. తద్వారా దీర్ఘకాలంలో రాబడికి దోహదపడుతుంది. ఈ ఫండ్ తన పెట్టుబడులలో 35 నుంచి వంద శాతం వరకూ రుణ రహిత ఎంపికలకు కేటాయిస్తుంది. పెట్టుబడిదారులు లాభాలను పెంచుకుంటూ పన్నులపై ఆదా చేయడానికి వీలు కల్పిస్తుంది. 2024 బడ్జెట్లో ప్రవేశపెట్టిన మార్పుల కారణంగా దీర్ఘకాలిక మూలధన లాభాలపై 12.5 శాతం ఫ్లాట్ రేటుతో పన్ను విధిస్తున్నారు. దీని నుంచి పెట్టుబడిదారులు కనీసం 24 నెలల పాటు ఫండ్‌లో పెట్టుబడి పెట్టాలి. వడ్డీపై కూడా రాబడి.. మరో విషయం ఏమిటంటే కొనుగోలు చేసిన, మరొక పథకం నుంచి మారిన యూనిట్లను రీడీమ్ చేసినా, అలాట్‌మెంట్ చేసిన ఒక సంవత్సరంలోపు స్విచ్ చేసినా ఎటువంటి రుసుము లేకుండా 30 శాతం యూనిట్లను



విత్‌డ్రా చేసుకోవచ్చు. ఈ ఫీచర్ కారణంగా చాలా ఫ్లెక్సిబిలిటీ లభిస్తుంది. పెట్టుబడిదారులు అత్యవసర పరిస్థితుల్లో ఛార్జీలు లేకుండా తమ పెట్టుబడిలో కొంత భాగాన్ని యాక్సెస్ చేయడానికి వీలు కలుగుతుంది. ప్రధానంగా సమ్మేళనం వడ్డీ అనేది మునుపటి కాలాల నుంచి ప్రధాన, సేకరించిన వడ్డీ రెండింటిపై లెక్కిస్తారు. అంటే వడ్డీ అదనపు వడ్డీని సృష్టించడం మొదలు పెడుతుంది దీని వల్ల మీ పెట్టుబడి విపరీతంగా పెరిగే అవకాశం కలుగుతుంది. ఎంపికే కీలకం.. మార్కెట్లో వివిధ రకాల పెట్టుబడి మార్గాలు, అవకాశాలు ఉంటాయి. వాటిలో మీ ఆర్థిక లక్ష్యాలు, రిస్క్ టాలరెన్స్ కు అనుగుణంగా ఉండే వాటిని ఎంపిక చేసుకోవడం చాలా అవసరం. అదే మీ విజయానికి పునాది అని చెప్పవచ్చు. బలమైన రాబడిని అందించే ట్రాక్ రికార్డ్ ఉన్న మ్యూచువల్ ఫండ్‌లను అన్వేషించడం చాలా కీలకం.

## ఎరుపు రంగు కారు నంబర్ ప్లేట్ ఎవరు వినియోగిస్తారో తెలుసా? మీకు తెలియని ఎన్నో ఆసక్తికర విషయాలు




కారు ఉంటే దానికి నంబర్ ప్లేట్ తప్పక ఉంటుంది. 'మోటార్ వెహికల్ యాక్ట్ 1988' ప్రకారం ప్రతి వాహనం నంబర్ ప్లేట్‌పై స్థానిక కార్యాలయం జారీ చేసిన వాహనం రిజిస్ట్రేషన్ నంబర్ ఉంటుంది. కానీ ఈ నంబర్ ప్లేట్లన్నీ ఒకే రంగులో కాకుండా విభిన్న రంగులతో ఉంటాయి. ఒకటి నలుపు, మరొకటి పసుపు. అధికంగా కారులకు తెలుపు లేదా పసుపు రంగు ప్లేట్లు వాడతారని చాలా మందికి తెలుసు. అయితే మిగిలిన రంగుల అర్థం ఏమిటో తెలుసా? బ్లాక్ కలర్ నంబర్ ప్లేట్.. ఈ రకమైన బ్లాక్ కలర్ బోర్డ్‌లో వాహనం రిజిస్ట్రేషన్ నంబర్ పసుపు రంగులో ఉంటుంది. నలుపురంగు నంబర్ ప్లేట్లు ఉన్న కార్లను వ్యాపారం కోసం ఉపయోగిస్తారు. వీరు అద్దె కారును కొనుగోలు చేస్తే, అది నల్ల నంబర్ ప్లేట్‌తో వస్తుంది. ఈ ప్లేట్ సాధారణంగా లగ్జరీ హోటళ్లలో ఉపయోగిస్తుంటారు. అయితే బ్లాక్ నంబర్ ప్లేట్ ఉన్న వాహనాన్ని నడపడానికి డ్రైవర్ కమర్షియల్ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాల్సిన అవసరం లేదు. బ్లూ నంబర్ ప్లేట్లు.. విదేశీ దౌత్యవేత్తలను రవాణా చేయడానికి నీలం నంబర్ ప్లేట్‌లతో కూడిన వాహనాలు ఉపయోగిస్తారు. వాటిపై వివిధ రకాల కోడ్‌లు ఉంటాయి. ఈ కోడ్‌లు.. ఐక్యరాజ్యసమితి కోసం కాన్సులర్ కార్ప్స్ కోసం డిప్లొమాటిక్ కార్ప్స్ కోసం అని ఉంటాయి.రెడ్ నంబర్ ప్లేట్.. కార్యాలయం నుంచి శాశ్వత రిజిస్ట్రేషన్ నంబర్ వచ్చేంత వరకు మన దేశంలో జారీ చేసే తాత్కాలిక నంబర్ ప్లేటు ఇది. ఆ సంఖ్య సాధారణంగా రెడ్ కలర్ నంబర్ ప్లేట్ బోర్డుపై ఇస్తారు. కానీ ఇలాంటి తాత్కాలిక నంబర్లకు ఒక నెల మాత్రమే చెల్లుబాటు ఉంటుంది. అయితే ప్రతి రాష్ట్రానికి తాత్కాలిక నమోదుకు సంబంధించి దాని స్వంత నియమాలు ఉన్నాయి. చాలా రాష్ట్రాల్లో ఎరుపు నంబర్ ప్లేట్లు ఉన్న కార్లను రోడ్డుపైకి అనుమతించరు. గ్రీన్ నంబర్ ప్లేట్.. ఈ నంబర్ ప్లేట్ పూర్తిగా ఎలక్ట్రిక్ వాహనాలకు ఉపయోగిస్తారు. ఎలక్ట్రిక్ కార్లు, బైక్‌లు, ఈ-రిక్షాలు, బస్సులకు ఈ రంగు నంబర్ ప్లేట్‌లతో ఉంటాయి. దానిపై తెల్ల అక్షరాలతో కారు నంబర్ రాసి ఉంటుంది. పసుపు నంబర్ ప్లేట్.. ఈ నంబర్ ప్లేట్ అందరికీ సుపరిచితమే. ఈ రంగు నంబర్ ప్లేట్లు వాణిజ్య అవసరాల కోసం ఉపయోగించే వాహనాలపై ఉంటాయి. టాక్సీలు, ప్రైవేట్ క్యాబ్‌లు, ట్రక్కులు, బస్సులలో పసుపు రంగు నంబర్ ప్లేట్లు ఉంటాయి. కమర్షియల్ పర్మిట్ కలిగిన వాహనాలకు పసుపు రంగులో నంబర్ ప్లేట్ ఉంటుంది. వైట్ కలర్ నంబర్ ప్లేట్.. ఈ నంబర్ ప్లేట్ మనదేశంలో సర్వసాధారణం. వీటిపై నల్ల అక్షరాలతో వాహనం నంబర్ రాసి ఉంది. ఇటువంటి వాహనాలను వ్యక్తిగత అవసరాలకు మాత్రమే ఉపయోగిస్తారు. సాధారణంగా కారు కొనుగోలు చేసిన వారందరికీ ఈ బోర్డు వస్తుంది. పైకి బాణం ఉన్న నంబర్ ప్లేట్లు.. పైకి బాణం ఉన్న నంబర్ ప్లేట్లు రక్షణ సిబ్బంది, రక్షణ మంత్రిత్వ శాఖకు చెందినవి. వీటితో సంబంధం ఉన్న వ్యక్తులు మాత్రమే ఈ ప్రత్యేక నంబర్ ప్లేట్‌ని ఉపయోగించడానికి అనుమతిస్తారు. అశోక స్థంభం ఉన్న రెడ్ నంబర్ ప్లేట్లు.. ఈ రకమైన నంబర్ ప్లేట్‌లను సామాన్య ప్రజలు, మంత్రులు, అధికారులు ఉపయోగించడానికి వీలులేదు. భారత రాష్ట్రపతి,ప్రతి రాష్ట్ర గవర్నర్ కార్లకు మాత్రమే ఎరుపు రంగు నంబర్ ప్లేట్లు ఉంటాయి. తమ వాహనాలపై భారతీయ చిహ్నం అశోక స్తంభాన్ని ప్రదర్శించడం దీని ప్రత్యేకత.

## బైక్ ధరతో కారు కొనేయొచ్చు.. అది కూడా ఎలక్ట్రిక్, ఎంతంటే



కారు కొనుక్కోవాలని ప్రతీ ఒక్కరి కోరిక. మధ్య తరగతి ప్రజలు కూడా ఇటీవల కార్లను వినియోగిస్తున్నారు. బ్యాంకులు రుణాలు ఇస్తుండడం, సెకండ్ హ్యాండ్ కార్ల మార్కెట్ కూడా పెరగడంతో చాలా మంది కార్లను కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. అయితే ఇప్పటికీ చాలా మంది ధర, మెయింటెనెన్స్‌కు భయపడి కారు కొనుగోలు చేయడానికి వెనుకడుగు వేస్తుంటారు. అయితే ఒక హై ఎండ్ బైక్ ధరలో కారు వస్తే ఎలా ఉంటుంది. అది కూడా ఒక ఎలక్ట్రిక్. దీనిని నిజం చూసి చూపించింది ఇండోర్ రాష్ట్రానికి చెందిన వింగ్స్ ఈవీ అనే భారీ ఆటోమొబైల్ కంపెనీ. కేవలం రూ. 2 లక్షలకే ఒక బుల్లి ఎలక్ట్రిక్ కారును పరిచయం చేసింది. రాబిన్ ఈవీ పేరుతో తీసుకొస్తున్న ఈ కారును జీరో పొల్యూషన్‌తో పాటు తక్కువ ధరలో తీసుకురావడం విశేషం. ఒక పెద్ద సైజ్ బైక్‌ను పోలి ఉన్న ఈ కారు ప్రీ బుకింగ్స్ మొదలయ్యాయి. రూ. 5 వేలు ముందస్తుగా చెల్లించి కారును బుక్ చేసుకోవచ్చు. తొలి ఏడాదిలో 3 వేల యూనిట్స్‌ని విక్రయించాలన్న లక్ష్యంతో కంపెనీ ఉంది. బెంగళూరులో ఇప్పటికే 300కిపైగా టెస్ట్ డ్రైవ్‌లను నిర్వహించారు. తొలికారును 2025లో లాంచ్ చేయనున్నారు. చెన్నై, హైదరాబాద్, బెంగళూరు వంటి నగరాల్లో తొలుత వీటిని అందుబాటులోకి తీసుకొచ్చే అవకాశాలు ఉన్నాయి. ఇక ధర తక్కువ అని ఫీచర్ల విషయంలో ఎలాంటి రాజీ పడాల్సిన పనిలేదు. ఈ కారు బేస్ వేరియంట్ ఒక్కసారి ఛార్జ్ చేస్తే 65 కి.మీ రేంజ్ ఇస్తుంది. టాప్ వేరియంట్ విషయానికొస్తే సింగిల్ ఛార్జ్‌తో ఏకంగా 90 కి.మీలు దూసుకెళ్లొచ్చు. రోజూ ఆఫీసుతో పాటు ఇతర పనులకు వెళ్లే వారికి ఈ కార్ బెస్ట్ ఆప్షన్‌గా చెప్పొచ్చు. పార్కింగ్ విషయంలో కూడా టెన్షన్ ఉండదు. ఈ కారు పొడవు.. ఒక రాయల్ ఎన్‌ఫీల్డ్ బైక్ అంత ఉంటుంది. కారు ఇద్దరూ కంఫర్ట్‌గా కూర్చోవచ్చు. వెనకాల అయితే మరో చిన్న పిల్లాడు కూర్చునే అవకాశం ఉంటుంది. ఈ కారు ఆటోమెటిక్ ట్రాన్స్‌మిషన్‌తో వస్తుంది ఎలాంటి గేర్లు ఉండవు. భద్రత విషయంలో కూడా ఈ కారు ప్రాధాన్యత ఇచ్చింది. సీట్ బెల్ట్, ఆడియో అలర్ట్స్, సేఫ్టీ వాయిలేషన్ అలర్ట్ వంటి అధునాతన ఫీచర్లను అందించారు. ఇక ఈ కారును మొత్తం మూడు వేరియంట్స్‌లో తీసుకొస్తున్నారు. ఈ కారు బేస్ వేరియంట్ రాబిన్ ఈవీ 'ఈ' వేరియంట్ ధర రూ. 1,99,000గా ఉండనుంది. ఇందులో ఏసీ ఉండదు. ఇక మరో వేరియంట్ 'ఎస్' ధర రూ. 2,49,000గా ఉండనుంది. ఇందులో కేవలం బ్లోయర్ మాత్రమే ఉంటుంది. ఇక టాప్ వేరియంట్ 'ఎక్స్' ధరను రూ. 2,99,000గా నిర్ణయించారు. ఇందులో ఏసీతో పాటు మరికొన్ని ఫీచర్స్ అందించనున్నారు.

# వ్యాపారం

## వాళ్ల జీతాల్లో కోత.. గుడ్ గవర్నెన్స్‌లో భాగంగా పేటీఎం కీలక నిర్ణయం..




ఫిన్‌టెక్ కంపెనీ ఆర్థిక పరిస్థితిని బలోపేతం చేయడానికి నిరంతరం కృషి చేస్తోంది. ఇందుకోసం ఇటీవల పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. ఈ క్రమంలో ఇటీవల వార్షిక సర్వసభ్య సమావేశం కి ముందు కీలక నిర్ణయాన్ని ప్రకటించింది. ఇందులో బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ల వార్షిక చెల్లింపులు (గౌరవ వేతనం లేదా జీతం) తగ్గించాలని కంపెనీ ప్రతిపాదించింది. స్టాక్ మార్కెట్‌కు అందించిన సమాచారంలో, మాతృ సంస్థ 97 కమ్యూనికేషన్స్, దాని బోర్డు డైరెక్టర్ల జీతాన్ని సవరించే పనిలో ఉన్నట్లు తెలిపింది. కంపెనీ12 సెప్టెంబర్ 2024న జరగనుంది. దీనికి ముందు కంపెనీ బోర్డు ఈ ప్రతిపాదనపై చర్చించాలని నిర్ణయించింది. సుపరిపాలనకు కట్టుబడిన పేటీఎం.. ఆర్థిక క్రమశిక్షణ, సుపరిపాలనకు కట్టుబడి ఉందని తెలిపారు. అందువల్ల, బోర్డు సభ్యుల జీతం కోసం కొత్త ఫ్రేమ్‌వర్క్‌ను సిద్ధం చేస్తోంది. దీనిపై సమయంలో వాటాదారుల అనుమతి కూడా తీసుకుంటుంది. సవరించిన జీతాన్ని, ప్రతి నాన్-ఎగ్జిక్యూటివ్ ఇండిపెండెంట్ డైరెక్టర్ల వార్షిక చెల్లింపులు గరిష్టంగా రూ. 48 లక్షలుగా ఉంటుందని కంపెనీ ప్రతిపాదించింది. ఇందులో రూ.20 లక్షల ఫిక్స్‌డ్ కాంపోనెంట్ ఉంటుంది. కొత్తగా సవరించిన జీతం ఏప్రిల్ 1, 2024 నుంచి అమలులోకి వస్తుంది. మార్కెట్‌లోని ఇతర కంపెనీలను పరిశీలించిన తర్వాతే కంపెనీ ఈ నిర్ణయం తీసుకున్నట్లు కంపెనీ తెలిపింది. మార్కెట్‌లోని ఇతర సారూప్య రంగాలకు చెందిన కంపెనీల వేతన నిర్మాణాన్ని దృష్టిలో ఉంచుకుని కొత్త జీతాల నిర్మాణం తయారు చేసినట్లు కంపెనీ తెలిపింది. ప్రస్తుతం కంపెనీ నాన్ ఎగ్జిక్యూటివ్ ఇండిపెండెంట్ డైరెక్టర్ అశిత్ రంజిత్ లీలానీ వార్షిక వేతనం రూ.1.65 కోట్లు, గోపాల్ సముద్రం శ్రీనివాసరాఘవన్ సుందరరాజన్ వార్షిక వేతనం రూ.2.07 కోట్లుగా ఉంది.

## ఇలా చేస్తే మీ క్రెడిట్ స్కోర్‌ను పరుగులు పెడుతుంది.. చిన్న చిట్కాలే కానీ రిజల్ట్ పక్కా..




జీవితంతో ఉన్నత స్థానానికి చేరుకోవాలని, ఆర్థికంగా విజయం సాధించాలని ప్రతి ఒక్కరూ కోరుకొంటారు. అందుకోసం చాలా రకాలుగా శ్రమిస్తారు. అనుకున్న లక్ష్యాన్ని సాధించడానికి అనేక ప్రణాళికలు వేసుకుంటారు. వాటిలో బలమైన క్రెడిట్ స్కోర్‌ను నిర్మించుకోవడం కూడా ఒకటి. ఆర్థిక స్థిరత్వం, భవిష్యత్తులో మెరుగైన ఆర్థిక అవకాశాలను పొందేందుకు అది చాలా అవసరం. మెరుగైన క్రెడిట్ స్కోర్ కారణంగా అనుకూలమైన రుణ నిబంధనలు, తక్కువ వడ్డీ రేట్లు తదితర ప్రయోజనాలు కలుగుతాయి. అయితే క్రెడిట్ స్కోర్‌ను ఎలా పెంచుకోవాలో చాలామందికి తెలియదు. ముఖ్యంగా యువతకు ఈ విషయంపై అవగాహన ఉండదు. ఈ ఐదు చిట్కాలను పాటించి క్రెడిట్ స్కోర్ ను మెరుగుపర్చుకోవచ్చు. చిన్న రుణాలు.. క్రెడిట్ స్కోర్ పెంచుకోవడానికి చిన్న టికెట్ రుణాలు చాలా ఉపయోగపడతాయి. వాటిని తీసుకోవడాన్ని ప్రారంభించాలి. చిన్న టికెట్ రుణాలు అంటే చెల్లించడానికి చాలా సులభంగా ఉండే చిన్న రుణాలు. వీటిని తీసుకున్న తర్వాత ప్రతినెలా వాయిదాలు సక్రమంగా చెల్లించాలి. చిన్న రుణాలే కాబట్టి ఆర్థిక భారం ఉండదు. వీటి వాయిదాలను విజయవంతంగా చెల్లిస్తున్నప్పుడు మీ క్రెడిట్ స్కోర్ పెరుగుతూ ఉంటుంది. సకాలంలో క్రెడిట్ చెల్లింపులు.. సకాలంలో క్రెడిట్ చెల్లింపులు చేయడ వల్ల క్రెడిట్ స్కోర్ పెరుగుతుంది. కాబట్టి ఈ విషయంలో చాలా జాగ్రత్తగా వ్యవహరించాలి. మీరు చెల్లింపు కోసం సముచితంగా లేరని భావిస్తే, రుణంగా పరిగణించండి. దీనికి తక్కువ వడ్డీతో పాటు సులభ వాయిదాలు ఉంటాయి. మీరు సక్రమంగా క్రెడిట్ చెల్లింపులు చేయకపోతే ఆ ప్రభావం క్రెడిట్ స్కోర్ పై పడుతుంది. అది తగ్గిపోయే ప్రమాదం కూడా ఉంది. క్రెడిట్ కార్డులు.. చాలా మంది ఎక్కువ కార్డులను తీసుకుంటారు. దీనివల్ల నెలవారీ చెల్లింపులను ట్రాక్ చేయడం కష్టంగా మారుతుంది. ఒక్కోసారి మర్చిపోయే అవకాశం కూడా ఉంటుంది. ఆర్థికంగా భారంగా కూడా మారవచ్చు. మీరు ఇలాంటి పరిస్థితిలో ఉంటే అన్ని చెల్లింపులను మూసివేయడానికి వ్యక్తిగత రుణంగా మార్చుకోవచ్చు. ఈ విధంగా మీరు బిల్డింగ్ క్రెడిట్‌ను మరింత సులభతరం చేసే ఒక చెల్లింపును ఎంపిక చేసుకోవచ్చు. క్రెడిట్ నివేదిక. మీ క్రెడిట్ నివేదికను క్రమం తప్పకుండా అర్థం చేసుకోవాలి. ఎప్పటికప్పుడు తనిఖీ చేయాలి. మీరు ఆర్థికంగా ఎంత బాధ్యతగా ఉంటున్నారో క్రెడిట్ స్కోర్ తెలియజేస్తుంది. దాన్ని మరింతపెంచుకోవడానికి మీ క్రెడిట్ నివేదికను క్రమం తప్పకుండా సమీక్షించాలి. పెట్టుబడులు.. జీవితంతో ముందుకు వెళ్లడానికి రుణాలు తీసుకోవడం కూడా చాలా అవసరం. అయితే వాటిని ఎందుకు ఉపయోగిస్తున్నారో తెలుసుకోవాలి. వ్యాపారం తదితర వాటిలో పెట్టుబడి పెట్టడం వల్ల మీ ఆర్థిక స్థితిని మెరుగుపర్చుకోవచ్చు. క్రెడిట్ స్కోర్ ఎక్కువగా ఉంటే మీకు తక్కువ వడ్డీకే రుణాలు లభిస్తాయి. మీ ఆర్థిక స్థితిని మెరుగుపర్చుకోవడానికి, మీ జీవనశైలిని పెంచుకోవడానికి రుణాలను ఉపయోగించండి.

Crime News దిక్రైమ్ న్యూస్ తెలుగు దినపత్రిక

# చదువుల తల్లులకు 'అమృత' హస్తం..

**నీట్ లో మెరిసిన పేదింటి బిడ్డలు..**
**ఎంబీబీఎస్ చదువుకు అమృత హాస్పిటల్ అధినేత డాక్టర్ బాబురావు చేయూత**
**హాస్పిటల్ 7వ వార్షికోత్సవం సందర్భంగా ఇద్దరు వైద్య విద్యార్థులకు రూ.25వేలు అందజేత**



**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, :** ఓ పక్క పేదరికం వెంటాడుతున్నా... మొక్కవోని పట్టుదల వారిది. తమ తల్లిదండ్రుల కష్టాలు తీర్చాలని.. ఎంతో మంది నిరుపేదలకు తమ వంతు సేవ చేయాలన్న లక్ష్యంతో కఠోర అకుంఠిత దీక్షతో చదివారు. చివరికి నీట్ పరీక్షలో మెరిసి వైద్య కళశాలల్లో సీటు సాధించారు. వారి ప్రతిభను గుర్తించి.. వారి ఆర్థిక పరిస్థితి తెలుసుకుని ఉన్నత చదువులకు కొత్తగూడెం పట్టణ పరిధి లోని అమృత మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ అధినేత డాక్టర్ బాబూరావు చేయూత అందించారు. హాస్పిటల్ 7వ వార్షికోత్సవం సందర్భంగా ఇరువురి వైద్య విద్యార్థులకు రూ. 25వేలు ఆర్థిక సాయం చేసి మరోమారు తన దాతృత్వాన్ని చాటుకున్నారు. ఇందుకు సంబంధించి వివరాల్లోకి వెళ్తే.. ఖమ్మం జిల్లా తల్లాడ మండల పరిధిలోని అన్నారుగూడెం గ్రామానికి చెందిన గొడ్ల బాబు, వసంత దంప దంపతులకు ముగ్గురు ఆడపిల్లలు. డైలీ పనిచేస్తేనే వీరికి పూట గడిచేది. తన పడ్డ కష్టాన్ని పిల్లలకు తెలియకుండా ఉన్నత చదువులు చదివించాలని లక్ష్యంతో ఇద్దరు ఎంతో శ్రమించి వారిని చదివిస్తున్నారు. అమ్మానాన్న కలలను నిజం చేయాలన్న లక్ష్యంతో గొడ్ల సంధ్యారాణి ఎంతో శ్రమించి చదువుల రాణిస్తూ నీట్ పరీక్షలో ఉత్తీర్ణత సాధించి కళాశాలలో సీటు దక్కించుకుంది. ఈ విషయం తెలుసుకున్న అమృత హాస్పిటల్ అధినేత డాక్టర్ బాబురావు సంధ్యారాణి చదువుల నిమిత్తం 15000 రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఏన్కూరు మండలం రేపల్లెవాడ గ్రామానికి చెందిన మేడి రాములు కుమార్తె, మరోవైద్య విద్యార్థి మేడి నాగేశ్వరి మీ ఇంట్లో మెరిసి 2000 ర్యాంక్ సాధించి వరంగల్ కాకతీయ మెడికల్ కాలేజీలో సీటు దక్కించుకుంది. ఆమె ప్రతిభను గుర్తించి డాక్టర్ బాబురావు 10 వేల రూపాయలు అందజేశారు. ఈ సాయాన్ని ప్రముఖ అమృత మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్యురాలు డాక్టర్ జయ వారికి అందజేశారు. ఈ సందర్భంగా ఇరువురి విద్యార్థులు మాట్లాడుతూ.. మా కష్టాన్ని గుర్తించి ప్రతిభను ప్రోత్సహించాలన్న లక్ష్యంతో మా పై చదువులకు ఆర్థిక సాయం అందజేసిన అమృత హాస్పిటల్ అధినేత ప్రముఖ వైద్యులు డాక్టర్ బాబూరావుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సాయం ద్వారా మరింత ఉన్నత చదువులు చదువుకొని పవిత్ర వైద్యులుగా సమాజానికి తమ వంతు సేవలు అందిస్తామని తెలియజేశారు. అనంతరం విద్యార్థుల తల్లిదండ్రులు డాక్టర్ బాబూరావుకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ గుండె వైద్య నిపుణులు డాక్టర్ సునీల్ కుమార్, ప్రముఖ ఛాతి వైద్య నిపుణులు డాక్టర్ జె. మౌనిక, డాక్టర్ దీపన్ రాజ్, సీనియర్ కిడ్నీ వైద్య నిపుణులు డాక్టర్ రాహుల్ పాటిబండ్ల, ఆస్పత్రి సిబ్బంది రాహుల్, సాయి, స్టాఫ్ నర్సులు తదితరులు పాల్గొన్నారు.

**ఘనంగా ఏడో వార్షికోత్సవం..**

అమృత మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ స్థాపించి ఏడు వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా హాస్పిటల్ లో వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమృత హాస్పిటల్ ప్రముఖ వైద్యులు డాక్టర్ జయ కేక్ కట్ చేశారు. అనంతరం ఆసుపత్రి సిబ్బందికి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు ఆస్పత్రి యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేశారు.



# ప్రణాళిక ప్రకారం ఆలయ విస్తరణ పనులు పూర్తి చేయాలి

**రాజన్న ఆలయ అభివృద్ధిపై జిల్లా కలెక్టర్ సమీక్ష**
**భీమేశ్వరాలయంలో అభివృద్ధి పనుల పరిశీలన**



**వేములవాడ, అక్టోబర్ 07 () :**తెలంగాణలోనే అతిపెద్ద శైవ క్షేత్రమైనవేములవాడ శ్రీ రాజ రాజేశ్వర స్వామి ఆలయం విస్తరణ, అభివృద్ధి పనులు ప్రణాళిక ప్రకారం పూర్తి చేయాలని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ ఎం. హరిత ఆదేశించారు. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయం విస్తరణ, అభివృద్ధిపై ఆలయ అతిథి గృహంలో వీటీఏడీఏ, ఆలయ అధికారులు, అర్చకులు, ఆర్ అండ్ బీ, రెవెన్యూ, మున్సిపల్ శాఖల అధికారులతో కలెక్టర్ మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆలయ విస్తరణ, అభివృద్ధిపై రూపొందించిన నమూనాను కలెక్టర్ కు క్షేత్ర ఆర్కిటెక్ట్ సూర్య నారాయణ మూర్తి విపులంగా వివరించారు. ప్రస్తుతం ఉన్న భవనాల కూల్చివేత పనులు, ప్రణాళిక ప్రకారం చేపడుతున్న చర్యలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దక్షిణ కాశీగా పేరుగాంచిన వేముల వాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి వచ్చే భక్తులకు మెరుగైన సదుపాయాలు, మౌలిక వసతులు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆలయ విస్తరణ, అభివృద్ధి పనులకు వీటీఏడీఏ ఆద్వర్యంలో శ్రీకారం చుట్టిందని తెలిపారు. వచ్చే మేడారం సమ్మక్క - సారలమ్మ జాతరకు ముందు వేముల వాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి వచ్చే భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఇబ్బందులు కలగకుండా పనులు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ నెలలో శృంగేరి పీఠాధిపతులు రానున్న సందర్భంగా అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. సాధ్యాసాధ్యాలను పరిశీలించి పనులు ప్రణాళికా బద్ధంగా చేపట్టాలని, క్షేత్ర స్థాయిలో ఏమైనా ఇబ్బందులు ఉంటే వెంటనే యంత్రాంగం దృష్టికి తీసుకు రావాలని కలెక్టర్ ఆదేశించారు. అంతకు ముందు శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని కలెక్టర్ దర్శించు కున్నారు. ఆలయ అర్చకులు వారికి పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. అనంతరం కళ్యాణ మండపంలో వేద పండితులు, ఆలయ అర్చకులు కలెక్టర్ కు ఆశీర్వచనం చేశారు. వారికి ఆలయ ఈఓ రమాదేవి ప్రసాదం అందజేశారు. చేపడుతున్న కట్టడాల కూల్చివేత పనుల ను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.

**భీమేశ్వర ఆలయంలో క్షేత్ర స్థాయిలో పరిశీలన**

భీమేశ్వర ఆలయంలో భక్తుల సౌకర్యార్థం అభిషేకం, అన్న పూజ, కోడె క్యూలైన్లో, కౌంటర్స్, ప్రసాదం తయారీ విభాగం, నిత్య కళ్యాణము, సత్యనారాయణ వ్రతం మండపంతో పాటు పలు ప్రదేశాలను ఆలయ అధికారులు, ఇంజనీరింగ్ విభాగాల అధికారులతో కలిసి క్షేత్ర స్థాయిలో కలెక్టర్ పరిశీలించారు. ఈ సమావేశంలో ఆర్బీ సీఈ రాజేశ్వర్ రెడ్డి, ఆలయ ఈఓ ఎల్.రమాదేవి, క్షేత్ర ఆర్కిటెక్ట్ సూర్య నారాయణ మూర్తి, ఆర్బీ ఈఈ నరసింహ చారి, మున్సిపల్ కమిషనర్ అన్వేష్, తహసీల్దార్ విజయ ప్రకాష్ రావు, వీటీఏడీఏ సెక్రటరీ అన్సార్, ఆలయ ఇన్చార్జి స్థానాచారి నమిలికొండ ఉమేష్, ప్రధాన అర్చకులు ఈశ్వర గారి సురేష్, ఉప ప్రధాన అర్చకులు చంద్రగిరి శరత్, ఆలయ ఈ ఈ రాజేష్ , అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రిజర్వాయర్ల కై సీఎంను కలిసిన ఎమ్మెల్యే



**వనపర్తి ప్రతినిధి, అక్టోబర్ 7 :** కొత్త రిజర్వాయర్ల ఏర్పాటుపై వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి సీఎం రేవంత్ రెడ్డిని కలిశారు. మంగళవారం ఆయన సీఎంతో సమావేశమయ్యారు. గొల్లపల్లి రిజర్వాయర్, బుద్ధారం స్టేజ్-2 రిజర్వాయర్, ఘనప సముద్రం రిజర్వాయర్ ల్యాండ్ ఎక్విజేషన్ నిధుల మంజూరు గురించి సీఎంతో ఎమ్మెల్యే చర్చించారు. వనపర్తి నియోజకవర్గ పరిధిలో చేపట్టే పలు రిజర్వాయర్లపై సుదీర్ఘంగా చర్చించారు. గొల్లపల్లి రిజర్వాయర్, బుద్ధారం స్టేజ్-2 రిజర్వాయర్ నిర్మాణాలను చేపడితే నియోజకవర్గం పరిధిలో భవిష్యత్ తరాలకు సాగునీటి ఎద్దడి ఉండదని ఎమ్మెల్యే సీఎం దృష్టికి తెచ్చారు. ఇందుకు ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఘణపురం మండలంలోని ఘనప సముద్రం రిజర్వాయర్ ఏర్పాటులో భూములు కోల్పోయిన రైతులకు వెంటనే నష్టపరిహారం చెల్లించే విధంగా చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రిని కోరడంతో స్పందించిన సీఎం వెంటనే రైతులకు నష్టపరిహారం మంజూరు చేయనున్నట్లు చెప్పారని ఆయన వివరించారు. వనపర్తి అభివృద్ధికి కృషి చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# సేవా మార్గం చూపిన మహనీయుడు వాల్మీకి మహర్షి



**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**కరీంనగర్, అక్టోబర్ 7(నినాదం) :** సమాజానికి సత్యం, సేవా మార్గాలను చూపిన మహనీయుడు మహర్షి వాల్మీకి అని, ఆయన చూపిన ధర్మ మార్గంలో అందరం నడుద్దామని కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో వాల్మీకి మహర్షి జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి కలెక్టర్ తోపాటు ఉన్నతాధికారులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కలెక్టర్ మాట్లాడుతూ, సమాజానికి ఆదర్శమైన రామాయణం రచించిన వాల్మీకి మహర్షి మహనీయుడని అన్నారు. సంస్కృత సాహిత్యంలో అయన సేవను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, అదనపు కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మీకిరణ్, డీఆర్ఓ బి.వెంకటేశ్వర్లు, బీసీ సంక్షేమ శాఖ అధికారి అనిల్ ప్రకాష్, ఏవో సుధాకర్, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆశావహుల నుండి దరఖాస్తుల స్వీకరణ



**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, అక్టోబర్7() :** చుంచుపల్లి మండలం ధన్బాద్, రుద్రంపూర్,పెనగడప, రాంపురం, అంబేద్కర్ నగర్ తదితర పంచాయతీల్లోఎంపిటిసి, జడ్పిటిసి, పంచాయతీప్రెసిడెంట్ తదితరులు పోటీ చేసే అభ్యర్థులు దగ్గర అప్లికేషన్స్ తీసుకోవడం జరిగింది. ఈకార్యక్రమంలో మాజీ జడ్పిటిసి చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్, కాంగ్రెస్ నాయకులు ఓకంటి గోపాలరావు,ఆళ్ల మురళి, కోనేరు చిన్ని, పిసిసి జనరల్ సెక్రెటరీ నాగ సీతారాములు, సీనియర్ నాయకులు రాయలశాంతయ్య, నాగరాజు, కర్ణ, పల్లపు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

Crime News దిక్రైమ్ న్యూస్ తెలుగు దినపత్రిక

# కమల్, రజనీ మల్టీస్టారర్ మూవీ



**తాను దర్శకత్వం వహించడం లేదన్న ప్రదీప్ రంగనాథ్**

అగ్ర కథానాయకులు రజనీకాంత్, కమల్హాసన్ 46 ఏళ్ల తర్వాత కలిసి స్క్రీన్ పంచుకోనున్న విషయం తెలిసిందే. ఈ ప్రాజెక్ట్ అధికారికమైనప్పటినుంచి దీనికి సంబంధించిన అనేక వార్తలు సోషల్ మీడియాలో వైరల్గా మారాయి. కోలీవుడ్ దర్శకుడు ప్రదీప్ రంగనాథన్ ఈ సినిమాకు దర్శకత్వం వహించనున్నట్లు వార్తలు వచ్చాయి. తాజాగా దీనిపై ఆయన స్పందిస్తూ... తాను ఈ ప్రాజెక్ట్లో భాగం కాదని తెలిపారు. ఆ సినిమాకు నాకు దర్శకత్వం ఆఫర్ వచ్చిందో, లేదో కూడా నేను చెప్పను. కానీ, నేను ఈ ప్రాజెక్ట్లో భాగం కాదు. ఎందుకంటే ప్రస్తుతం దర్శకత్వం మీద కంటే యాక్టింగ్ మీదే ఫోకస్ పెట్టాలనుకుంటున్నాను. కమల్-రజనీకాంత్ మల్టీస్టారర్ గురించి ఇంతకంటే ఏం చెప్పలేనని అన్నారు. నేను రజనీకాంత్కు వీరాభిమానిని. ఇప్పటివరకూ విడుదలైన ఆయన సినిమాలు మొదటిరోజు మొదటి ఆట చూశాను. 'డ్రాగన్' విడుదలయ్యాక ఆయన నన్ను ప్రశంసించారు. ఆ మాటలు ఎప్పటికీ మర్చిపోలేనని ప్రదీప్ తెలిపారు. ఇటీవల జరిగిన సైమా అవార్డుల వేడుకలో కమల్హాసన్ ఈ మల్టీస్టారర్ గురించి అధికారికంగా వెల్లడించారు. 'మీరు, రజనీకాంత్ కాంబినేషన్లో ఓ సినిమాను ఆశించవచ్చా' అని వ్యాఖ్యాత అడిగిన ప్రశ్నకు ఆయన ఆసక్తికర సమాధానమిచ్చారు. ప్రేక్షకులు మా కాంబినేషన్ను ఇష్టపడితే మంచిదే కదా.. వారు సంతోషంగా ఉంటే మాకూ ఆనందమే. మేమిద్దరం కలిసి నటించాలని ఎన్నోఏళ్లుగా ప్రయత్నిస్తూనే ఉన్నాం. కానీ, ఇన్ని రోజులు అది కుదర్లేదు. త్వరలోనే మీ ముందుకు కలిసిరానున్నాం. అది మిమ్మల్ని సర్ప్రైజ్ చేస్తుందని స్పష్టంచేశారు. దీంతో ఈ బిగ్ మల్టీస్టారర్ అధికారికమైంది.

# కాంతారా మూవీకి క్రికెటర్ రాహుల్ ఫిదా






రిషబ్ శెట్టి స్వీయ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'కాంతార చాప్టర్ 1' దసరా కానుకగా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఈ సినిమాపై సినీ, రాజకీయ ప్రముఖులు ప్రశంసలు కురిపిస్తున్నారు. తాజాగా ఈ మైథలాజికల్ ఫిల్మ్కు స్టార్ బ్యాటర్ కేఎల్ రాహుల్ ఫిదా అయ్యారు. తన ఇన్స్టా స్టోరీలో దీనిపై పోస్ట్ పెట్టారు. కాంతార చాప్టర్ 1 చూశాను. మరోసారి రిషబ్ తన ప్రతిభతో మేజిక్ చేశారు. మంగుళూరు ప్రజల నమ్మకాన్ని తెరపై అద్భుతంగా చూపించారని కేఎల్ రాహుల్ రాసుకొచ్చారు. ఈ పోస్ట్కు కాంతార టీమ్ స్పందించింది. ఇది చూశాక ఎంతో గర్వంగా ఉందని నిర్మాణ సంస్థ తెలిపింది. ఇది టీమ్ అందరికీ నిజంగా విన్నింగ్ మూమెంట్ అని పేర్కొంది. కేఎల్ రాహుల్కు ధన్యవాదాలు తెలిపింది. కేఎల్ రాహుల్ తనకు 'కాంతార' సినిమా అంటే ఎంతో ఇష్టమని ఇటీవల చెప్పిన విషయం తెలిసిందే. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టుపై దిల్లీ క్యాపిటల్స్ విజయం సాధించిన తర్వాత రాహుల్ చేసుకున్న సెలబ్రేషన్స్ నెట్టింట వైరల్ అయ్యాయి. దీనిపై కేఎల్ స్పందిస్తూ.. మ్యాచ్ గెలిచాక సెలబ్రేషన్స్ నా ఫేవరెట్ సినిమాల్లో ఒకటైన 'కాంతార' స్ఫూర్తితో చేశాను. నేను ఇక్కడ ఆడుతూ పెరిగాను అని చెప్పడం నా సెలబ్రేషన్స్ ఉద్దేశం అని తెలిపారు.

# అప్పడే ఓటిటిలోకి ఇడ్లీ కొట్టు




తమిళ స్టార్ హీరో ధనుష్ ఇటీవల ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చిన ఫ్యామిలీ ఎమోషనల్ డ్రామా తెలుగులో ఇడ్లీ కొట్టు. అక్టోబర్ 1న దసరా కానుకగా విడుదలైన ఈ సినిమా మొదటి షో నుంచే థియేటర్లలో మంచి హిట్ టాక్ దక్కించుకుంది. విమర్శకుల ప్రశంసలు, ప్రేక్షకుల ఆదరణ రెండింటిని సొంతం చేసుకుంది. ఇక తాజాగా ఈ సినిమా ఇప్పుడు ఓటీటీ ఎంట్రీకి సిద్ధమవుతున్నట్టు టాక్ నడుస్తోంది.రిలీజ్ అయిన నెల రోజుల్లోపే డిజిటల్ ప్రీమియర్కి వస్తుందన్న వార్త ఫ్యాన్స్లో హాట్ టాపిక్గా మారింది. ఇప్పటికే సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతున్న దాని ప్రకారం, ఇడ్లీ కడై ఓటీటీ హక్కులను నెట్ఫ్లిక్స్ సొంతం చేసుకొగా. ఈ సినిమా అక్టోబర్ 29 నుంచి నెట్ఫ్లిక్స్లో స్ట్రీమింగ్ కానుందని టాక్ వినిపిస్తోంది. అంటే, థియేటర్లలో ఇంకా రన్ అవుతున్నప్పుడే డిజిటల్ ఎ÷-లాట్ఫార్మ్కి రావ డం పెద్ద సర్ప్రైజ్. ఇక ధనుష్ కేవలం హీరోగానే కాకుండా రైటర్, డైరెక్టర్, ప్రొడ్యూసర్గా కూడా పనిచేయడం ఈ మూవీకి మరింత హైప్ తెచ్చింది. అరుణ్ విజయ్, సత్యరాజ్, సముద్రఖని, నిత్యా మీనన్, షాలిని పాండే వంటి స్టార్స్ ఈ సినిమాలో కీలక పాత్రలు పోషించారు. గ్రామీణ నేపథ్యంలో నడిచే ఈ కథలో ధనుష్ 'మురుగన్' పాత్రలో కనిపిస్తాడు. కుటుంబ వారస త్వాన్ని కాపాడుకోవడం, ఆధునిక ఆశయాలను నెరవేర్చుకోవడం మధ్య కన్ఫ్యూజ్ అయ్యే యువకుడి ఎమోషనల్ జర్నీని ఈ సినిమా చూపిస్తుంది. తిరిగి చేరుకునే మురుగన్ పాత్రలో ధనుష్ నేచురల్ పెర్ఫార్మెన్స్ ఇచ్చారు. తిరుచి త్రంబలం తర్వాత నిత్యా మీనన్తో ఆయన జోడీ ఈ సినిమాకు మరో హైలైట్. జివి ప్రకాష్ మ్యూజిక్ కూడా సినిమాకు బలంగా నిలిచింది. మొత్తంగా, థియేటర్లలో బజ్ క్రియేట్ చేసిన ఇడ్లీ కడై ఇప్పుడు ఓటీటీ లోనూ అదే మంత్రాన్ని కొనసాగించనుంది.


# రతితో ప్రేమలో పడేందుకు సిద్ధంగా ఉండండి

**రుహాని శర్మ**



యంగ్ హీరో కవిన్ విభిన్న కథలు ఎంచుకుంటూ వరుస సినిమాలు అనౌన్స్ చేస్తున్నాడు. ఇటీవల 'కిస్' అంటూ లవ్ చిత్రంతో వచ్చి ప్రేక్షకులను అలరించాడు. కానీ హిట్ అందుకోలేకపో యాడు. ప్రస్తుతం కవిన్ 'మాస్క్' మూవీ పనులో ఫుల్ బిజీ అయిపోయాడు. ఈ సినిమాకు వి.కర్ణన్ అశోక్ దర్శకత్వం వహిస్తున్నారు. గ్రాస్ రూట్ ఫిల్మ్ కంపెనీ, బ్లాక్ మద్రాస్ ఫిలిమ్స్ బ్యానర్స్పై ఎస్పీ చొక్కలింగం, వెట్రిమారన్ నిర్మిస్తున్నారు. ఇందులో కవిన్ సరసన ఆండ్రియా జెరెమియా రుహాని శర్మ హీరోయిన్లుగా నటిస్తుండగా.. కార్లీ, బాల శరవణన్, విజె అర్చన చందోక్ కీలక పాత్రలో కనిపించనున్నారు. ఆ చిత్రానికి జీవీ ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తున్నారు. షూటింగ్ శరవేగంగా జరుపుకుంటున్న 'మాస్క్' అక్టోబర్ 31నథియేటర్స్లో విడుదల కానుంది. దీంతో చిత్ర బృందం మ్యూజికల్ జర్నీ స్టార్ట్ చేశారు. తాజాగా, ఈ సినిమాకు సంబంధించిన ఫస్ట్ సింగిల్ను విజయ్ సేతుపతి చేతుల మీదుగా లాంచ్ చేయించారు. ఈ విషయాన్ని తెలుపుతూ రుహాని శర్మ ఆసక్తికర పోస్ట్ పెట్టింది. "రతి ప్రపంచం లోకి అనుమతిస్తున్నాను. హృదయం నుంచి నేరుగా ఒక భాగం. ఆమెను కలవడానికి, అనుభూతి చెందడానికి సిద్ధంగా ఉండండి. మీరు రతితో ప్రేమలో పడటాన్ని చూసేందుకు నేను వేచి ఉండలేకపోతున్నాను" అనే క్యాప్షన్ జత చేసింది. రుహానీ శర్మ కోలీవుడ్ ఇండస్ట్రీకి ఎంట్రీ ఇస్తుండటంపై.. వెల్కమ్ అంటూ నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు.

# జ్యువెలరీ యాడ్ ఫిల్మ్లో బాలయ్య కూతురు తేజశ్విని



టాలీవుడ్ లో స్టార్ హీరోల కొడుకులు హీరోలుగా వెండితెరపై ఎంట్రీ ఇస్తారు కానీ వారి డాటర్స్ మాత్రం స్క్రీన్ పై కనిపించడం అరుదు. గతంలో సూపర్ స్టార్ కృష్ణ కూతరు మంజుల హీరోయిన్ గా బాలయ్య సరసన చేయబోతోంది అంటే ఫ్యాన్స్ చేసిన రచ్చ అంతా ఇంతా కాదు. అందుకే చాలా వరకు హీరోల డాటర్స్ స్క్రీన్ పై కనిపించేందుకు ఇష్టపడరు. ప్రస్తుతం స్టార్ హీరోలైన చిరు, బాలయ్య డాటర్స్ నిర్మాతలుగా రాణిస్తున్నారు. వెంకీ డాటర్స్ సినిమాలు దూరంగా ఇతర రంగాలలో రాణిస్తున్నారు. కానీ బాలయ్య చిన్న కూతురు నందమూరి తేజశ్విని ఇప్పుడు కెమెరా ముందుకు వస్తోంది. ప్రస్తుతం అఖండ 2 కు సహా నిర్మాతగా కూడా తేజు వ్యవహరిస్తోంది. ఇన్నిరోజులు తండ్రి బాలయ్య సినిమాల వ్యవహారాలు చూస్తూ వస్తున్న తేజు ఇప్పుడు కేమెరా ముందు నటించింది. హైదరాబాద్లోని ఒక ప్రముఖ జ్యువెలరీ బ్రాండ్కు నందమూరి తేజస్విని బ్రాండ్ అంబాసిడర్ గా వ్యహరిస్తోంది. ఇటీవలే హైదరాబాద్లో ఈ యాడ్ షూట్ కూడా ఫినిష్ చేసారు తేజస్విని. ఈ జ్యువెలరీ బ్రాండ్ మరియు ఇతర ప్రమోషన్స్ గురించి మరిన్ని వివరాలు త్వరలో వెల్లడించనున్నారు.

# కార్తికేయ తొలిహీరో..అల్లరి నరేశ్



మిస్టరీ థ్రిల్లర్ నేపథ్యంలో తెరకెక్కిన 'కార్తికేయ' చిత్రం కోసం తొలుత అల్లరి నరేశ్ను అడిగారట. ఆయనను ఉద్దేశించి కథను సిద్ధం చేసుకున్నట్లు చందు మొండేటి తెలిపారు. ఈ సినిమా నిఖిల్ చేయగా టాలీవుడ్లో కొత్త ట్రెండ్ సెట్ చేసింది. హీరో నిఖిల్ కెరీర్లో బ్లాక్ బస్టర్గా నిలిచింది. సుమారు రూ.6 కోట్ల బ్జడెట్తో రూపొందిన ఈ సినిమా దాదాపు రూ.20 కోట్లు వసూళ్లు సాధించింది. ముందుగా ఈ కథను దర్శకుడు చందూ మొండేటి.. నరేశ్కే వినిపించారు. స్టోరీ తనకు బాగా నచ్చినా ఒక్క కారణంతో ఆయన ఈ చిత్రంలో నటించేందుకు అంగీకరించలేదు. అదేంటంటే.. సుబ్రహ్మణ్యపురం అనే గ్రామంలో సుబ్రహ్మణ్యస్వామి దేవాలయ నేపథ్యంలో రూపొందిన ఈ సినిమాలో పాములు ఎక్కువగా కనిపించిన సంగతి తెలిసిందే. ఆ సన్నివేశాలే ఈ సినిమాకి కీలకం. వ్యక్తిగతంగా తనకు పాములంటే భయపడడం వల్ల నరేశ్ ఆ సినిమాని తిరస్కరించారట. ఓ ఇంటర్వ్యూలో ఆయనే ఈ వివరాలు పంచుకున్నారు. బయటేకాదు సినిమాల్లో కనిపించే పాముల దృశ్యాలను చూసినా ఇప్పటికీ భయపడతానన్నారు. ఈ సినిమాకి సీక్వెల్గా 'కార్తికేయ 2' రూపొందింది. 'కార్తికేయ' పార్ట్ 2 నిఖిల్కి జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకొచ్చింది. ఒకవేళ అల్లరి నరేశ్ 'కార్తికేయ'లో నటించి ఉంటే అప్పటి నుంచే ఆయన సీరియస్ కథల్లో కనిపించేవారేమో. సీరియస్ లుక్లో ప్రేక్షకులు తనని అంగీకరిస్తారా, లేదా? అనే సందేహానికి 'మహర్షి' చిత్రంలో పోషించిన రవిశంకర్ పాత్ర జవాబుగా నిలిచిందని, ఆ క్యారెక్టరే పవర్ఫుల్ స్టోరీల్లో నటించేందుకు ధైర్యాన్నిచ్చిందని నరేశ్ మరో సందర్భంలోనూ పంచుకున్నారు. వరుసగా యాక్షన్ తరహా స్జబెక్ట్లకే పరిమితం కాకుండా కామెడీ సినిమాలూ చేస్తుంటానని చెప్పారు.

Printed, Published & Owned by B.srinivas , Printed at Abhyudaya Publications,& Printers Algunoor, MDI: Thimmapur District, Karimnagar. 505001(T.S) Published at H.NO. 6-3-289,Kishan Nagar, Karimnagar MDI: District karimnagar- 505001(T.S) RNI NO. APTEL/2006/18964, : .